ఖమ్మం

: fb.com/vaartha

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

PUBLISHED FROM KHAMMAM, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

29-8-2022 సోమవారం సంపుటి : 28 సంచిక : 210, పేజీలు : 10+4 వెల : 6.50



మహిళ గత కాలమ్‌లలో వెలుగులు

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ




# అదరగొట్టిన భారత్



## ఉత్కంఠ పోరులో పాక్‌పై టీమిండియా విజయం

### ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ హార్ధిక్ పాండ్యా.. ఐదు వికెట్ల తేడాతో ఇండియా విక్టరీ

### చివరి ఓవర్‌లో చెలరేగిన హార్ధిక్ పాండ్యా



## సూపర్ ట్విన్ టవర్లు.. 9 సెకన్లలో

# నేలమట్టం

### కోర్టు ఉత్తర్వులతో కూల్చివేత

### శిథిలాల తొలగింపునకు 3 నెలలు..

### రూ.20 కోట్లు ఖర్చు

### నిర్మాణ సంస్థకు రూ.500 కోట్లు నష్టం

**నోయిడా, ఆగస్టు 28:** సుదీర్ఘకాలంపాటు న్యాయస్థానాల్లో కొనసాగిన నోయిడా సూపర్‌టెక్ ట్విన్ టవర్లు ఎట్టకేలకు నేల మట్టం అయ్యాయి. ముంబయికి చెందిన ఎడిఫైస్ ఇంజనీరింగ్ సంస్థ ఆదివారం మధ్యాహ్నం 2.30 ≫2

# ఇక జమిలి పోరాటం

### ఉద్యమ పంథాకు పార్లమెంటరీ పంథాను జోడిద్దాం

### తెలంగాణ సాధన విధానంలోనే రైతాంగ పోరాటం

### జట్టుకట్టి పట్టుపడితే జరగనిది ఏమీలేదు

### రైతు వ్యతిరేకులతో జై కిసాన్ అని పలికిస్తాం

### జాతీయ రైతు నేతలతో కెసిఆర్ రెండోరోజు భేటీ



ఆదివారం ప్రగతిభవన్‌లో రైతు నేతలతో సిఎం కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు28:** ఉద్యమ పంథాకు పార్లమెంటరీ పంథాను సమన్వయం చేసి జమిలి పోరాటాలు సాగించడం ద్వారా మాత్రమే దేశ వ్యవసాయ,రైతాంగ సమస్యలకు పరిష్కారం సాధ్యమని తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అనుసరించిన జమిలి పంథానే దేశ రైతాంగ సమస్యల పరిష్కారానికి అనుసరించడం ద్వారానే గమ్యాన్ని చేరుకోగలమని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు స్పష్టం చేశారు. తెలంగాణ వ్యతిరేకులతో నాడు జై తెలంగాణ నినాదాన్ని అనిపించినట్టే... నేడు రైతు వ్యతిరేకులతో జై కిసాన్' నినాదానిన పలికించాలన్నారు. ఆ దిశగా దేశంలోని రైతు నేతలంతా ఐక్య సంఘటన కట్టి,ప్రతిన బూనాల్సిన అవసరం ఉన్నదని సిఎం కెసిఆర్ అన్నారు. ఈదేశ రైతుకు వ్యయసాయం ఒక జీవిన విధానం అని,రైతు బాగుంటేనే వ్యవసాయం బాగుంటుందని, వ్యవసాయం బాగుంటేనే సమాజం బాగు పడుతుందని సిఎం అన్నారు. ఈ దేశంలో ≫2

## కెసిఆర్ బాటలో

# నడుద్దాం

### వివిధ రాష్ట్రాల రైతుల తీర్మానం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 28:** ఇన్నాళ్లూ రైతు సమస్యల పరిష్కారానికి కేవలం ఆందోళనలు,ఉద్యమాలే శరణ్యం అనుకొని మన జీవితాలను మార్చే రాజకీయాలను విస్మరించామని,ఇక నుంచి సిఎం కెసిఆర్ అనుసరించిన మార్గంలోనే కలిసి నడుద్దామని పంజాబ్,ఉత్తరప్రదేశ్,కేరళ,పశ్చిమ బెంగాల్ తదితర రాష్ట్రాలకు చెందిన సీనియర్ రైతులు తీర్మానించుకున్నారు. ఓటు అనే బ్రహ్మాస్త్రాన్ని ప్రయోగించి,దేశ రైతాంగ సమస్యలకు పరిష్కారాలను సాధించుకుందామని దేశ రైతాంగానికి పిలుపునిచ్చారు. నూతన వ్యవసాయ చట్టాల పేరుతో, కరంటు మోటార్లకు మీటర్లు పెట్టి, రవాణా చార్జీలను పెంచి,ధాన్యం కొనుగోళ్లను నిలిపివేస్తూ రైతు పంటల ఎగుమతులు,దిగుమతుల్లో అసంబద్ధ విధానాలను అవలంభిస్తూ కేంద్ర ప్రభుత్వం అత్యంత బాధ్యతా రాహిత్యంగా వ్యవహరిస్తున్నదని ఆదివారంనాడు ప్రగతి భవన్‌లో సిఎం కెసిఆర్ సమక్షంలో జరిగిన రైతుల నేతల సమావేశం అభిప్రాయపడింది. వ్యవసాయాన్ని నిర్వీర్యం చేసి,సన్నకారు రైతుల నోళ్ల కొట్టి, కార్పోరేట్ గద్దలకు దేశీ వ్యవసాయ రంగాన్ని ≫2

### ప్రశాంతంగా కానిస్టేబుళ్ల

## అర్హత పరీక్ష

**హైదరాబాద్, ఆగస్టు 28, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా కానిస్టేబుల్ తత్సమాన పోస్టుల భర్తీకి ఆదివారం జరిగిన అర్హత పరీక్ష ప్రశాంతంగా ముగిశాయి. ఈ పరీక్షకు 91.34% మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఆరు లక్షల 61 వేల 198 మంది అభ్యర్థులకుగానూ ఆరు లక్షల3955మంది హాజరైనట్లు పోలీసు నియామక మండలి అధికారులు తెలిపారు. ఈ పరీక్ష జంటనగరాలు, శివార్లలోని హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాలో 20కేంద్రాలలో ఉమ్మడి నల్లగొండలో 6కేంద్రాలలో జరిగాయి. కాగా ఇతర ఉమ్మడి జిల్లాలలోనూ 4నుంచి 6కేంద్రాలను ఏర్పాటు చేశారు. ప్రతీ కేంద్రంలో పది నుంచి 20 వరకు పరీక్షా నిర్వహణ కేంద్రాలను ఏర్పాటు చేశారు. మెజారిటీ పరీక్షా కేంద్రాలలో 90 శాతానికి పైగా హాజరు నమోదయ్యింది. కొన్ని చోట్ల 95% ఇంకొన్నిచోట్ల 85% వరకు హాజరీ నమోదయ్యింది. రెండు మూడు రోజుల్లో కీ విడుదల చేయనున్నారు. కానిస్టేబుల్ అర్హత పరీక్షను పోలీసు ఉన్నతాధికారులు స్వయంగా పరి శీలించారు.

# రాష్ట్రంలో పంట రుణాల్లో కోత!



### రైతులకు బ్యాంకుల గుండెకోత

### వానాకాలంలో రూ.40,719 కోట్ల లక్ష్యం

### ఇచ్చింది రూ.20 వేల కోట్లు

### పెట్టుబడి కోసం అన్నదాతల అవస్థలు

### యేటా మారని బ్యాంకుల తీరు

**హైదరాబాద్, అగస్టు 28, ప్రభాతవార్త:** వ్యవసాయంలో అత్యంత కీలకమైన వానాకాలం సీజనుకు సంబంధించి రుణాల విషయంలో తెలంగాణలో బ్యాంకులు ఉదాసీన వైఖరి అవలం బిస్తున్నాయి. రిజర్వ్ బ్యాంకు మార్గదర్శకాల మేరకు ప్రధానంగా సన్న, చిన్నకారు రైతులకు రుణాలు అందించడంలో బ్యాంకులు లక్ష్యాలను చేరుకోవడం లేదు. ఈ నేపథ్యంలో బ్యాంకుల నుండి అన్నదాతలకు సహకారం నామమాత్రంగానే ఉంటోంది. ప్రస్తుత వానాకాలం సీజనులో రైతులకు పంట రుణాలు ఇవ్వడంలో బ్యాంకులు మొండి చెయ్యి చూపుతున్నాయి. లక్ష్యాలు ఘనంగా ఉన్నా, వాటి ఆచరణలో మాత్రం వెనుకబడిపోతున్నాయి. ఈ వానాకాలం సీజనులో 40,719 కోట్ల రూపాయల మేర పంట రుణాలు మంజూరు చేయాలని రాష్ట్ర బ్యాంకర్ల కమిటీ నిర్ణయించింది. జిల్లాలు, బ్యాంకుల వారీగా లక్ష్యాలను విధించింది. అయితే ఇప్పటి వరకూ రాష్ట్రం మొత్తం మీద దాదాపు 20 వేల కోట్ల రూపాయలను మాత్రమే పంపిణీ చేశాయి. రాష్ట్రంలో పట్టాదారుల సంఖ్య సుమారు 65 లక్షలు ఉండగా, బ్యాంకులు మాత్రం 33.85 లక్షల మంది రైతులకు మాత్రమే పంట రుణాలు అందచేస్తున్నాయి. ఇంకా 31 లక్షల మంది రైతుల పంట రుణాలు దూరంగా ఉంటున్నారు. అయితే రుణ మాఫీ పూర్తి కాకపోవడం వల్లే పంట రుణాల పంపిణీ జాప్యం జరుగుతోందని బ్యాంకు అధికారులు చెబుతున్నారు. గత నాలుగు ఏళ్లకు ముందు వానాకాలం సీజనులో పంట రుణాలు 70 శాతం నుండి 77 శాతం వరకూ మంజూరు చేయగా, గత ఏడాది దారుణంగా లక్ష్యాల్లో 60 శాతం కూడా దాట లేదు. 2017-18 సంవత్సరంలో వానాకాలంలో 23,851 కోట్ల రూపాయల మేర పంట రుణాలు ఇవ్వాలనే ≫7


## కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నిక

# అక్టోబరు 17



### సిడబ్ల్యుసిలో నిర్ణయం, షెడ్యూలు విడుదల

**న్యూఢిల్లీ, ఆగస్టు 28:** కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడి ఎన్నిక వచ్చే అక్టోబరు 17వ తేదీ జరుగుతుందని, ఓట్లలెక్కింపు రెండురోజుల తర్వాత నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ప్రకటించింది. 19వ తేదీ లెక్కింపు పూర్తి అవుతుందని తెలుపుతు నామినేషన్లను వచ్చేనెల 24వ తేదీ స్వీకరిస్తామని, నామినేషన్ల దాఖలుకు చివరి తేదీ సెప్టెంబరు 30గా నిర్ణయించినట్లు వర్కింగ్ కమిటీ నాయకులు ప్రకటించారు. కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియా గాంధీ ఈ సమావేశానికి వర్చువల్‌గా హాజరయ్యారు. ఆరోగ్య సమస్యలపై ఆమె వైద్యపరీక్షలకోసం అమెరికాకువెళుతున్నందున వర్చువల్‌గా పాల్గొన్నారు. జి23 గ్రూపునేత రాజ్యసభపక్షనేతగా వ్యవహరించిన కేంద్ర మాజీ మంత్రి గులామ్‌నబీ ఆజాద్ రాజీనామాచేసిన తర్వాత జరిగిన వర్కింగ్ కమిటీ సమావేశానికి అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది. గులామ్‌నబీ తన రాజీనామా లేఖలో చిన్నపిల్లాడి మనస్తత్వంతో రాహుల్‌గాంధీ వ్యవహరించారని, పరిణతిలేని నాయకుడిగా కొనసాగారని తనచుట్టూ ఉన్న అనుభవశూన్యులైన కోటరీ సాయంతోనే పార్టీని నాశనంచేసారని ఆరోపించారు. పార్టీలో ఇప్పటివరకూ ఉన్న సంప్రదింపుల యంత్రాంగాన్ని మొత్తం నాశనంచేసారని దుయ్యబట్టారు. ఈ ప్రహసనం అంతా ముగిసిన తర్వాత జరిగిన మొట్టమొదటి సమావేశం ≫2



ఆదివారం ప్రగతిభవన్‌లో వివిధ రాష్ట్రాల రైతులను సన్మానిస్తున్న ముఖ్యమంత్రి కెసిఆర్

# జమిలి పోరాటం

>> రైతు మర్యాదను నిలబెట్టి ఆత్మగౌరవం కాపాడేందుకు కలిసి పని చేద్దామని జాతీయ రైతు నేతలకు సిఎం కెసిఆర్ పిలుపునిచ్చారు. దేశంలో దశాబ్దాల కాలం నుంచీ రైతులు ఎదుర్కొంటున్న వ్యవసాయ సమస్యలకు వజ్రోత్సవ స్వతంత్ర భారతంలో ఇంకా పరిష్కారాలు దొరకకపోవడం దురదృష్టకరమన్నారు. దేశాన్నేలుతున్న కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక అసంబద్ధ విధానాలను తిప్పికొట్టి వ్యవసాయ రంగాన్ని కాపాడుకుందామని ఆదివారం నాటి జాతీయ రైతు సంఘాల సమావేశం స్పష్టం చేసింది. దేశ రైతాంగాన్ని గ్రామ స్థాయి నుంచీ ఐక్యం చేసేందుకు నాయకత్వం వహించాలని సిఎం కెసిఆర్‌ను సమావేశం ముక్తకంఠంతో కోరుతూ తీర్మానించింది. ఆదివారంనాడు జాతీయ సంఘాల నేతలతో ప్రగతి భవన్‌లో ముఖ్యమంత్రి కెసిఆర్ గారి అధ్యక్షతన రెండో రోజు సమావేశం జరిగింది. జాతీయ స్థాయిలో రైతుల ఐక్యవేదిక ఏర్పాటు చేయాలని శనివారం నాటి తీర్మానాన్ని అనుసరించి చర్చ కొనసాగింది. త్వరలో మరో సమావేశం ఏర్పాటు చేసి విధి విధానాలను రూపొందించుకోవాలని సమావేశం తీర్మానించింది.

**వ్యవసాయ రంగ సమస్యలు-పరిష్కారాలపై సుదీర్ఘ చర్చ**

ఈ సందర్భంగా సమావేశంలో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వ్యవసాయ, రైతు వ్యతిరేక విధానాల వల్ల భవిష్యత్ దేశీయ వ్యవసాయ రంగం కునారిల్లిపోనున్న ప్రమాదకర పరిస్థితుల్లో ఈ సమస్యలకు కారణాలు, వాటి పరిష్కార మార్గాలపై సుదీర్ఘ చర్చ జరిగింది. ఈ సందర్భంగా పలు రాష్ట్రాలకు చెందిన జాతీయ రైతు సంఘాల నేతలు తమ తమ అభిప్రాయాలను వెల్లడించారు. స్వాతంత్ర్యం కాలం నుంచి నేటి వరకూ దేశంలో జరిగిన రైతాంగ పోరాటాలను, అందుకు నాయకత్వం వహించిన నేతలు, వారు అవలంభించిన విధానాలు, పోరాట రూపాలను చర్చించారు. నాటి వ్యవసాయ పరిస్థితులకు, మారిన నేటి పరిస్థితులకు అవలంభించాల్సిన ఉద్యమ కార్యాచరణ విధి విధానాలను, పోరాట రూపాల బ్లూ ప్రింట్‌ను తయారు చేసి దేశ రైతాంగాన్ని సంఘటితం చేసే దిశగా చర్యలు ప్రారంభించాలని అందుకు అనుసరించాల్సిన వ్యూహాన్ని సిద్దం చేయాలని, సిఎం కెసిఆర్‌ను కోరుతూ సమావేశంలో సీనియర్ నేతలు అభిప్రాయం వ్యక్తం చేశారు.

**జట్టుకట్టి, పట్టుపడితే... సాధించలేనిది ఏమీ లేదు...**

ఈ సందర్భంగా సిఎం కెసిఆర్ మాట్లాడుతూ... వ్యవసాయం ఈ దేశ ప్రజల జీవన విధానమని, వ్యవసాయాన్ని ఈ దేశం నుంచి ఎవరూ వేరు చేయలేరని, రైతన్నలో గొప్పశక్తి దాగి ఉంటదని, దాన్ని వెలికి తీయాల్సిన అవసరం ఉన్నదని చెప్పారు. మన సమస్యలకు పరిష్కారాన్ని మనమే అన్వేషించాలని, జట్టు కట్టి పట్టు పడితే సాధించలేనిది ఏమీ లేదని నేను స్వయంగా ప్రారంభించిన తెలంగాణ ఉద్యమం, లక్ష్యాన్ని సాధించి రుజువు చేసిందన్నారు. తెలంగాణ పోరాటాలు విఫలం చెందడానికి కారణాలను అన్వేషించానని, ఆఖరి పోరాటం ఆగం కాకూడదనే దృఢ సంకల్పంతో, మొహమాటాలకు, భేషజాలకు తావు లేకుండా అటు రాజకీయ పంథాకు, ఇటు ఉద్యమ పంథాను సమన్వయం చేసుకుంటూ జమిలి పోరాటాలతో ముందుకు సాగాలనే తుది నిర్ణయం తీసుకోవడం ద్వారా గమ్యాన్ని ముద్దాడినామని తెలిపారు.

**రాజకీయాల్లో రైతు నేతలు భాగస్వాములు కావాలి**

రాజకీయాలంటే అయోమయం అవసరం లేదని, మొహమాటాల నుంచి రైతు నేతలు బయటపడి రాజకీయాలనే పవిత్ర యజ్ఞంలో భాగస్వాములై, దేశ రైతాంగ సమస్యల పరిష్కారానికి పాటుపడాలని ముఖ్యమంత్రి కెసిఆర్ పిలుపునిచ్చారు. ఆయా సందర్భాలను బట్టి, నిర్దిష్ట పరిస్థితులకు నిర్దిష్ట కార్యాచరణను అనుసరిస్తూ, అవసరమైన చోట ఉద్యమ పంథాను కూడా కొనసాగిస్తూ సాగే, ప్రజాస్వామిక పార్లమెంటరీ పంథా ద్వారా మాత్రమే ప్రజాస్వామిక దేశాల్లో ఏ సమస్యకైనా పరిష్కారం లభిస్తుందన్నారు. అందుకు తెలంగాణ రాష్ట్ర సాధనే నిదర్శనమని సిఎం కెసిఆర్ పునరుద్ఘాటించారు. 'ఎక్కడ ఆందోళన అవసరమైతదో అక్కడ ఆందోళన చేద్దాం-ఎక్కడ రాజకీయాలు అవసరమైతయో అక్కడ రాజకీయాలు చేద్దాం, ప్రజాస్వామ్యంలో ప్రజలే ప్రభువులు, మన శక్తిని మనం గుర్తించడంలో వెనుకబడి ఉన్నాం రాజకీయాల్లో ఉండటం అపవిత్రం అనుకోవడం సరికాదని సిఎం కెసిఆర్ అన్నారు. 'ఈ సమావేశంలో పాల్గొన్న రైతుసంఘాల నాయకులందరూ మీమీ ప్రాంతాలకు చేరుకొని, మనం తీసుకున్న నిర్ణయాలను, అంశాలను మీ సంఘాల నేతలు, రైతులతో చర్చించండి, వారి నుంచి సలహాలు, సూచనలు తీసుకోండి, మరికొద్దిరోజుల్లో మరోసారి సమావేశమవుదాం, జాతీమ స్థాయిలో ఐక్య సంఘటనను నిర్మిద్దాం, దేశ వ్యాప్తంగా గ్రామ గ్రామానికి చేరుకునేలా రైతుల ఐక్యత చాటుదామని సిఎం కెసిఆర్ స్పష్టం చేశారు. దేశం నలుమూలల నుంచి రైతుల డిమాండ్లను విందామని, జాతీయ స్థాయిలో వ్యవసాయ రంగానికి చెందిన శాస్త్రవేత్తలను, ఆర్థిక వేత్తలను పలు రంగాలకు చెందిన మేధావులను, జర్నలిస్టులను పలిచి వారందరితో లోతైన చర్చలు, విశ్లేషణలు చేద్దామని చెప్పారు. రాష్ట్రా, జిల్లా, తాలుకా, గ్రామ స్థాయిలో ఫెడరల్ స్ఫూర్తితో సంఘ నిర్మాణాలు చేద్దామని, రైతులకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహిద్దామని తెలిపారు. తెలంగాణ సాధన కోసం సాగన భావజాల వ్యాప్తి లాగా, రైతుల సమస్యల పరిష్కార సాధన కోసం కావాల్సిన భావజాలాన్ని దేశంలోని అన్ని గ్రామాల్లో వ్యాప్తి చేద్దామని సిఎం కెసిఆర్ పేర్కొన్నారు.

**'అవ్వల్ దర్జా కిసాన్'లను తయారు చేద్దాం**

నేను స్వయానా ఒక రైతును, రైతు కష్టాలు నాకు తెలుసునని, వాటిని పరిష్కరించడం ఎట్లనో కూడా తెలుసునని, ఢిల్లీ, హైదరాబాద్ సహా ఉత్తర, దక్షిణ భారత దేశాలను అనుసంధానించేందుకు రైతు కార్యాలయాలను ఏర్పాటు చేసుకందామని తెలిపారు. ఒక సామాన్య రైతు కూడా దేశ ప్రదానితో ధీటుగా చర్చించే విధంగా వారిని తీర్చిదిద్దుదామన్నారు. రైతాంగం కోసం ఏకరీతి అజెండాతో ఒకేసారి పోరాటాన్ని ప్రారంభిద్దామని, దేశ రైతును ఆత్మగౌరవంతో తలెత్తుకొని తిరిగే 'అవ్వల్ దర్జా కిసాన్'గా తయారు చేద్దామని సిఎం కెసిఆర్ రైతు సంఘాల నేతలకు పిలుపునిచ్చారు.

# నేలమట్టం

>> గంటలకు ట్విన్‌టవర్లను కూల్చివేసింది. కేవలం తొమ్మిది సెకన్లలోనే రెండు టవర్లు నేలమట్టం అయినట్లు అధికారులు చెపుతున్నారు. ముంబయికి చెందిన కూల్చివేత సంస్థ ఈ టవర్లకూల్చివేతకు 3700 కిలోల పేలుడు సామగ్రిని వినియోగించింది. వాటర్‌ఫాల్ టెక్నిక్‌తో ఈ టవర్లను క్షణాల్లోనే కాంట్రాక్టు ఏజెన్సీ నేలకూల్చింది. తొమ్మిదేళ్లపాటు న్యాయపోరాటం కొనసాగిన ఈ టవర్ల కూల్చివేతలో ఎట్టకేలకు సూపర్‌టెక్ ఎమరాల్డ్‌కోర్టు నివాసితులే నెగ్గారు. సెక్టార్ 93ఎలో రియాల్టర్‌కు, సొసైటీ నివాసితులకు మధ్య సుదీర్ఘ పోరాటం కొనసాగింది. పేలుడు సామగ్రి అమర్చేందుకు సుమారు ఏడువేలకుపైగా రంధ్రాలు చేసారు. 20వేల సర్క్యూట్లను కూడా అమర్చారు. ఈ విధానంలో టవర్లు నేరుగా జలపాతం తరహాలో కూలిపోయేవిధంగా కాంట్రాక్టు ఏజెన్సీ ఏర్పాట్లుచేసింది. పరిసరాల్లోని ఏడువేల మంది నివాసితులను ఆప్రాంతంనుంచి తరలించారు. గ్యాస్, విద్యుత్‌సరఫరా పరిసరాల భవంతులకు కూడా నిలిపివేసారు. సాయంత్రం నాలుగు గంటలకు మళ్లీ పునరుద్ధరించారు. సాయంత్రం 5.30 గంటలనుంచే నివాసితులను మళ్లీ లోనికి ఆహ్వానించారు. ఇళ్లల్లో ఉన్నప్పటికీ నివాసితులు మాస్క్‌లుధరించాలని సూచించారు. భారీ ఎత్తున లేచిన దుమ్ముధూళికి శ్వాసకోశ వ్యాధులున్న నివాసితులు మరిన్ని జాగ్రత్తలు పాటించాలని కోరారు. గ్రేటర్ నోయిడా ఎక్స్‌ప్రెస్‌వేపై వాహనాలను కూడా ఆదివారం ఉదయంనుంచే నిలిపివేసారు. 30 నిమిషాలపాటు మరింత కట్టుదిట్టంగా వాహనాలను కట్టడిచేసారు. కూల్చివేతకు 15 నిమిషాల ముందునుంచే అంటే 2.15 గంటలనుంచి 2.45 గంటలమధ్యలో కూల్చివేతను విజయవంతంగా ముగించారు. ఈ రెండు సూపర్‌టెక్ ట్విన్ టవర్లకు సమీపంలోనే ఎనిమిది మీటర్ల ఎత్తున్న టవర్లు కూడా ఉన్నాయి. మరికొన్ని 12 మీటర్లపరిధిలోకూడా ఉన్నాయి. వీటన్నింటినీ ప్రత్యేక కార్పెట్ వేసి దుమ్ముపడకుండా జాగ్రత్తలుచేసుకున్నారు. ఆదివారం మొత్తం ఈప్రాంతాన్ని నోఫ్లై జోన్‌గా ప్రకటించారు. ఈ కూల్చివేత కసరత్తులకు రూ.100 కోట్ల బీమా పాలసీ కూడా తీసుకున్నారు. సమీపంలోని భవనాలకు ఎలాంటి దెబ్బతగిలినా బీమా కవరేజి వర్తిస్తుంది. ప్రీమియం ఇతర ఖర్చులు సూపర్‌టెక్‌సంస్థ భరించింది. కూల్చివేత కాంట్రాక్టు ఏజెన్సీకి 20 కోట్ల వ్యయం అయింది. ఈ ట్విన్ టవర్ల కూల్చివేత వల్ల తమ సంస్థకు రూ.500 కోట్లు నష్టం వాటిల్లిందని సూపర్‌టెక్ సంస్థ యజమాని ఆర్‌కె ఆరోరా వెల్లడించారు. 100 మీటర్ల పొడవైన ట్విన్ టవర్లు అపెక్స్, సియేన్‌ను కోర్టు ఉత్తర్వులమేరకు కూల్చివేసారని, గ్రేటర్‌నోయిడా కార్పొరేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కూల్చివేత కారణంగా తమకు రూ.500 కోట్లు నష్టం వాటిల్లిందని యజమాని వివరించారు. భూసేకరణ, నిర్మాణ వ్యయం, అధికారులకు చెల్లించిన ఛార్జిలు, వివిధ అనుమతులకు అయిన ఖర్చు, బ్యాంకులకు చెల్లించిన వడ్డీ, 12శాతం వడ్డీతో బయ్యర్లకు తిరిగి చెల్లించడం వంటి వాటన్నింటితో కలిపి మాకు రూ.500 కోట్లు నష్టం వాటిల్లిందని తెలిపారు. ఈ రెండు ట్విన్ టవర్లలోను మొత్తం 900కిపైగా అపార్టుమెంట్లునిర్మించే ప్రాజెక్టును సూపర్‌టెక్‌సంస్థ చేపట్టింది. ప్రస్తుత మార్కెట్ విలువలప్రకారంచూస్తే రూ.700 కోట్లవరకూ ఉంటుందని తేలింది. ఎమరాల్డ్‌కోర్టులో 15 నివాసిత టవర్లు ఉన్నాయి. ప్రతి ఒక్క దాంట్లోను44 అపార్టుమెంట్లు ఉన్నాయి. సుమారు 2500 మంది నివాసితులు 1200కిపైగా వాహనాలుంటాయి. కూల్చివేతకు సంబంధించి ఎమరాల్డ్‌సొసైటీ ఆధ్వర్యంలో ఏడుగురుసభ్యులతో ప్రత్యేక టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటుచేసారు. ఎస్‌టిఎఫ్‌తోపాటు ప్రతి 15 టవర్లకు ఒక కెప్టెన్‌ను ఏర్పాటుచేసారు. ఉదయం ఏడు గంటలకల్లా మొత్తం నివాసితులందరినీ ఖాళీచేయించారు. 2009నుంచి నిర్మాణంలో ఉంది. దేశరాజధానికి సమీపంలో నోయిడాలోని సెక్టార్ 93ఎలో వీటి నిర్మాణం జరిగింది. సుమారు 500 మంది పోలీసులనను నియమించారు. ట్రాఫిక్ సిబ్బందికూడా ట్విన్‌టవర్ల ప్రాంతానికి చేరుకున్నారు. ప్రాదేశిక సాయుధ కానిస్టేబుళ్లు కూడా కూల్చివేతసమయానికి వచ్చారు. 400మందికిపైగా సివిల్‌పోలీసులు విధులకు వచ్చారు.

**ట్విన్‌టవర్లకూల్చివేత పరిశ్రమకు గుణపాఠం**

సూపర్‌టెక్ ట్విన్‌టవర్ల కూల్చివేత రియాల్టీ రంగంలోని అందరికీ ఒక గుణపాఠం వంటిదని, బిల్డింగ్ నిబంధనలు ఉల్లంఘిస్తే అందుకు మూల్యం చెల్లించాల్సి ఉంటుందని తెలిసి వస్తుందని పరిశ్రమనిపుణులు చెపుతున్నారు. రియల్‌ఎస్టేట్ రెగ్యులేషన్ అండ్ డెవలప్‌మెంట్ చట్టం 2016 ప్రకారం చూస్తే ఉల్లంఘనులపై మరిన్ని కఠిన చర్యలు తీసుకునేందుకు దోహదంచేస్తూ కస్టమర్ల శ్రేయస్సును పరిరక్షిస్తుందని తెలిపారు. అలాగే సొసైటీలో ఈ ట్విన్ టవర్ల బయ్యర్లు సంతోషం వ్యక్తంచేస్తూ బిల్డర్ల అహంకారాన్ని కూడా ధ్వంసంచేసిందని పేర్కొన్నారు. సూపర్‌టెక్ టవర్ల పరంగా ఫోరమ్ ఫర్ పీపుల్స్ కలెక్టివ్ ఎఫర్ట్స్ ఈ వ్యవహారంలో కీలకపాత్రపోషించింది. రేరా అమలుపై తుదివరకూ పోరాటంచేసింది. నోయిడా సూపర్‌టెక్ ట్విన్ టవర్లు ఎపెక్స్, సియానే కూల్చివేతల వల్ల 55వేల టన్నుల శిథిలాలు వచ్చాయని, ఇపుడు వీటన్నింటినీ తరలించడమే నోయిడా అధికారులకు పెద్ద సమస్యగా మారుతుందని అంచనా. ఈ శిథిలాలన్నింటినీ తరలించేందుకు కనీసం మూడునెలలు పడుతుందని అంచనా. ఎంపికచేసిన ప్రాంతాలకు ఈ కూల్చివేత శిథిలాలను తరలిస్తారు. శ్వాసకోశవ్యాధులున్నవారు, చిన్నపిల్లలు, ఇతరత్రా అస్వస్థతతో ఉన్నవారు ఈప్రాంతాల్లో తిరగడం మరికొన్ని రోజులు మానుకోవాలని వైద్యరంగ నిపుణులు సూచించారు.



ఆదివారం గుజరాత్‌లోని భుజ్‌లో స్మృతివన్ మెమోరియల్‌ను ప్రారంభించి పరిశీలిస్తున్న ప్రధాని మోడీ

# కెసిఆర్ బాటలో నడుద్దాం

>> అప్పజెప్పేందుకు కుట్ర జరుగుతున్నదని, దీన్ని తిప్పి కొట్టాలని, ఒక్క ఎకరం కూడా దేశ రైతు తన భూమిని కోల్పోకుండా కాపాడుకుంటామని సమావేశం తీర్మానం చేసింది. రైతు పంటను ఎక్కడైనా అమ్ముకోవచ్చని నమ్మబలుకుతూ... మండీలను ఖతం చేయాలనే కేంద్ర ప్రభుత్వ కుట్రలను తిప్పికొట్టి, దేశ ప్రధాని నరేంద్రమోడీతో స్వయంగా క్షమాపణలు చెప్పించిన ఘనత భారత దేశ రైతాంగానికి చెందుతుందని పంజాబ్‌కు చెందిన సీనియర్ రైతులు ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు.

**సేవ్ ఇండియన్ ఫార్మర్స్... వాస్తవిక భారత నిర్మాణం సిఎం కెసిఆర్‌తోనే జరగాలి**

ప్రధాని మోడీ రైతు వ్యతిరేక చర్యలు దేశ రైతాంగానికి ప్రమాదకరంగా మారాయని అటువంటి ప్రమాదం మరోసారి రాకుండా చూడాల్సిన గురుతర బాధ్యత దేశ రైతాంగం మీదనే ఉన్నదని తమిళనాడుకు చెందిన రైతులు స్పష్టం చేశారు. దేశం మిమ్మల్ని ఆహ్వానిస్తున్నది, ప్లీజ్ సేవ్ ఇండియన్ ఫార్మర్స్... అంటూ వారు సిఎం కెసిఆర్‌ను అభ్యర్థించారు. వాస్తవిక భారత నిర్మాణం కెసిఆర్ వంటి నాయకుల చేతుల మీదుగానే ప్రారంభం కావాలని, ఒకే దేశం-ఒక్కటే రైతు సంఘం అనే నినాదంతో అన్ని రాష్ట్రాల రైతులు ముందుకు సాగితేనే మన సమస్యలు సంపూర్ణంగా పరిష్కారం అవుతాయని, ఆ దిశగా మమ్మల్ని నడిపించాలని అందుకు తాము సిద్దంగా ఉన్నామని సమావేశంలో పాల్గొని సౌత్ ఇండియన్ ఫార్మర్స్ యూనియన్ నేతలు స్పష్టం చేశారు.

**తెలంగాణ రైతు పథకాలు దేశమంతటా అమలు చేయాలి**

దళితబంధు సహా తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న రైతుబంధు, రైతు బీమా, వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్, సాగునీరు తదితర వ్యవసాయ అభివృద్ధి, రైతాంగ సంక్షేమ కార్యక్రమాలు కేంద్రంలోని పాలకుల్లో భయాన్ని సృష్టిస్తున్నాయని, కానీ వీటిని దేశ వ్యాప్తంగా అమలు పరచడం అనేది చిత్తశుద్ధి ఉంటే సాధమయ్యేదేనని వివిధ రాష్ట్రాల రైతు సంఘాల నాయకులు అభిప్రాయపడ్డారు.

**దళితబంధు విప్లవాత్మకం...**

సమావేశంలో పాల్గొన్న ఉత్తరప్రదేశ్‌కు చెందిన రాఘవేంద్ర కుమార్ అనే దళిత రైతు శనివారం క్షేత్ర స్థాయి పర్యటనలో దళిత బంధు పథకం అమలు తీరు తెన్నులను తెలుసుకొని వచ్చి తన అనుభవాల్ని వివరించారు. దళితబంధు పథకం ఒక విప్లవాత్మక పథకమని, అణగారిన దళితుల జీవితాల్లో వెలుగులు నింపుతున్నదని, దళితబంధు మోడల్‌ను దేశ వ్యాప్తంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయం రాష్ట్ర పరిధిలోని అంశమే అయినప్పటికీ, కీలక నిర్ణయాధికారం అంతా కేంద్రం చేతుల్లోనే ఉన్నదని సమావేశం ఆవేదన వ్యక్తం చేసింది. కేంద్రంలోని రాజకీయ అధికారంలో దేశ రైతాంగం భాగస్వామ్యం కాకపోతే... వ్యవసాయాధారిత భారత దేశంలో సంపూర్ణ ప్రజాస్వామిక వ్యవస్థ ఏర్పాటు కానేకాదని సీనియర్ రైతు నేతలు అభిప్రాయపడ్డారు. ఆచార్య వినోబా బావే స్ఫూర్తితో స్వతంత్ర దేశంలో స్వతంత్ర గ్రామాలను నిర్మిద్దాం' అని వారు నినదించారు.

**సిఎం కెసిఆర్ దార్శనికతతోనే ప్రశాంతంగా తెలంగాణ...**

సిఎం కెసిఆర్ దార్శనికత, కృషి వల్లనే శాంతి ఫరిఢవిల్లుతున్నదని, ఇటీవల పెచ్చరిల్లుతున్న మత విద్వేషాల ప్రభావం తెలంగాణపైన, హైదరాబాద్ పైన పడలేదనే విషయాన్ని మేం గ్రహించామని, ఇది నిజంగా బిజెపి మతతత్వ శక్తులకు సరైన గుణపాఠంగా నిలిచిందని సమావేశంలో పాల్గొన్న రైతులు స్పష్టం చేశారు.

**జాతీయ రైతు సంఘాల నేతలను సన్మానించిన సిఎం కెసిఆర్**

జాతీయ రైతు సంఘాల నేతలను సిఎం కెసిఆర్ ఈ సందర్భంగా శాలువాలతో సత్కరించారు. ఈ సమావేశంలో మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి, రైతుబంధు సమితి రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఎంపీ దీవకొండ దామోదర్‌రావు, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి, ఎమ్మెల్యేలు ఎ.జీవన్‌రెడ్డి, బాల్క సుమన్, టిఆర్‌ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రావుల శ్రావణ్‌రెడ్డి, సిఎం కార్యదర్శి భూపాల్‌రెడ్డితోపాటు దేశంలోని 26 రాష్ట్రాలకు చెందిన 100 మంది రైతులు పాల్గొన్నారు. కాగా, మూడు రోజుల పాటు తెలంగాణలో సాగిన జాతీయ రైతు సంఘాల పర్యటన ఆదివారంనాడు ముగిసింది.

## వారం - వర్జ్యం

29-8-2022 సోమవారం
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
భాద్రపద మాసం, శుక్ల పక్షం, కార్తి మఖ
విదియ మ.2-04; ఉత్తర రా.11-02
శేష వర్జ్యం ఉ.7-12
రా.కా.ఉ.7-30 - 9-00 వ
యమగండం ఉ.10-30 ల 12-00 వ
దుర్ముహూర్తం మ.12-24 ల 1-12;
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** దంపతుల మధ్య మనస్పర్థలు. చిరు వ్యాపారులకు సామాన్యం.

**వృషభం:** ఉద్యోగంలో ఒడుదుడుకులు ఉంటాయి. శుభ వార్తలు వింటారు.

**మిథునం:** ఆకస్మిక ఖర్చులు వచ్చి పడ తాయి. సంయమనంతో వ్యవహరించండి.

**కర్కాటకం:** స్త్రీలు స్థిరాస్తులు కొనుగోలు. కుటుంబంలో ఐకమత్యం లోపిస్తుంది.

**సింహం:** ప్రతికూలతలు ఏర్పడినా ముఖ్యమైన పనులు సకాలంలో పూర్తి.

**కన్య:** హోల్ సేల్ వ్యాపారులకు లాభం. కుటుంబ బాధ్యతలు తీరుతాయి.

**తుల:** వృత్తి వ్యాపారస్తులకు పోటీ ఉంటుంది. కుటుంబ గౌరవం పెంపొందుతుంది.

**వృశ్చికం:** ప్రత్యర్థుల వ్యూహాలను చాకచక్యంతో ఎదుర్కొంటారు. గృహ యోగం.

**ధనుస్సు:** సామాన్యంగా ఉంటుంది. అనుకోని సంఘటనలు జరుగుతాయి.

**మకరం:** వృద్ధుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహిస్తారు. సాహస నిర్ణయాలు తీసుకుంటారు.

**కుంభం:** ఉద్యోగ ప్రయత్నం ఫలిస్తుంది. వివాదాలకు దూరంగా వుండండి.

**మీనం:** భూ వివాదాలు తీరి లబ్ధి పొందుతారు. సన్నిహితుల సహకారం లభిస్తుంది.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# రాష్ట్రంలో తాజా కేసులు 175

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు28:** రాష్ట్రంలో కరోనా పాజిటీవ్ కేసులు మళ్లీ పెరుగుతున్నాయి. ఆదివారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 175 కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 8,33, 951 పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు. రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది. ఒక్క రోజులో 12, 590మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,73,26, 240మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు కరోనా నుంచి 8,27, 763మంది కోలుకోగా (99.26శాతం) ఆదివారం 252మంది కోలుకున్నారు, మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 2077కు చేరింది. ఆదివారం నమోదైన కేసుల్లో జిహెచ్‌ఎంసి పరిధిలో 98కరోనా పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి.

# అధ్యక్ష ఎన్నిక అక్టోబరు 17

>> కావడంతో సమావేశంలో ఆజాద్ తీరును అందరూ ఎండగట్టారు. కాంగ్రెస్ కార్యదర్శి జైరామ్‌రమేష్ అయితే జిఎన్‌ఎకు ఉన్న డిఎన్‌ఎ మొత్తం మోడీపై అయిందని స్వార్థప్రయోజనాలకోసమే ఆయన రాజీనామాచేసారని దుయ్యబట్టారు. ఇక తాజాగా జరిగిన సిడబ్ల్యుసమావేశంలో ఎన్నికల నోటిఫికేషన్ వచ్చేనెల 22వ తేదీ ప్రకటిస్తారని, అభ్యర్థులు తమ నామినేషన్లను అక్టోబరు 8వ తేదీలోపు విత్‌డ్రాచేసుకోవాల్సి ఉంటుందని వర్కింగ్‌కమిటీ ప్రకటించింది. అలాగే వచ్చేనెల 4వ తేదీ దేశరాజధాని ఢిల్లీలో మెహంగాయ్‌పర్ హల్లాబోల్ ర్యాలీని నిర్వహించదలిచినట్లు తెలిపారు. కన్యాకుమారినుంచి జమ్ముకాశ్మీర్‌వరకూ భారత్‌జోడో యాత్రను వచ్చేనెల ఏడవ తేదీనుంచి ప్రారంభించనున్నట్లు ప్రకటించింది. అత్యున్నత స్థాయి పదవుల్లోని కాంగ్రెస్ నేతల రాజీనామాలు ఇటీవల పార్టీని కలవరపాటుకు గురిచేసాయి.
కపిల్‌సిబాల్, అశ్వినికుమార్, ఇపుడు గులామ్‌నబీ ఆజాద్ వంటి వారి రాజీనామాలు పార్టీపై ప్రభావంచూపుతాయని నేతల అంచనా. గత ఏడాది అక్టోబరులోనే పార్టీ అధ్యక్షపదవికి 2022 ఆగస్టు 21వ తేదీకాని లేదా సెప్టెంబరు 20వ తేదీ నిర్వహిస్తామని ప్రకటించిన సంగతి తెలిసిందే. అందుకు అనుగుణంగానే నోటిఫికేషన్‌ను కూడా వెలువరించింది.

SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:28/08/22

DAY - SINGAM SERIES Dr No:149
1st Prize Rs.100000/- 988765
2nd Prize Rs.7000/- 47096
3rd Prize Rs.3500/-
09356 17968 18097 25559 28841
66990 82615 85868 88149 93358
4th Prize Rs.200/-
1278 1548 4601 5652 5670 5712 5723
6194 6332 9495
5th Prize Rs.100/-
1395 3162 4062 4556 6177 6252 7713
7775 8085 8337
6th Prize Rs.50/-
0028 1179 2551 3775 5520 7651 8880
0033 1196 2645 3797 5739 7777 8925
0119 1204 2682 4125 5774 7800 9220
0132 1446 2777 4217 5842 7812 9457
0139 1571 2862 4279 6511 7828 9504
0165 1629 2966 4402 6622 8125 9590
0245 1679 2972 4414 6684 8328 9651
0321 1686 3068 4606 6709 8377 9897
0458 1737 3098 4650 6856 8526 9903
0638 1870 3211 4726 6865 8567 9949
0689 2146 3213 5029 7035 8773
0785 2273 3258 5054 7443 8810
0807 2318 3312 5276 7492 8812
0958 2446 3354 5293 7540 8838
1035 2507 3735 5319 7621 8866

DAY - KUIL SERIES Dr No:149
1st Prize Rs.100000/- 811474
2nd Prize Rs.7000/- 72497
3rd Prize Rs.3500/-
00756 07843 17917 27071 30708
49525 59046 74437 76084 91303
4th Prize Rs.200/-
1134 1186 2080 2249 2504 2688 4295
5100 6558 9257
5th Prize Rs.100/-
0576 1091 2227 2231 2333 2898 3347
7960 9241 9852
6th Prize Rs.50/-
0032 1222 2903 4264 6336 7372 8615
0204 1272 2993 4541 6480 7612 8668
0280 1342 3016 4588 6742 7976 8802
0333 1430 3151 4654 6754 7988 8860
0344 1542 3285 4722 6759 8002 9174
0462 1601 3378 4779 6780 8015 9272
0470 2003 3429 4935 6813 8021 9520
0471 2066 3487 5169 6850 8050 9797
0685 2248 3506 5526 6859 8133 9841
0867 2339 3559 5693 6871 8203 9905
0917 2613 3918 5785 6939 8224
0950 2648 4183 6171 6989 8284
0969 2778 4204 6233 7038 8325
1046 2817 4208 6283 7192 8330
1207 2866 4263 6328 7305 8341

ROSA DEER SILVER SUNDAY
DrawDate on:28/08/22

DAY - ROSA SERIES Dr No:149
1st Prize Rs.100000/- 758832
2nd Prize Rs.7000/- 77130
3rd Prize Rs.3500/-
18228 23623 26048 50892 52784
54875 56136 70169 77212 87015
4th Prize Rs.200/-
0105 0404 5673 6270 6680 7470 7516
7558 8130 8930
5th Prize Rs.100/-
0901 1167 1192 2389 2726 2995 3378
3674 6724 7927
6th Prize Rs.50/-
0023 1713 3248 4274 5693 7705 9165
0104 1758 3326 4313 5910 8007 9183
0157 1791 3344 4376 6047 8259 9333
0346 2037 3445 4396 6291 8286 9360
0522 2291 3446 4483 6298 8425 9461
0580 2293 3491 4634 6333 8428 9476
0666 2327 3631 4652 6408 8454 9582
0668 2344 3678 4735 6686 8532 9604
0774 2434 3737 4768 6780 8578 9814
0800 2613 3763 4803 6836 8680 9999
1153 2618 3917 4960 7134 8874
1326 2680 3994 5098 7189 8902
1351 2777 4016 5225 7467 8948
1384 2794 4019 5289 7490 9023
1433 3200 4055 5463 7533 9131

DAY - DEER SERIES Dr No:149
1st Prize Rs.100000/- 216698
2nd Prize Rs.7000/- 90727
3rd Prize Rs.3500/-
06473 12557 30926 36175 36549
42255 59015 79656 82623 97539
4th Prize Rs.200/-
0159 1329 2737 3770 6577 6967 7180
7908 8347 9725
5th Prize Rs.100/-
0275 0584 1211 2729 2856 3215 3584
7626 8641 9703
6th Prize Rs.50/-
0143 1666 3350 4772 6412 7580 8971
0393 1875 3373 4916 6687 7663 9075
0418 1887 3401 5151 6758 7723 9155
0709 1888 3412 5239 6782 7746 9268
0825 1923 3468 5387 6790 8047 9431
0985 2014 3594 5389 6930 8125 9485
1036 2402 3603 5419 7031 8506 9498
1140 2433 3670 5447 7155 8512 9603
1252 2494 3772 5526 7178 8513 9828
1269 2691 4265 5545 7217 8608 9965
1291 2906 4327 5672 7271 8793
1293 2935 4386 5744 7361 8826
1546 2967 4579 5983 7514 8871
1629 3167 4612 6109 7524 8872
1654 3307 4769 6251 7543 8926

THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:28/08/22

DAY - THANGAM SERIES Dr No:149
1st Prize Rs.100000/- 148676
2nd Prize Rs.7000/- 48480
3rd Prize Rs.3500/-
14107 27602 49161 51771 56664
59846 81577 92026 93899 96589
4th Prize Rs.200/-
1106 1319 1963 3651 4870 6299 6878
7172 7619 9423
5th Prize Rs.100/-
0830 2088 2194 2894 3098 3833 4603
4940 6929 7443
6th Prize Rs.50/-
0143 1800 3330 4462 5806 7085 8699
0170 1801 3338 4531 5812 7223 8923
0412 1872 3386 4543 5825 7296 9275
0606 1889 3592 4561 5859 7448 9418
0669 1975 3741 4594 6023 7562 9508
0734 2062 3810 4790 6038 7764 9597
1150 2116 3868 5121 6161 7875 9618
1275 2415 3962 5168 6248 8068 9939
1354 2531 4001 5328 6481 8114 9949
1375 2600 4069 5383 6618 8156 9960
1530 2688 4179 5402 6652 8226
1533 2751 4229 5412 6659 8361
1585 2772 4350 5516 6723 8363
1596 3204 4374 5574 6728 8407
1609 3316 4383 5625 6810 8412

DAY - VAIRAM SERIES Dr No:8
1st Prize Rs.50000/- 581770
2nd Prize Rs.7000/- 30332
3rd Prize Rs.3500/-
28250 33129 44479 49887 51363
61512 65241 65533 66088 71677
4th Prize Rs.200/-
1005 2376 2481 2894 3898 3957 5538
6742 8046 9011
5th Prize Rs.100/-
0684 1826 3977 4000 7471 8265 8642
9778 9818 9911
6th Prize Rs.50/-
0066 1251 3013 4986 5725 7406 8863
0219 1385 3212 5002 5728 7622 8988
0343 1601 3363 5007 5775 7734 9141
0434 1765 3648 5040 5787 7784 9144
0456 1802 3660 5179 5798 7850 9331
0525 1857 3756 5193 5888 8001 9391
0530 2069 3780 5223 5924 8047 9426
0671 2074 3975 5227 6278 8093 9604
0698 2112 4090 5302 6442 8151 9767
0765 2219 4295 5306 6528 8193 9825
0826 2302 4495 5314 6573 8435
0827 2348 4542 5379 7017 8586
0829 2409 4823 5499 7026 8591
0930 2468 4857 5685 7069 8681
1009 2580 4946 5718 7185 8845

NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:28/08/22

DAY - NALLANERAM SERIES Dr No:149
1st Prize Rs.50000/- 659323
2nd Prize Rs.7000/- 51198
3rd Prize Rs.3500/-
00820 25076 30877 38088 50923
66781 73958 77209 83237 92775
4th Prize Rs.200/-
0153 0217 2447 2913 3247 3407 5977
6268 6538 8510
5th Prize Rs.100/-
0283 0423 2656 2765 3519 5402 6394
6826 7553 8529
6th Prize Rs.50/-
0311 1233 2822 4073 6053 7256 9267
0458 1269 2825 4242 6154 7321 9301
0466 1296 2861 4530 6217 7390 9461
0663 1299 2938 4664 6238 7523 9627
0766 1527 3142 4802 6489 7528 9783
0839 2033 3317 4858 6533 7669 9842
0898 2121 3351 5275 6551 7749 9884
0910 2253 3415 5424 6682 8043 9965
0969 2272 3441 5486 6746 8373 9967
0971 2296 3472 5553 6854 8481 9976
0972 2431 3619 5685 6906 8543
0996 2462 3849 5749 6993 8601
1175 2684 3876 5784 7013 8862
1187 2800 3904 5884 7066 9080
1190 2810 3948 5993 7128 9183

DAY - MANI SERIES Dr No:8
1st Prize Rs.50000/- 889780
2nd Prize Rs.7000/- 64789
3rd Prize Rs.3500/-
14062 19900 21299 25555 28886
43860 72984 74623 76216 98150
4th Prize Rs.200/-
1264 2139 2687 3026 3210 6152 7439
7483 7871 8067
5th Prize Rs.100/-
1910 2082 3233 3318 4864 6344 6591
7240 8382 9274
6th Prize Rs.50/-
0091 1776 3273 4134 4956 7081 8897
0129 1975 3313 4140 4962 7235 8949
0324 2004 3322 4312 5014 7260 8952
0376 2064 3336 4475 5033 7504 9219
0469 2167 3396 4555 5054 7570 9279
0528 2221 3491 4556 5064 7637 9297
0558 2426 3549 4612 5179 7643 9462
0646 2441 3773 4651 5428 7725 9465
0981 2607 3801 4662 5597 7837 9481
1183 2627 3822 4763 5603 7846 9782
1350 2655 3835 4788 5994 7984
1357 2657 3838 4805 6147 8043
1522 2658 3869 4811 6701 8273
1623 3033 3944 4847 6853 8797
1686 3066 4104 4883 6966 8826

KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:28/08/22

DAY - KUMARAN SERIES Dr No:149
1st Prize Rs.50000/- 934999
2nd Prize Rs.7000/- 64789
3rd Prize Rs.3500/-
01326 10820 27476 46159 48130
59668 65788 72076 90291 96842
4th Prize Rs.200/-
0037 0503 2716 4320 5586 6164 8094
8560 8691 8799
5th Prize Rs.100/-
0772 1304 2986 3338 4105 6459 8352
9448 9721 9820
6th Prize Rs.50/-
0043 2047 3380 4970 6416 7597 8822
0173 2072 3436 5105 6439 7615 8859
0206 2134 3468 5125 6822 7655 8954
0236 2145 3492 5130 6836 7896 9294
0237 2234 3559 5159 6840 7928 9389
0412 2558 3630 5204 6916 8044 9444
0437 2649 3728 5248 7094 8077 9521
0461 2866 3731 5267 7121 8107 9534
0523 2994 3856 5278 7189 8129 9569
0554 2997 4330 5649 7251 8218 9664
0698 3039 4335 5680 7270 8237
0768 3086 4476 5846 7285 8466
1192 3127 4520 5951 7377 8469
1475 3150 4581 6152 7398 8480
1554 3376 4845 6259 7510 8711

DAY - VISHNU SERIES Dr No:149
1st Prize Rs.50000/- 468823
2nd Prize Rs.7000/- 78726
3rd Prize Rs.3500/-
16152 25602 37158 53728 56187
70807 82724 83909 91385 95233
4th Prize Rs.200/-
2717 4231 5814 5956 6495 7474 7735
7909 9280 9731
5th Prize Rs.100/-
0722 0768 1329 1951 2324 5965 6586
7382 7397 8779
6th Prize Rs.50/-
0103 1572 3143 4632 5933 6981 8315
0142 1717 3201 4796 5991 7110 8722
0186 1818 3390 4916 6030 7192 8777
0355 1970 3496 4939 6037 7226 8858
0370 2119 3551 5011 6055 7559 9039
0509 2156 3553 5070 6071 7575 9069
0541 2274 3764 5195 6358 7646 9086
0680 2402 4045 5231 6384 7827 9373
0692 2424 4201 5293 6447 7864 9445
0783 2427 4225 5310 6522 7958 9792
0794 2461 4299 5332 6538 8106
1065 2667 4305 5449 6606 8187
1359 2794 4325 5506 6673 8222
1443 2914 4347 5676 6887 8226
1512 2942 4465 5841 6916 8241

SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:28/08/22

SWARNALAXMI SERIES Dr No:149
1st Prize Rs.50000/- 782276
2nd Prize Rs.7000/- 93242
3rd Prize Rs.3500/-
14268 25783 36157 47547 58965
69850 71540 82428 82997 93734
4th Prize Rs.200/-
0309 1193 2155 2695 3701 5118 7307
7717 8393 8631
5th Prize Rs.100/-
0606 0901 1421 3374 3406 3555 5146
7477 8615 9133
6th Prize Rs.50/-
0035 2218 3450 4691 6353 7572 8937
0122 2396 3547 4977 6456 7785 8998
0235 2496 3598 5093 6807 8048 9129
0262 2543 3605 5309 6817 8074 9186
0275 2582 3640 5312 6906 8122 9331
0353 2719 3659 5325 6959 8179 9428
0387 2804 3683 5459 6962 8227 9519
0461 2818 3693 5534 7080 8267 9648
0627 2888 3823 5587 7133 8499 9907
1556 2978 3920 5734 7166 8506 9991
1588 2991 3956 6028 7418 8522
2014 3094 3991 6162 7420 8599
2112 3157 4179 6164 7431 8609
2147 3158 4360 6270 7473 8634
2148 3308 4681 6304 7541 8869

DAY - LION SERIES Dr No:8
1st Prize Rs.50000/- 946235
2nd Prize Rs.7000/- 13833
3rd Prize Rs.3500/-
13364 24548 35577 46983 57654
68643 79584 79795 81503 92416
4th Prize Rs.200/-
0242 2033 2086 5250 5541 5622 6224
7426 7564 7936
5th Prize Rs.100/-
0784 1073 1204 1249 1283 1584 2148
6914 8684 9202
6th Prize Rs.50/-
0167 1523 2926 4137 5847 6737 8559
0200 1566 2950 4175 5928 6752 8711
0253 1578 3102 4187 5951 6837 8973
0338 1777 3130 4274 5987 6883 9120
0412 1831 3267 4482 6040 6910 9190
0526 1985 3352 4735 6125 7184 9197
0529 1987 3662 4786 6135 7252 9473
0756 2045 3699 4903 6208 7384 9476
0957 2255 3864 5239 6300 7768 9826
0976 2364 3950 5288 6412 7820 9911
1025 2426 4006 5339 6535 7865
1070 2479 4060 5427 6608 8102
1138 2779 4066 5456 6657 8126
1378 2876 4081 5688 6699 8225
1417 2920 4089 5841 6727 8383

## సిపిఎస్‌కు వ్యతిరేకంగా రేపు నల్లబ్యాడ్జీలతో విధులకు హాజరు

### మూడు రోజుల నిరసనకు టిసిపిఎస్ఇఎ కార్యవర్గం నిర్ణయం

**హైదరాబాద్, ఆగస్టు 28, ప్రభాతవార్త:** రాష్ట్రంలో 2004 నుంచి ప్రవేశపెట్టిన కాంట్రీబ్యూటరీ పెన్షన్ స్కీమ్(సీపీఎస్)కు వ్యతిరేకంగా రాష్ట్రంలో 3 రోజులపాటు నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని తెలంగాణ సీపీఎస్ ఎంప్లాయీస్ అసోసియేషన్ (టీసీపీఎస్ఈఏ) రాష్ట్ర కార్యవర్గం నిర్ణయించింది. అందులో భాగంగా ఈ నెల 30న సీపీఎస్ ఉద్యోగులందరూ నల్లబ్యాడ్జిలతో విధులకు హాజరు కావాలని నిర్ణయించినట్టు అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పుప్పాల కృష్ణ కుమార్, ప్రధాన కార్యదర్శి హన్మండ్ల భాస్కర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడానికి వినాయకచవితి పండుగ రోజైన ఆగస్టు 31న ప్రతి సీపీఎస్ ఉద్యోగి కుటుంబంతో కలిసి ప్లకార్డులు ప్రదర్శిస్తూ ఇంటి వద్దనే నిరసన వ్యక్తం చేయాలని నిర్ణయించినట్టు తెలిపారు.

సీపీఎస్‌ను 2004 సెప్టెంబర్ 1 నుంచి అమలు చేసిన నేపథ్యంలో సెప్టెంబర్ 1న చీకటి రోజుగా పరిగణిస్తూ తమ తమ కార్యాలయాల్లో సీపీఎస్ ఉద్యోగులందరూ.. ఓపీఎస్ ఉద్యో గులను కలుపుకొని వారి కార్యాలయాలకు చెందిన హెచ్‌వోడీలకు సీపీఎస్ రద్దు కోరుతూ వినతి పత్రాలు ఇవ్వాలని నిర్ణయించినట్టు తెలిపారు. రాష్ట్రంలో ఉన్న ఓపీఎస్ ఉద్యోగులు కూడా తమకు సహకరించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ స్కీమ్‌ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కొన్ని రాష్ట్రాల్లో సీపీఎస్‌ను రాష్ట్ర ప్రభుత్వాలు రద్దు చేసి.. పాత పెన్షన్ స్కీమ్‌ను అమలు చేస్తున్నాయని కృష్ణ కుమార్ గుర్తు చేశారు.

## తెలంగాణలో డబుల్ ఇంజన్ సర్కారుదే అధికారం

- లిక్కర్ స్కామ్‌కు కేంద్రానికి సంబంధం లేదు
- కేంద్ర సమాచార, ప్రసారాల శాఖ మంత్రి దేవీసింగ్‌చౌహాన్




**భువనగిరి, ఆగస్టు 28, ప్రభాతవార్త :** రాబోయే రోజుల్లో రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ అధికారంలోకి వస్తుందని లిక్కర్ స్కామ్‌కు బిజెపి ప్రభుత్వానికి సంబందంలేదని కేంద్ర దర్యాప్తు సంస్థలు వాటిని చూసుకుంటాయని కేంద్ర సమాచార, ప్రసారాల శాఖ మంత్రి దేవీసింగ్ చౌహాన్ పేర్కొ న్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో సాయి కన్వెన్షన్‌హాల్‌లో పార్లమెంట్ స్థాయి కోర్ కమిటీ సమావేశం అనంతరం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్వతంత్ర దర్యాప్తు సంస్థలు అవినీతి ఆరోపనలపై నిగ్గు తేల్చుతాయన్నారు. తెలంగాణ రాష్ట్రానికి గొప్ప సంస్కృతి ఉందని ఏ పార్టీ ఇయినా సరే ఒక ప్రధానమంత్రిగా రాష్ట్రానికి వస్తున్న ప్పుడు స్వాగతం పలకాల్సిన సిఎం అందు కు విరుద్ధంగా ప్రవర్తించడం తెలంగాణ సంస్కృతిని అవమాన పర్చడం కాదా అన్నారు. దేశంలో నరేంద్రమోడీ ఆధ్వర్యంలో మౌళిక వసతులు, నదుపాయాలు కల్పిస్తున్నట్లు, వివిధ సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టినట్లు కరోనా లాంటి విపత్కర సమయంలో నరేంద్రమోడీ ఆధ్వర్యంలో వాటిని అదిగమించినట్లు తెలిపారు. తెలంగాణలో రానున్న ఎన్నికల్లో విజ యం సాధిస్తామని దీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అవినీతి పాలన నడుస్తుందని, అవినీతితోపాటు కుటుంబ పాలన నడు స్తుండడం ప్రజలు విసుగుచెంది మా ర్పును కోరుకుంటు న్నారన్నారు. దేశంలో 3జి,4జి,5జి టెక్నాలజి వస్తు న్న నేపద్యంలో పట్టణ ప్రాంతంలో 5జి సేవలు అందించేందుకు వసతులు కల్పి స్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి రా ష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వర్‌రావు, కాసం వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షులు పివి శ్యాంసుందర్‌రావు, రాష్ట్ర నాయకులు జిట్టా బాలకృష్ణరెడ్డి, బూడిద బిక్షమయ్య గౌడ్, సుహాసిని రెడ్డి, దాసరి మల్లేశం, పొత్తశెట్టి రవీందర్, కడియం చంద్రయ్య, దాసరి మల్లయ్య, శ్రీకాంత్‌రెడ్డి, నర్ల నర్సింగ్‌రావు, చందా మహేందర్‌గుప్త తదితరులు పాల్గొన్నారు.

## దేశంలోని అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా తెలంగాణ

### మంత్రి శ్రీనివాస్‌గౌడ్

**హైదరాబాద్, ఆగస్టు 28, ప్రభాతవార్త:** సీఎం కేసీఆర్ దేశంలోని అన్ని రాష్ట్రాలకు తెలంగాణను ఆదర్శంగా నిలిపారని రాష్ట్ర ఆబ్కారీ, క్రీడా, పర్యా టక, సాంస్కృతిక శాఖ మంత్రి వి.శ్రీనివాసగౌడ్ అన్నారు. ఆదివారం ఇక్కడి చారిత్రక సిటీ కళాశాల శత వసంతాల వార్షికోత్సవం సందర్భంగా నిర్వ హించిన మెగాఫెస్ట్ 2022 సభకు ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిటీ కళాశాల తెలంగాణ తొలి దశ ఉద్యమం నుంచి మలి దశ ఉద్యమాల వరకూ ఎన్నో సంఘటలనకు, ఉద్యమాలకు కేంద్ర బిందువుగా నిలచిందన్నారు. 100 ఏళ్ల చరిత్రలో ఎన్నో జ్ఞాపకాలు, ఎన్నో అనుభవాలను తన ఒడిలో ఇమిడ్చుకుని జ్ఞానాన్ని పంచిన దేవాలయంగా అభివర్ణించారు. తెలంగాణ తొలి దశ మహోద్యమంలో ఐదుగురు వీరులను అందించి ఉద్యమ స్ఫూర్తిని చాటిన పోరాటాల ఖిల్లాగా పేర్కొన్నారు. రెండు కామన్వెల్త్ క్రీడలలో పతకాలు సాధించిన క్రీడాకారులు, గిన్నిస్ బుక్ రికార్డ్ సాధించిన మంగి కృష్ణలను అందించిన ఘనత ఈ కళాశాలకే దక్కిందన్నారు. తెలంగాణ ఉద్యమ నేత మర్రి చెన్నారెడ్డి, మాజీ కేంద్ర మంత్రి శివశంకర్, ప్రముఖ క్రికెట్ క్రీడాకారుడు అర్షద్ ఆయూబ్‌తో పాటు అనేక మంది విద్యావేత్తలు, అధ్యాపకులు, ఉప కులపతులను అందించిన ఘనత సిటీ కళాశాలకే దక్కుతుందన్నారు. దేశంలో ప్రైవేట్ రంగంలో ఎక్కువ ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. ఈ కార్యక్రమంలో వేదకుమార్, ప్రిన్సిపాల్ బాల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## విత్తన పరీక్షా కేంద్రాలను బలోపేతం చేయాలి

### కేంద్ర వ్యవసాయ కార్యదర్శి మనోజ్ అహూజా

**హైదరాబాద్, ఆగస్టు 28, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా ఉన్న అన్ని విత్తన పరీక్షా ప్రయోగశాలలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ కార్యదర్శి మనోజ్ అహూజా అభిప్రాయం వ్యక్తం చేశారు. తద్వారా రైతులకు నాణ్యమైన విత్తనాలను అందించేందుకు సహాయపడుతుందన్నారు. హైదరాబాద్‌లోని తెలంగా విత్తన పరీక్షా కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో నాణ్యమైన విత్తనాల సరఫరాను పెంపొందించే విధంగా తెలంగాణలో అంతర్జాతీయ స్థాయి విత్తన పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేయడం మంచి పరిణామమన్నారు. విత్తన శక్తి, సాధ్యత, ఆరోగ్యత వంటి అధునాతన విత్తన పరీక్ష సేవలను అందిస్తోందని చెప్పారు. డిఎన్ఎ, ప్రోటీన్ ఆధారిత పరమాణు పరీక్షలు, అంకురోత్పత్తి, భౌతిక స్వచ్ఛత, తేమ అంచనా వంటి సాధారణ పరీక్షలతోపాటు, అధునాతన పరికరాలు, అర్హత కలిగిన సాంకేతిక నైపుణ్యం, సమర్థులైన సిబ్బందితో పరీక్షా కేంద్రం బలోపేతం చేయబడిందని పేర్కొన్నారు.

దేశీయ, అంతర్జాతీయ ఎగుమతుల కోసం ప్రయోగశాల విత్తన పరీక్ష సేవలను అందిస్తోందని తెలిపారు. అనంతరం ప్రైవేటు విత్తన పరిశ్రమకు సంబంధించిన వాటాదారులతో కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ కార్యాదర్శి అహుజా సమావేశమయ్యారు. ఈ సమావేశంలో వ్యవసాయ పరిశోధన, విస్తరణ, ప్రభుత్వ, ప్రైవేటు కన్సార్టియం, ప్రయోగ శాలలకు ఇస్టా గుర్తింపు, విత్తన ఆరోగ్యం, విత్తన ఎగుమతులను సులభతరం చేయడానికి డ్రై పోర్ట్‌లు తదితర వాటిపై చర్చించారు. ఈ కార్యక్రమాల్లో ఇంటర్నేషనల్ సీడ్ టెస్టింగ్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ కేశవులు, తెలంగాణ వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుజాతికి విశ్వవ్యాప్త ఆత్మగౌరవం అందించిన తెలుగుతేజం ఎన్టీఆర్

- తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డా. కె.వి.రమణాచారి

**హైదరాబాద్ (రవీంద్రభారతి), ఆగస్టు 28, ప్రభాతవార్త :** తెలుగువారికి ఆత్మగౌరవాన్ని అందించిన తెలుగుతేజం నందమూరి తారక రామారావు శతజయంతిని అద్భుతంగా జరుపుతూ ఆయన పేరున పలువురు ప్రముఖ కళాకారులకు ఎన్టీఆర్ శతజయంతి పురస్కారాలు అందించడం ఎంతో ముదావహమని నిర్వాహకులను అభినందించిన తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డా. కె.వి.రమణాచారి ఎన్టీఆర్ మనస్సు ఎంతో గొప్పదని, తెలుగుదేశం పేరున పార్టీపెట్టి మాతృభాష తెలుగుకి, యావత్ తెలుగుజాతికి దేశవిదేశాల్లో ప్రాచుర్యంలోకి తీసుకొచ్చిన మహానుభావుడని, దైవాంశసంభూతుడైన ఆయనకు మనం ఎల్లకాలం రుణపడి ఉండాలన్నారు. ప్రజలే దేవుళ్లు, ఈ సమాజమే దేవాలయం అని చెప్పిన రాష్ట్ర ముఖ్యమంత్రి గొప్ప ప్రజానాయకుడని కొనియాడారు. చిన్నపిల్లవాడి మనస్తత్వం, మనస్సులో దైవభక్తి, హృదయంలో దేశభక్తి, ప్రజలంటే ప్రేమాభిమానాలున్నాయని, సమైక్య ఆంధ్రప్రదేశ్ రెండురాష్ట్రాలుగా విడిపోయిన తర్వాత ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు నారా చంద్రబాబునాయుడు, కల్వకుంట్ల చంద్రశేఖరరావులు ముఖ్యమంత్రులు కావడం ఎన్టీఆర్ వల్లేనని స్పష్టం చేస్తూ పురస్కార గ్రహీతలను అభినందించారు. తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతికశాఖ, కళాదర్బార్ హైదరాబాద్ సంయుక్త ఆధ్వర్యంలో రవీంద్రభారతి ప్రధాన మందిరంలో పొత్తూరు రంగారావు సభాధ్యక్షతన జరిగిన ఎన్.టి.ఆర్. శతజయంతి పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డా. కె.వి.రమణాచారి, విశిష్ట అతిథులుగా ప్రముఖ సినీనటుడు, మాజీ పార్లమెంటు సభ్యుడు మాగంటి మురళీమోహన్, సినీనటి రోజారమణి, ప్రముఖ నాట్యగురువు అలేఖ్య పుంజల, శిరోమణి వంశీరామరాజు, డా. ఎ.నరేంద్రకుమార్, డా. కేతవరపు రాజ్యశ్రీ, వి.ఆర్.పద్మజ, తాతాజీ, సరస్వతీ ఉపాసకుడు దైవజ్ఞశర్మ, సినీదర్శకుడు రేలంగి నరసింహారావు, ఆర్.వెంకటేశ్వరరావు, ఎస్.సత్యనారాయణరెడ్డి, గీతసింగ్, జయానాయుడు తదితరులు పాల్గొని ముందుగా ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకొని చిత్రపటానికి పూలమాలవేసి ఘననివాళులర్పించారు. అనంతరం ముఖ్యఅతిథి డా. కె.వి.రమణాచారి చేతులమీదుగా పుస్కార గ్రహీతలు ఎం.మురళీమోహన్, రోజారమణి, అలేఖ్య పుంజల, వంశీరామరాజు, ఎ.నరేంద్రకుమార్, రాజ్యశ్రీ, దంపతులు తాతాజీ, పద్మజ తదితరులను ఘనంగా సత్కరించి ప్రతిష్టాత్మక ఎన్.టి.ఆర్. శతజయంతి పురస్కారం కింద శాలువాతోపాటు కిరీటం, జ్ఞాపిక, ప్రశంసాపత్రాలను ప్రదానం చేశారు. అనంతరం డా. రమణాచారి, మురళీమోహన్ చేతులమీదుగా వినాయక చవితి ప్రత్యేక పుస్తకాన్ని ఆవిష్కరించారు. సభకుముందు వర్ధమాన గాయనీగాయకులచే ఎన్.టి.ఆర్ నటించిన సినిమాల్లోని ఆణిముత్యాల్లాంటి పాటలను అద్భుతం, సుమధురంగా ఆలపించి ఆహుతులను తన్మయుల్ని చేశారు. చివరిగా నటులు మురళీమోహన్, రోజారమణి చేతులమీదుగా ప్రముఖ గాయనీ గాయకులు 10మందిని కూడా ఘనంగా సత్కరించి ఎన్.టి.ఆర్ శతజయంతి పురస్కారాలను ప్రదానం చేశారు. అనంతరం పురస్కార గ్రహీతలు ప్రసంగించారు.




ఎన్.టి.ఆర్ శతజయంతి పురస్కారంతో ఎం.మురళీమోహన్‌ను సత్కరిస్తున్న రమణాచారి, రంగారావు, దైవజ్ఞశర్మ తదితరులు

# లెక్క తప్పిన వ్యవసాయం

- వానాకాలంలో 1.13 కోట్ల ఎకరాల సాగు
- అధికారుల లక్ష్యం 1.42 కోట్ల ఎకరాలు
- అంచనాల కన్నా తగ్గిన 29 లక్షల విస్తీర్ణం
- అన్ని పంటల్లోకెల్లా అత్యధికంగా పత్తి
- వాస్తవ పరిస్థితులకు భిన్నంగా అధికారుల నిర్ణయం

**హైదరాబాద్, ఆగస్టు 28, ప్రభాతవార్త:** ప్రస్తుత వానకాలం సీజనులో సాగు విషయమై వ్యవసాయ శాఖ నిర్ణయించిన లక్ష్యాలు నెరవేరలేదు. ఈ సీజనులో నాట్ల సమయం ముగిసిన నేపథ్యంలో తెలంగాణలో ఇప్పటి వరకూ అన్ని పంటలూ కలిపి 1.13 కోట్ల ఎకరాల విస్తీర్ణంలో సాగయ్యాయి. గత ఏడాది వానాకాలం సీజనులో ఇదే సమయానికి 1.14 కోట్ల ఎకరాల్లో వివిధ పంటలు సాగు జరిగింది. ఇది గత ఏడాది కన్నా ప్రస్తుత సీజనులో దాదాపు లక్ష ఎకరాలకు పైగా తక్కువ. అయితే ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 16 లక్షల ఎకరాల విస్తీర్ణంలో సాగు చేసిన పంటలు వరద ముంపు, ఇసుక మేటల కారణంగా దెబ్బతిన్నాయి. దీన్ని పరిగణలోకి తీసుకుంటే ప్రస్తుత వానాకాలం సీజనులో కోటి ఎకరాల వరకూ పంటల సాగుకు సంబంధించి దిగుబడి వస్తుందని అంచనా. ఈ సీజనులో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పంటలూ కలిపి మొత్తం 1.53 కోట్ల ఎకరాల విస్తీర్ణంలో సాగు చేయాలని వ్యవసాయ శాఖ నిర్ణయించింది. ఇందులో 11.34 లక్షల ఎకరాలు ఉద్యాన పంటలకు నిర్ధేశించగా, మిగిలిన 1.42 కోట్ల ఎకరాల విస్తీర్ణంలో వివిధ పంటలను సాగు చేయాలని అంచనా వేసింది. అయితే వేసిన అంచనాలకు వాస్తవంగా సాగైన విస్తీర్ణానికి ఎక్కడా పొంతన లేకుండా పోయింది. గత ఏడాది కన్నా అత్యధిక విస్తీర్ణంలో పత్తి, కంది, మినుము వంటి పప్పుధాన్యాల సాగును భారీగా చేపట్టాలని భావించినా అది సాధ్యాం కాలేదు. వ్యవసాయ శాఖ అధికారులు గురువారం వెల్లడించిన వివరాల ప్రకారం ఇప్పటి వరకూ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పంటల్లో కెల్లా పత్తి అత్యధికంగా సాగైంది. ప్రధాన పంటగా 48.34 లక్షల ఎకరాల్లో పత్తిని సాగు చేశారు.

అధికారు మాత్రం ఈ వానాకాలంలో 70 నుండి 75 లక్షల ఎకరాల్లో పత్తిని సాగు చేయించాలని అధికారులు పట్టుదలతో రైతుల్లో అవగాహన తెచ్చే ప్రయ్నతం చేశారు. ఇందుకు అనుగుణంగా 1.50 కోట్ల పత్తి విత్తన ప్యాకెట్లను కూడా ప్రైవేటు కంపెనీల ద్వారా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నారు. అయితే అంచనా కన్నా దాదాపు 22 లక్షల ఎకరాలు తక్కువగా సాగైంది. అలాగే వరి 50 లక్షల ఎకరాలకు గాను 45.69 లక్షల ఎకరాల్లో సాగైంది. కంది మాత్రం 5 లక్షల ఎకరాలకు నిర్ధేశించగా, 5.51 లక్షల ఎకరాల సాగై 51 వేల ఎకరాలు ఎక్కువ కావడం విశేషం. మొక్కజొన్న 5.27 లక్షల ఎకరాలు, సోయా చిక్కుడు 3.95 లక్షల ఎకరాల్లో సాగయ్యాయి. కాగా ఈ వానాకాలం సీజనులో పంటల సాగు ఈవిధంగా ఉంటే ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దాదాపు 16 లక్షల ఎకరాల్లో వరి, పత్తి, సోయాబీన్, మొక్కజొన్న తదితర పంటలు దెబ్బతిన్నాయి. సాగైన 1. వానాకాలం సీజనులో పంటల సాగు పరిస్థితి ముందుకు సాగే పరిస్థితి లేకుండా పోయిందని వ్యవసాయ శాఖ అధికారులు సైతం ఆందోళన చెందుతున్నారు.

## విద్యుత్ సంస్థల్లో మెరిట్‌తోనే పదోన్నతులు

**హైదరాబాద్, ఆగస్టు 28, ప్రభాతవార్త:** తెలంగాణ విద్యుత్ సంస్థల్లో మెరిట్ ఆధారంగా పదోన్నతి ఇవ్వాలని అధికారులు నిర్ణయించారు. దీంతో ఇంతకాలం విద్యుత్ ఉద్యోగుల పదోన్నతులపై నెలకొన్న వివాదానికి పుల్‌స్టాప్ పడినట్లయింది. దీనికి సంబంధించి విద్యుత్ శాఖ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. విద్యుత్ సంస్థల్లోని వివిధ విభాగాల్లో నేరుగా నియామకం చేయబడిన వారికి మెరిట్ కీలకం కానుంది. ఎంపిక సమయంలో రాత పరీక్షలో పొందిన ర్యాంకు మెరిట్ ఆధారంగా వారికి పదోన్నతి ఇవ్వాలని ఈ ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. ఈ పదోన్నతులకు సంబంధించి ఇప్పటికే ఉద్యోగుల మధ్య వివాదం నడుస్తోంది. రోస్టర్ పాయింట్ల ఆధారంగా పదోన్నతి ఇవ్వాలి కొందరు ఉద్యోగులు పట్టుబడుతుండటంతో ఈ వ్యవహారం వివాదాస్పదంగా తయారైంది. ఈ విషయమై తెలంగాణ ట్రాన్స్‌కో అధికారులు గత జూన్ నెల 4వ తేదీన రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాశారు. దీన్ని పరిశీలించిన ప్రభుత్వం సుప్రీంకోర్టు తీర్పు ననుసరించి ఉద్యోగ ఎంపికకు ముందు నిర్వహించే పరీక్షలో వచ్చిన ర్యాంకుకు సంబంధించిన మెరిట్‌ను ప్రాతిపదికగా చేసుకుని ఉద్యోగులకు పదోన్నతి ఇవ్వాలని వివరణ ఇచ్చింది. దీంతో విద్యుత్ ఉద్యోగుల మధ్య పదోన్నతుల వివాదం ఒక కొలిక్కి వచ్చినట్లయింది.

## రాష్ట్రంలో పోలీసులను కలవరపెడుతున్న నక్సల్స్ కదలికలు

**హైదరాబాద్, ఆగస్టు 28, ప్రభాతవార్త:** తెలంగాణలో మావోయిస్టుల కదలికలు మళ్లీ కలకలం రేపుతున్నాయి. రెండేళ్ల నుంచి స్తబ్దుగా వున్న నక్సలైట్ల కార్యకలాపాలు ఉమ్మడి ఆదిలాబాద్, ఖమ్మం, వరంగల్ జిల్లాలలోని పలు ప్రాంతాలలో పెరగడం పోలీసులకు కంటిమీద కునుకులేకుండా చేయసాగాయి. ములుగు, భద్రాద్రి జిల్లా సరి హద్దుల్లో గల అటవీ ప్రాంతంలో ఇటీవల నక్సలైట్లు అమరవీరుల వారోత్సవాలు నిర్వహించిన విషయమై ఆలస్యంగా అందిన సమాచారం మేరకు ఘటనా స్థలికి వెళ్లిన పోలీసులకు టెంట్లు, వంట సామాగ్రి, సోలార్ ప్యానెళ్లు ఇతర వస్తువులు లభ్యమవగా మావోలు తృటిలో తప్పించుకున్నారు. ఈ ఘటన జరిగిన కొన్ని రోజులకే ఉమ్మడి ఆదిలాబాద్‌లోని ఆసిఫాబాద్ జిల్లా తిర్యాణి మండలంలో నక్సలైట్లు కదలికలు పెరిగినట్లు గుర్తించిన పోలీసులు అక్కడ వారం రోజులుగా గాలింపు చేబట్టారు. రాష్ట్రంలో నక్సల్స్ కదలికలు పెరగడానికి మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్‌ల నుంచి మావోయిస్టుల రాకపోకలు పెరగడం కారణంగా పోలీసులు భావిస్తున్నారు.

### ఉమ్మడి ఆదిలాబాద్, ఖమ్మం, వరంగల్‌లో పెరిగిన మావోయిస్టుల కార్యకలాపాలు

తెలంగాణ ఏర్పడిన తరువాత రాష్ట్రంలో నక్సలైట్ల కార్యకలాపాలపై పోలీసులు ఉక్కు పాదం మోపినా అప్పుడప్పుడూ మావోలు సైతం పోలీసులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నారనేది కాదనలేని నిజం. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక ఎనిమిదేళ్లుగా మౌనంగా వున్న మావోయిస్టులు తిరిగి పట్టు సాధించేందుకు వ్యూహాలు సిద్దం చేస్తున్నారని పోలీసులకు సమాచారం అందింది. రాష్ట్రం ఏర్పడిన తొలినాళ్లలో వరంగల్ జిల్లాలో జరిగిన ఓ ఎన్‌కౌంటర్‌లో ఓ మహిళా నక్సలైట్‌సహా ఇ ద్దరు చనిపోవడం తెలిసిందే. ఈ ఘటనపై మావోయిస్టులు, ప్రతిపక్షాలు, ప్రజా సంఘాలు, హక్కుల సంఘాలు భగ్గుమన్నాయి. అనంతరం ఆరేళ్ల క్రితం ప్రస్తుత భూపాలపల్లి జిల్లాలో జరిగిన మేడారం జాతర సమయంలో నక్సలైట్ల కదలికలపై సమాచారం సేకరించిన తెలంగాణ, ఛత్తీస్‌ఘడ్ పోలీసులు వారిపై నిఘా వుంచారు. దీని తరువాత ఛత్తీస్‌ఘడ్‌లో కూంబింగ్ నిర్వహించిన సమయంలో జరిగిన ఎదురుకాల్పుల్లో పది మంది నక్సలైట్లు చనిపోయారు. ఇందులో తెలంగాణకు చెందిన పలువురు వుండడంతో దీని వెనుక రాష్ట్ర పోలీసుల హస్తం వుందని మావోయిస్టులు ఆరోపించారు. అనంతరం 2017లో ప్రజా సమస్యలపై నాయకులను నిలదీస్తూ వాల్ పోస్టర్లు, కరపత్రాలు పంపిణీ చేయడంతో పాటు కొందరిని హెచ్చరించడం వరకు సాగిన మావోల కార్యకాలాపాలు ఆ తరువాత ప్రజల ఇబ్బందులపై మీడియాకు ఇంటర్వ్యూలు ఇస్తూ, లేఖలు రాయడం వరకు కొనసాగింది. అంతకు ముందు పలుచోట్ల నక్సలైట్లు పోలీసులను టార్గెట్ చేస్తూ మందు పాతరలు అమర్చినా వీటిని పోలీసులు నిర్వీర్య ం చేయడంతో పెద్ద ముప్పు తప్పిందని చెప్పాలి. ఇదే సమయంలో పలుచోట్ల జరిగిన ఎన్‌కౌంటర్‌లో పది మందికిపైగా నక్సలైట్లు మరణించగా పోలీసుల తరపున కూడా ప్రాణ త్యాగం జరిగింది. దీంతో పాటు పలుచోట పోలీసు ఇన్‌ఫార్మర్ల పేరిట నక్సలైట్లు ఎనిమిదేళ్ల కాలంలో పదిమందికిపైగా అమాయకులను చంపారు. ఇందులో అధి కార పార్టీకి చెందిన వారు కూడా వున్నారు. దీని తరువాత 2018 అసెంబ్లీ ఎన్నికల సమయంలోనూ నక్సలైట్ల కదలికలు పోలీసులను కలవరపెట్టాయి. పలుచోట్ల అధి కార పార్టీ నేతలకు వ్యతిరేకంగా వాల్‌పోస్టర్లు అంటించి సవాల్ విసిరారు. అనంతరం 2020లో ఉమ్మడి ఖమ్మం, ఆదిలాబాద్ జిల్లాలలో పలుచోట్ల నక్సల్స్ కదలికలు క్షేత్ర స్థాయిలో మరింతగా పెరగడం అప్పట్లో పోలీసు శాఖను ఉలిక్కిపడేలా చేసింది. రెండు జిల్లాలలో రెండు చోట్ల ఎదురు కాల్పుల ఘటనలు చోటుచేసుకోవడం, ఈ ఘటనల్లో మావోయిస్టులు తృటిలో తప్పించు కోవడం సంచలనం రేపింది. దీంతో పాటు ఆదిలాబాద్‌లో నక్సలైట్ల కోసం గాలింపు జరుపుతున్న గ్రే హౌండ్స్ విభాగానికి చెందిన కానిస్టేబుల్ గుండెపోటుతో చనిపోవడం కలకలం రేపింది. ఇదే సమయంలో ఖమ్మం జిల్లా భద్రాద్రిలో మావోయిస్టులకు చెందిన ఆయుధాలు, ఇతర సామాగ్రి లభించిన నేపథ్యంలో డిజిపి మహేందర్ రెడ్డి సహా ఇతర ఉన్నతాధికారులు పలుమార్లు పలుచోట్ల ఆకస్మికంగా పర్యటించి క్షేత్ర స్థాయిలో జరుగుతున్న పరిణామాలను సమీక్షించి రక్షణ చర్యలు చేబట్టారు. అప్పట్లో ఉమ్మ డి ఆదిలాబాద్ జిల్లాలో మల్లారపు ఆడెల్లు అలిమాస్ భాస్కర్ నాయకత్వంలోని నక్సల్స్ దళం పోలీసులను మూడు నెలల పాటు ముప్పతిప్పలు పెట్టింది. ఈ దళాన్ని పట్టుకునేందుకు పోలీసులు ప్రయత్నాలు చేసినా సఫలం కాలేదు.

ఇక తాజా ఘటనల వివరాలను పరిశీలిస్తే ములు గు, భద్రాద్రి జిల్లా సరిహద్దుల్లో గల అటవీ ప్రాంతంలో ఇటీవల నక్సలైట్లు అమరవీరుల వారోత్సవాలు నిర్వహించిన విషయం పోలీసులకు ఆలస్యంగా సమాచారం అం దింది. నక్సలైట్లు జూలై నెల చివరి వారం నుంచి ఆగస్టు నెల చివరి వారం వరకు మావోయిస్టుల అమరవీరుల సంస్మరణోత్సవాలు నిర్వహించడం ఆనవాయితీ. ఇది దేశ వ్యాప్తంగా తమకు పట్టువున్న చోట్ల వారు నిర్వహించడం పరిపాటి. అయితే తెలంగాణలో వారి ఉనికి కనుమరుగయ్యిందని పోలీసులు ధీమాగా వున్న తరుణంలో ము లుగు, భద్రాద్రి సరిహద్దుల్లో ఏకంగా టెంట్‌ల తో పాటు ఇతర సామాగ్రిని రప్పించి భారీగా సభ నిర్వహించడం పోలీసు శాఖకు షాక్ కలిచించింది. ఇది చిన్న విషయమేనని పోలీసులు అంటున్నా దీనిని వారు తీవ్రంగానే పరిగణిస్తున్నారని సమాచారం. ఈ ప్రాంతంలో ప్రస్తుతం కూంబింగ్ సాగుతోంది. ఛత్తీస్‌గఢ్‌కు దగ్గరగా వుండే ఈ ప్రాంతంలో అక్కడి నుంచే నక్సలైట్లు వచ్చి వుంటారని పోలీసులు భావిస్తున్నారు. ఈ ఘటన జరిగిన సమయంలోనే ఉమ్మడి ఆదిలాబాద్‌లోని ఆసిఫాబాద్ జిల్లా తి ర్యాణి మండలంలో నక్సలైట్లు కదలికలు పెరిగినట్లు పో లీసులు గుర్తించారు. గతంలో ఇదే ప్రాంతంలో పోలీసులను తీవ్ర ఇబ్బందులకు గురిచేసిన మావోయిస్టు కీలక నేత మల్లారపు ఆడెల్లు అలిమాస్ భాస్కర్ తన దళంతో మ రోమారు ఇక్కడ పాగా వేసేందుకు యత్నిస్తున్నట్లు పోలీసులకు పక్కా సమాచారం అందింది. దీంతో వారం రోజులుగా ఈ ప్రాంతంలో గాలింపు జరుగుతోంది. గిరిజన ప్రాంతాలలో పోలీసులు ఇల్లిల్లూ తిరుగుతూ కొత్తవారి కోసం గాలిస్తున్నారు.

### మహారాష్ట్ర ఛత్తీస్‌గఢ్‌ల నుంచి తెలంగాణకు రాకపోకలు

ఇదిలావుండగా తెలంగాణలో నక్సల్స్ కార్యకలాపాలు పెరగడానికి మహా రాష్ట్ర, ఛత్తీస్‌గఢ్‌లలో పోలీసుల తనిఖీలు పెరగడం ప్రధాన కారణంగా ఇక్కడి పోలీసులకు సమాచారం అందింది. గడచిన కొన్ని నెలలుగా ఈ రెండు రాష్ట్రాలలో పోలీసు బలగాల మొహరింపు, నక్సలైట్ల కోసం గాలింపు బాగా పెరిగింది. దీంతో నక్సలైట్లు తెలంగాణకు వచ్చి వుంటారని టి. పోలీసులు అనుమానిస్తున్నారు. మూడున్నరేళ్ల క్రితం కొత్తగూడెం జిల్లాలో విధ్వం సానికి పాల్పడ్డ నక్సలైట్లు పొరుగునే వున్న ఛత్తీస్‌ఘడ్ నుంచి వచ్చినట్లు తేలింది. వీరంతా అప్పట్లో అక్కడి అటవీ ప్రాంతంలో స్థావరాలు ఏర్పాటు చేసుకుని రాష్ట్రంతోపాటు ఛత్తీస్‌గఢ్‌లోనూ విధ్వంసాలు సాగించారు. తాజాగా మరోసారి ఛత్తీస్‌గఢ్‌తోపాటు మహారాష్ట్రల నుంచి నక్సలైట్లు వలస వచ్చినట్లు పోలీసులు భావిస్తున్నారు. తాజా ఘటనల నేపథ్యంలో నక్సల్స్ ప్రభావిత ప్రాంతాలలో గాలింపు చేబట్టాలని ఉన్నతాధికారులు ఆదేశించారు.

## కరీంనగర్ జైల్లో కెసిఆర్ కోసం సిద్ధం చేసిన గదిని పరిశీలిస్తాం!

### కాంగ్రెస్ సీనియర్ నేత పొన్నం ప్రభాకర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 28:** కరీంనగర్ జైల్లో సిఎం కెసిఆర్ కోసం బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ సిద్ధం చేసిన గదిని సందర్శిస్తామని కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ తెలిపారు. సోమవారం ఉదయం 10-30 గంటలకు కాంగ్రెస్ ప్రతినిధి బృందం కరీంనగర్ జైలుకు వెళ్లి గదిని పరిశీలించనున్నట్లు చెప్పారు. ప్రజలకు వాస్తవాలను వివరించేందుకే ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. గత రెండేళ్లుగా సిఎం కెసిఆర్‌ను జైలుకు పంపుతామని బిజెపి నేతలు మాటలు చెప్పడం తప్ప చేసేందేమీ లేదని విమర్శించారు.

హన్మకొండలోని ఆర్ట్స్,సైన్స్ కాలేజీ మైదానంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడిన బండి సంజయ్.... సిఎం కెసిఆర్‌ను వదిలిపెట్టే ప్రసక్తే లేదని ఆయన కోసం కరీంనగర్,ఆదిలాబాద్,చర్లపల్లి జైళ్లలో గదులు సిద్దంగా ఉన్నాయన్నారు. కేంద్రం ఇచ్చిన నిధులను రాష్ట్ర సర్కార్ పక్కదారి పట్టిస్తోందని ఆరోపించారు. లిక్కర్ స్కాం అంశాన్ని పక్కదారి పట్టించేందుకు హైదరాబాద్ అల్లర్లను తెరపైకి తెచ్చారని తెలిపారు.

## అలిపిరి తనిఖీ కేంద్రం వద్ద బారులు తీరిన వాహనాలు

### కిలోమీటర్ల దూరం ట్రాఫిక్ స్తంభన

**తిరుమల,ఆగస్టు 28ప్రభాతవార్తప్రతినిధి:** ఏడు కొండల వేంకటేశ్వరస్వామి దర్శనార్థం తిరుమలకు వస్తున్న భక్తులను నిశితంగా తనిఖీ చేసి ఆ తరువాత కొండకు అనుమతించే అలిపిరి సప్తగిరి తనిఖీ కేంద్రం వద్ద తరచూ వాహనాలు బారులుతీరి నిలచిపోతున్నాయి. ఇక్కడ వారాంతంలోనేగాక సాధారణ రోజుల్లోనూ ఉదయం 5గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు రద్దీ ఎక్కువ ఉన్న సమయంలో ట్రాఫిక్ కిలోమీటర్ల మేరకు స్తంభించిపోతోంది. ఆదివారం ఉదయం కూడా తనిఖీ కేంద్రం వద్ద వాహనాలు బారులుతీరాయి. ఇక్కడ 12వరకు ప్రవేశద్వారాలు ఉన్నప్పటికీ రెండు ప్రవేశమార్గాలు ద్విచక్ర వాహనాలకు, మరో రెండు మార్గాలు ఆర్టీసి బస్సు లకు, ఓ మార్గం టిటిడి వాహనాలు, విఐపి వాహనాలకు, మరో ఏడువరకు భక్తుల వాహనాలను అనుమతించి నిశితంగా లగేజీ, భక్తులను తనిఖీ చేసిన తరువాత కొండకు అనుమతినిస్తారు. ఇలాంటిది ఇక్కడ తనిఖీలు ఆలస్యమవుతుం డటంతో వాహనాలు గంటల తరబడి బారులు తీరి నిలచిపోతున్నాయి. ఇక్కడ భక్తులకు అసౌకర్యం కలగకుండా తనిఖీలను వేగవంతం చేసేలా మరింతమంది భద్రత సిబ్బందిని నియమించాల్సి ఉందని భక్తులు కోరుతున్నారు.

వార్త

సక్రమ మార్గంలో చేసిన పని ఏదైనా సత్ఫలితాలను ఇవ్వకుండా ఉండదు.

-సర్‌జె రొనాల్డ్స్

# గనుల రాష్ట్రంలో గ'లీజు' పనులు!

దేశంలో చిన్న రాష్ట్రంగా పేరుపడి రెండు దశాబ్దాల క్రితమే ఆవిర్భవించిన గనుల రాష్ట్రం జార్ఖండ్ ఇపుడు రాజకీయ అనిశ్చితితో కొట్టుమిట్టాడుతోంది. యుపిఎ కూటమి ప్రభుత్వం ఇపుడు కుప్పకూలేపరిస్థితి ఎదుర్కొంటున్నది. అన్నింటికంటే రాజ్యాంగంలోను, దేశంలోను మరెక్కడా ఎప్పుడూ లేనివిధంగా ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి తనకు తానే తనకు గనుల లీజును పొడిగించుకున్న వైనం చూస్తుంటే ముక్కున వేలేసుకోవాలనిపిస్తుంది. ఈ తతంగం మొత్తం రాజకీయ దుమారానికితెరలేపింది. రాజ్యాంగ నిబంధనలకు వ్యతిరేకంగా ఆయన ముఖ్యమంత్రిగాను కనీసం ఎమ్మెల్యేగా కూడా కొనసాగేందుకు అనర్హుడని, వెంటనే వేటువేయాలని కోరుతూ ప్రధాన ప్రతిపక్షం బిజెపి ఎన్నికల సంఘానికి ఫిర్యాదులు చేయడం, వెను వెంటనే ఎన్నికల సంఘం తన అభిప్రాయాన్ని సీల్డ్‌కవర్‌లో తెలియజేయడం,గవర్నర్ రెండుమూడు రోజులపాటు ఎయిమ్స్‌లో చికిత్స నిమిత్తం ఉండిపోవడంతో ఇప్పటి వరకూ సీఎం హేమంత్‌సోరెన్ భవిష్యత్తు ఎటూ తేలకుండా ఉంది. రాష్ట్రప్రభుత్వ వర్గాల ప్రకారం చూస్తే ఎన్నికల కమిషన్ వెంటనే చర్యలు తీసుకోవాలని బిజెపి ఎంపి పిటిషనర్ నిషికాత్ దూబె పదేపదే వెంటాడి మరీ తన పంతం నెగ్గించుకున్నారు. 1951 ప్రజాప్రాతినిధ్య చట్టం సెక్షన్ 9(ఎ)ప్రకారం సోరెన్ ఉల్లంఘనకు పాల్పడ్డారని,అధికార దుర్వినియోగం చేసారని వెంటనేఆయనపై అనర్హత వేటు వేయాలని చేసిన డిమాండ్‌కు ఇప్పటికీ గవర్నర్ వద్దనే ఎన్నికలసంఘం నిర్ణయం సీల్డ్‌కవర్‌లో మూలుగుతోంది. ఎన్నికల సంఘం రాజ్యాంగంలోని 192వ అధికరణం ప్రకారం తన అభిప్రాయాన్ని గవర్నర్‌కు పంపించింది. ఎమ్మెల్యేలపై అనర్హత వేటు అనేది గవర్నర్ చేతిలో ఉందని తెలుస్తోంది. దీనికితోడు గవర్నర్ కూడా ముందు ఎన్నికలసంఘం అభిప్రాయాన్ని తీసుకుని ఆప్రకారం నడుచుకుంటారన్నది తేలింది. ఇపుడు సోరెన్ భవిష్యత్తు అగమ్యగోచరం కావడంతో మధ్యంతరఎన్నికలు తప్పవని తెలుస్తోంది. ఇపుడు అనర్హత వేటుపడినా మళ్లీ ఎన్నికల్లో పోటీచేసే ఛాన్స్ ఉంది.అయితే మళ్లీ ఎన్నికలకు వెళ్లడమా లేక సోరెన్ వారసుడిని ఎంపికచేసి మళ్లీ ప్రమాణ స్వీకారం చేయడమా అన్నదే సందిగ్ధంలోఉంది. రాజ్యాంగ నిపుణుల సలహాలు సూచనలు స్వీకరించిన సోరెన్ ఈపరిస్థితుల్లో ఎమ్మెల్యేలు చేజారిపోకుండా మాత్రమే చూసుకోగలుగుతున్నారు. 81స్థానాలున్న అసెంబ్లీలో అధికార సంకీర్ణ కూటమికి 49 మంది ఎమ్మెల్యేలున్నారు. జార్ఖండ్ ముక్తిమోర్చా పార్టీకి 30మంది ఉంటే కాంగ్రెస్‌పార్టీకి 18 మంది, రాష్ట్రీయజనతాదళ్‌కు ఒక స్థానం దక్కింది. ఇక ప్రధాన విపక్షం బిజెపికి 26 మంది ఎమ్మెల్యేలు సభలోఉన్నారు.ప్రభుత్వానికి ఎలాంటి ముప్పులేదని చెపుతున్నా ఎమ్మెల్యేగా అనర్హత వేటుపడితే ముఖ్యమంత్రిగా సోరెన్ తప్పుకోవడంతోపాటు కేబినెట్ కూడా రద్దుచేస్తారన్న వాదన ఉంది. అదే జరిగితే మళ్లీ సోరెన్ వారసుడిని ఎంపికచేసి ప్రభుత్వం ఏర్పాటు చేయడం, మెజార్టీ నిరూపించుకోవడం వంటి పరిణామాలుంటాయి. మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ తరహా పరిణామాలు చోటుచేసుకోకుండా సోరెన్ మాత్రం ఇప్పటికిప్పుడే జాగ్రత్తలు తీసుకోవడం అధికార ముప్పుపొంచి ఉందని సీఎం సోరెన్ ముందుగానే పసిగట్టినట్లు స్పష్టం అవుతోంది. మొత్తం మూడు బస్సుల్లో ఒక రహస్య ప్రాంతానికి ఎమ్మెల్యేలందరినీ తరలిస్తుండటం చూస్తుంటే బిజెపి నుంచి తమకు ప్రధాన ముప్పు పొంచిఉందని జెఎంఎం కాంగ్రెస్ సంకీర్ణం పసిగట్టింది. పశ్చిమబెంగాల్, లేదా ఛత్తీస్‌ఘర్ రాష్ట్రాలకు వీరిని తరలించే ఏర్పాట్లు చేసుకున్నారు. ఈ రెండు రాష్ట్రాలు కూడా బిజెపియేతర ప్రభుత్వాల ఆధీనంలోనే ఉండటంతో సోరెన్ ప్రభుత్వానికి బిజెపినుంచి వచ్చే ముప్పుకూడా తక్కువేనన్న ధీమా పెరిగింది. అందువల్లనే ముక్తిమోర్చా ఎమ్మెల్యేలు ఇప్పటికిప్పుడు తమకు ముప్పులేదన్న ధీమాతో ఉన్నారు. వాస్తవానికి వారంతా రిసార్టులకు వెళ్లేందుకు విముఖంగా ఉన్నా హైకమాండ్ ఆదేశాలను విధిగా పాటించక తప్పడంలేదు. ప్రభుత్వం కూలిపోవడం, లేదాముఖ్యమంత్రిపై ఎమ్మెల్యేగా అనర్హత వేటుపడటం వల్ల ప్రభుత్వం రద్దుకావడం వంటివి పక్కన పెడితే గనుల రాష్ట్రంలో ముఖ్యమంత్రి అనుసరించిన వైఖరి ఇపుడు చర్చనీయాంశం అయింది. అధికారం ఉంది కదా అని ఇష్టారీతిన రెచ్చిపోతే పరిస్థితులు ఎలాంటి ముప్పును తెచ్చిపెడతాయో అనడానికి ఇపుడు జార్ఖండ్ సిఎం సోరెన్ ప్రత్యక్ష నిదర్శనంగా నిలిచారు. జార్ఖండ్ రాష్ట్రం అంటేనే గనులు ఎక్కువ ఉండే రాష్ట్రం. ఖనిజ వనరులనుంచే రాష్ట్రానికి భారీ వనరులు సమకూరుతాయి.గనుల లీజును ముఖ్యమంత్రి హోదాలో తనకుతాను కేటాయించుకోవడంతోపాటు తన సన్నిహితులు, తన భార్యకు కూడా కేటాయింపులు జరిపారు. రాంచిలోని అంగారా బ్లాక్‌ను తనకు ఉన్న కంపెనీకి కేటాయించారు. గ్రామసభలో క్లియర్ అయ్యేటట్లు కూడా ప్రభుత్వమే ముందుకు నడిపించింది. అంతేకాకుండా సోరెన్ కంపెనీకి పర్యావరణ అనుమతులు కూడా వెనువెంటనే లభించాయి. చకచకా జరిగిపోవడానికి కారణం కూడా అటు గనులు, పర్యావరణశాఖ, వాతావరణ మార్పులు,అటవీ శాఖలను ముఖ్యమంత్రి తనపరిధిలోనే ఉంచుకున్నారు. అధికారం ఉంది కదా అని ముఖ్యమంత్రి తనకు ఇష్టారీతిన ఎలా వ్యవహరించారో చెప్పడానికే ఈ ఉదాహరణ అని ప్రభుత్వం కూల్చడం తమ కర్తవ్యంకాదని, అధికార దుర్వినియోగాన్ని ప్రజలకు తెలియజెప్పడంకోసమే తమ ప్రయత్నమంటూ విపక్షం ఈప్రహసనాన్ని మరింత పతాకస్థాయికి చేర్చింది. గనుల రాష్ట్రంలోచోటు చేసుకున్న ఈ ఉల్లంఘనలు భవిష్యత్తులో రాష్ట్రాల సిఎంలకు గుణపాఠం నేర్పుతాయనడంలో ఎలాంటి సందేహంలేదు.

సంస్కారం, సభ్యత అనేవి ఎక్కడికి వెళ్లినా గౌరవం లభింపచేసే పాస్‌పోర్టులు.




జాన్సన్

విజయాన్ని నిరంతరం నిలబెట్టుకోవడమే విజేతకు ఎదురయ్యే అసలైన సవాలు.



దావిన్సి

# ప్రజావాక్కు



## మట్టి విగ్రహాలను ప్రతిష్ఠించాలి

వినాయకుడిని తొమ్మిది రోజులు భక్తిశ్రద్ధలతో పూజించిన తర్వాత విగ్రహాలను నదుల్లో, చెరువుల్లో నిమజ్జనం చేయడం ఆనవాయితీ. అయితే ఈ విగ్రహాలను తయారు చేయడంలో రసాయనాలతో కూడిన రంగులు ఉపయోగించడం వల్ల జలాశయాలు కలుషితమవుతున్నాయి. దాంతో పర్యావరణానికి పెద్ద ముప్పు వాటిల్లుతోంది.అందుకే పర్యావరణ పరిరక్షణ కాపాడానికి ప్రతి ఒక్కరూ కృషిచేయాలి. ఇందులో భాగంగా మనం ఇంట్లో, కాలనీలలో ప్రతిష్ఠించే వినాయక విగ్రహాలను రసాయనాలను ఉపయోగించనివిగా, సాధ్యమైనంత వరకు చిన్నవిగా ఉండేటట్లుచూడాలి.మట్టి విగ్రహాలను పసుపు, కుంకుమ పూలతో అలంకరించితే చూడముచ్చటగా ఉంటాయి. విగ్రహాలను నిమజ్జనంచేసినప్పుడు నీటిలోపూర్తిగామునిగిపోవాలి. అప్పుడే నిమజ్జనానికి అర్థంపరమార్థం.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

## డెంగ్యూ నివారణ చర్యలు ఎక్కడ?

గ్రేటర్‌పై డెంగ్యూ పంజా విసిరినా పట్టించుకున్న అధికారులు లేకపోవడం వలన ప్రభుత్వ ప్రైవేట్ ఆస్పత్రులకు బాధితుల క్యూ పెరుగుతూఉంది. ఈవ్యాధి వ్యాపించడానికి ముఖ్యకారకం దోమ. దీనిపట్ల నిర్లక్ష్యంగా ఉంటే రెండు ప్రాణాలను బలి తీసుకుంటుంది. ఈకీటకాలను నాశనంచేసి ప్రజలను కాపాడాలని ప్రభుత్వం ఎన్నికోట్లు ఖర్చుపెట్టినా కొంతమంది అధికారుల నిర్లక్ష్యంవలన దోమలను నశింపచేయడం సాధ్యంకావడం లేదు. ఫాగింగ్ చేయాల్సిన సిబ్బంది కొన్ని ప్రాంతాల్లో మాత్రమే చేస్తూ తూతూ మంత్రంగా విధులు నిర్వహిస్తున్నారు. దీనిని నివారించే బాధ్యతప్రజలపై కూడా ఉంది. వ్యక్తిగత పరిశుభ్రతతోపాటు ఇంటి పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలి. సంబంధిత అధికారులు పర్యవేక్షించి వీధివీధిన ఫాగింగ్ చేసే ఏర్పాటు చేయాలి.

-పూసాల సత్యనారాయణ, హైదరాబాద్

## అన్న క్యాంటీన్ల ధ్వంసం సరికాదు

రాష్ట్ర ప్రభుత్వం అటకెక్కించిన అన్నక్యాంటీన్ల పథకాన్ని ప్రతిపక్ష తెలుగుదేశంపార్టీ నిర్వహించడానికి ముందుకు వస్తే పాలకపక్షం ఆ క్యాంటీన్ల ధ్వంసానికి పూనుకోవడం సరికాదు. వాస్తవానికి అధికారపక్షం అంతకంటే మెరుగైన భోజనం పేదలకు పెట్టి వారి మెప్పు పొందాలి. అలాకాకుండా పేదల కడుపుకొట్టే ఉన్మాదచర్యలను ఎవరూ ఆమోదించరు. ఇలాంటి ప్రజావ్యతిరేక కార్యకలాపాలతోపాలకులు ప్రజలకుదూరమ వుతున్నారు. ఇలాగే కొనసాగితేవచ్చేఎన్నికల్లో భంగపాటు తప్పదు.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

## నిషేధం పక్కాగా అమలు జరగాలి

ఎపిని 2007 నాటికి ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ఇకపై ప్లాస్టిక్‌తో తయారైన బ్యానర్లను నిషేధిస్తున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించడం అభినందనీయం. ఖర్చు ఎక్కువైనా పర్యావరణానికి హాని కలిగించని వస్త్ర బ్యానర్లనే ఉపయోగించాలని ఆయన పేర్కొనడం హర్షణీయం. ముఖ్యమంత్రి నిర్ణయాన్ని ప్రజాప్రతినిధులు,అధికారులు, ప్రజలందరూ గౌరవించాలి. పర్యావరణాన్ని కాపాడుకుంటేనే మానవ మనుగడ సక్రమంగా ఉంటుందన్న విషయాన్ని ప్రతిఒక్కరూ గుర్తెరగాలి. పర్యావరణ పరిరక్షణకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలి. యువత స్వచ్ఛత కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలి. రాష్ట్రం ప్లాస్టిక్ రహితంగా మారాలంటే ముందుగా ప్రతి ఒక్కరు తమ ఇంటిని ప్లాస్టిక్‌రహితంగామార్చేందుకు అడుగులువేయాలి.ఒకసారి వాడి పడేసే ప్లాస్టిక్ కవర్ల తయారీ సంస్థలపై నిషేధం ప్రకటించాలి.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

## డొల్ల కంపెనీలపై చర్యలు తీసుకోవాలి

రోజురోజుకు గొలుసుకట్టు (మల్టీ లెవెల్ మార్కెటింగ్) మోసాలు పెరుగుతూ గ్రామీణప్రాంతాలకు కూడా విస్తరించాయి. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రభుత్వఉద్యోగులు ద్వితీయశ్రేణి ప్రజాప్రతినిధులను ఈ కంపెనీలు లక్ష్యంగా చేసుకొని తద్వారా వాళ్ల అనుచరులను, నిరుద్యోగ యువతను, గృహిణిలను కూడా ఈ ఊబిలోకి లాగిమోసాలకు పాల్పడుతున్నారు. మొదట మోసపోయినవారు వాళ్లుకట్టిన డబ్బులు రాబట్టుకోవడానికి వేరే వాళ్లను ఈ ఊబిలోకి లాగుతున్నారు. ఈ కంపెనీలు నాసిరకం ఉత్పత్తులైన అధికధరలకు అమాయక ప్రజలను ఆర్థికంగా ఆరోగ్యపరంగా తీవ్రనష్టానికి గురి చేస్తున్నాయి. ప్రభుత్వం వెంటనే డొల్ల కంపెనీలపై చర్యలు తీసుకోవాలి.

-సాలీనా రామారావు, శ్రీకాకుళం జిల్లా

## కొంపముంచుతున్న సలహాదారులు!

గత మూడుసంవత్సరాలుగా రాష్ట్ర ప్రభుత్వం అవసరం ఉన్నా లేకపోయినా లెక్కకు మించి సలహాదారులను నియమించడం, వారికి భారీ పారితోషికాలు, కేబినెట్ హోదా కల్పించి ఇంటి అల్లుడి మాదిరి మర్యాదలు చేస్తున్నారు. వీరిలో చాలా మందికి అసలు సలహాలు ఇచ్చే పనిలేదు. వారి సలహాలు పాలకులు పాటించిన దాఖలాలులేవు.కొంతమంది సలహాదారులు అయిన దానికీ కానిదానికీ మీడియా ముందుకు వచ్చి అభ్యంతరకర వ్యాఖ్యలు చేయడంకూడా చూస్తున్నాం.వీరి వలన ప్రభుత్వానికి అనవసర భారమేకాకుండా చెడ్డపేరు కూడా వస్తుంది.

-కంభంపాటి కోటేశ్వరరావు,విశాఖపట్నం

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# మాతృ భాషపై మమకారం పెరగాలి

**ప్రభుత్వ పరంగాకూడా భాషపై కొన్ని కట్టుదిట్టమైన ప్రణాళికలు వెలువరించి భాషను వాడుకపరంగా చైతన్యం కలిగించాలి. ప్రాథమిక విద్యాస్థాయి నుంచి 'అక్షరజ్ఞానం కల్పించాలి. అచ్చులు, హల్లులు, గుణింతాలు రాయడం నేర్పించాలి. సరైన శబ్దఉచ్ఛారణ కోసం, పూర్వం అమరం చెప్పేవారు. ఇప్పుడు మరలా దానిని చెప్పించాలి. పెద్దబాలశిక్షను నేర్పి భాషపై గట్టి పునాది ఏర్పడేలా చూడాలి. కనీసం ఐదవ తరగతి వరకైనా తెలుగు మాధ్యమంలో తప్పనిసరిగా విద్యాబోధన ఉంచాలి. మన పురాణాలను తెలుగులో చదివించడంద్వారా భాషపై పిల్లలకు పట్టువచ్చేఅవకాశంఉంటుంది. మన సంస్కృతిని వివరిస్తూ తెలుగుభాషపై మమకారాన్ని పెంచాలి.**

డా॥ దేవులపల్లి పద్మజ

భావ ప్రకటన సాధనాలలో భాష ప్రధానమైనది. భాష నిరంతరం మారుతూ ఉంటుంది. భాషను గురించి మాట్లాడాలంటే భాషనే సాధనముగా వినియోగించాలి. అసలు భాషే లేకపోతే మానవ సమాజం, మానవ విజ్ఞాన సంస్కృతులు ఊహకు అందకుండా ఉండేవి. మనోనేత్రానికి బాహ్యప్రపంచాన్ని చూపించేది భాష. మానవ తన విజ్ఞాన వికాసం చేత, అనేక సహజ ప్రయత్నాలచే సమకూర్చుకున్న గొప్ప సంపద భాష. భావ వాహకత్వమే భాష పరమప్రయోజనం. తెలుగు శబ్దము ప్రాచీన శాసనవస్థము. దీనిని మొదట నకారము ప్రాస ఘటితముగా వాడినవాడు నన్నయ్య. తమిళ కర్ణాటక భాషా వాఙ్మయములలో ఆంధ్రుల ప్రసక్తి వచ్చిన చోట తెలుంగ, తెలుంగు శబ్దములే ప్రయుక్తములయినవి. ద్రావిడ భాషకు చెందిన తెలుగు భాష మన మాతృభాష. ప్రస్తుతం 26 ద్రావిడ భాషలు మనదేశంలో వాడుకలో ఉన్నాయి. దక్షిణ మధ్య ద్రావిడ ఉప కుటుంబానికి చెందిన భాషగా భద్రిరాజు కృష్ణమూర్తిగా అభిప్రాయపడినారు. మధ్య ద్రావిడ భాషగా పి.యస్. సుబ్రహ్మణ్యంగారు నిర్ధారిస్తున్నారు. కాని తెలుంగు శబ్దము కానరాదు.తెలుగులో ప్రతీ పదముఅచ్చుతో అంతము అవుతుంది.కాబట్టి దీనిని అజంత భాష అని పిలుస్తారు. దక్షిణ ద్రావిడ భాషలలో తమిళం, కన్నడం, తెలుగు, మళయాళం సాహిత్యవంతమైన భాషలుగా చెప్పుకోవచ్చును.ఈ భాషలకుచక్కని లిపి ఉండుటయే దీనికి కారణం. తెలుగుభాష ఆంధ్రము, తెలుగు, తెనుగు అనే పేర్లతో వ్యవహరించబడుతోంది.సంస్కృతంలో 'భాష్' ధాతువునకు మాట్లాడు అని అర్థము. ఈ ధాతువు నుండే భాష ఏర్పడింది. ఎడ్వర్డ్ సఫీర్ అనే భాషాశాస్త్రవేత్త 'మానవుడు తన మనసులోని భావాలను, ఉద్రేకాలను, కోరికలను, సహజ ప్రవృత్తి ద్వారా కాక స్వేచ్ఛా ప్రాదుర్భావ చిహ్నాపద్ధతి ద్వారా ప్రకటించే విధానమే భాష' అని అన్నారు.సంస్కృతంలో 'లిప్' అను ధాతువు నుండి లిపి ఏర్పడింది. వేదకాలం నుండి లిపి ఉన్నట్లు కొందరి పండితుల అభిప్రాయము. భాషా లేఖన చిహ్నాల సముదాయమే లిపి.బ్రాహ్మీలిపి నుండి ద్రావిడ బ్రాహ్మీలిపి, దాని నుండి తెలుగు లిపి ఉత్పన్నమైనవి. మనభాషలో ఉచ్ఛారణకు,లిపికి మధ్య ఎక్కువగా తేడాలు కనపడవు. రెండు మూడు ఉచ్ఛారణలకు ఒకే గుర్తువుండటం,రెండుమూడు గుర్తులకు ఒకే ఉచ్ఛారణ ఉండటం వంటి సమస్యలు తెలుగు లిపిలో కనబడవు. 'భాషా నిరంతర పరిణామ శీలి'.'భాష్యతే ఇతి భాషా'.భావ వాహకత్వమే భాష యొక్క పరమ ప్రయోజనము. దేశభాషలందు తెలుగు లెస్స' అని శ్రీకృష్ణదేవ రాయలు తన అముక్తమాల్యదలో తెలిపారు. భాష ప్రాముఖ్యత దాని వెనుకనున్న భావమును సుస్పష్టముగా చెప్పగలిగియున్న యెడల తెలియును. సహజముగా ద్రావిడ భాష లక్షణులను బట్టి సరళము, సుకుమారము అయిన తెలుగువాణి, సంస్కృత భాషా కైంకర్యము,గాంభీర పటుత్వములను అలవరచుకుని, అక్కాచెల్లెళ్లకు గల సత్సంబంధాలను కొనసాగిస్తూ క్రొత్త పోకడలను సంతరించుకుంటోంది. మనసులోని భావములను చేరవేసే భాష ప్రాంతాలను అనుసరించి వ్యవహరించబడుతుంది. మహాభారతము తెలుగులోని ప్రసిద్ధ మహాకావ్యము. అత్యంత అద్భుతమైన తెలుగు కావ్యము ఒక్కసారిగా రూపుదిద్దుకుని ఉంచకపోవచ్చును. అంతకుముందు కాలములోనే తెలుగుకు పునాది పడివుండవచ్చునని శాస్త్రకారుల అభిప్రాయం. నన్నయ్య కాలం నుండి నేటి ఆధునిక యుగం వరకు తెలుగుభాష అంచెలంచెలుగా అభివృద్ధి చెందుతూవచ్చింది. తెలుగు ప్రాంతమైన కమలాపురం మండలంలోని ఎర్రగుడిపాడు (క్రీ.శ. 575-600),కలమళ్ళ (క్రీ.శ.575-600) శిలాశాసనాలు మొట్టమొదటి తెలుగు శిలాశాసనాలుగా భావించబడుతున్నాయి. నన్నయ్య అసంపూర్తిగా వదలిన భారతమును తరువాతి కాలమైన 13,14 శతాబ్దములలో తిక్కన,ఎర్రాప్రగడ పూర్తిచేసి తెలుగు భాషాభివృద్ధికి కృషి చేశారు. 1400-1500 వరకు గల కాలము శ్రీనాథ యుగముగా పేర్కొనవచ్చును. 13వ శతాబ్దములోఆథర్వన ఆచార్యులవారు త్రిలింగ శబ్దానుశాసన అనేక తెలుగు వ్యాకరణములు రచించారు. 16వ శతాబ్దములో శ్రీకృష్ణదేవరాయలకాలంలో తెలుగు సాహిత్యపు స్వర్ణయుగము రూపుదిద్దుకుంది. తరువాతి




నేడు తెలుగు భాషా దినోత్సవం

శతాబ్దకాలములో అనేక మంది కన్నడ కవులు తమ రచనలను తెలుగులోనే రచించి తెలుగు భాషోన్నతికి సహాయపడ్డారు. బ్రిటిష్ వారి పరిపాలన నుండి అన్యభాషా ప్రభావము తెలుగుపై పడింది. ఇది నేటికి శాఖోపశాఖలుగా విస్తరించి,తెలుగు మనుగడనే ప్రశ్నార్థకంగా మార్చివేస్తోంది. 1966లో తెలుగు అధికారభాష అయింది. 1967లో ఏర్పడ్డ తెలుగు అకాడమీ రాయించిన గ్రంథాలలో చాలా వరకు ఆధునిక భాషే అమలులోనికి వచ్చింది.1969నుంచి ఉన్నత విద్య తెలుగులో బోధించడం మొదలైంది.1973లో ఆంధ్ర విశ్వ విద్యాలయం వారు ఆధునికభాషలో పరీక్ష రాయవచ్చునని తీర్మానించారు. ఆంధ్రప్రదేశ్ అధికార భాషాచట్టము 1966 ననుసరించి ఆంధ్రరాష్ట్ర అధికారిక భాషాగా తెలుగు గుర్తింపబడినది. 1907లో జె.ఎ.ఏట్స్ అనే ఇంగ్లీషు దొర ఉత్తరకోస్తా జిల్లాలకు పాఠశాల పర్యవేక్షకుడిగా ఉన్న సమయంలో పాఠాలు బోధించే పండితుల భాషా బోధన వారికి అర్థంకాలేదు. ఆ సమయంలో వ్యవహార భాష, బోధనా భాషల మధ్య వ్యత్యాసాన్ని ఏట్స్ గమనించి, ఇంతకుముందు తమిళ దేశంలోను ఇదే సమస్య ఎదురవటంతో రెండింటికి ఒకేసారి సమాధానము వెతకాలని నిర్ణయించుకున్నారు. తెలుగులో వాడుకభాషా ఉద్యమ పితామహుడు గిడుగు వెంకట రామమూర్తి చేసిన కృషిని దృష్టిలో ఉంచుకుని గిడుకు, గురజాడ, శ్రీనివాస అయ్యంగారు, ఏట్సు ఈ నలుగురు వ్యవహారికభాషోద్యమము చేపట్టారు.శాస్త్రవేత్తల అధ్యయనం ప్రకారం మన శరీరంలో 72వేల నరాలకు ఉత్తేజితమైన వ్యాయామము చేకూర్చబడే భాష మన తెలుగుభాష అనిచెప్పడానికి గర్వపడాలి. బ్రిటిష్ పరిపాలనా కాలంలో చార్లెస్ ఫిలిప్స్ బ్రౌన్, కాల్డ్‌వెల్, మెకంజీ వంటి విదేశీ పండితులు ఈభాషా సౌందర్యానికి ముచ్చటపడి నేర్చుకోవడమేకాక భాషా పునాదులనుంచి లోతులకు వెళ్లి సాహిత్యపరంగా, భాషా పరంగా విశేషమైన కృషి చేసిన ఫలితంగా తెలుగు కాలగర్భములో కలసిపోకుండా నేడు మనకు సాహిత్యనిధిగా చేతికందింది. మన భాషను పరిరక్షించుకోవడానికి వైభవోపేతమైన మన తెలుగుజాతి భాషా సంస్కృతులపై నేటి బాలలకు,యువతరానికి ఆసక్తిని, అభినివేశాన్ని, కల్పించేలా కార్యాచరణ ప్రణాళికలు తయారుచేయడం, భావితరానికి తెలుగు సంస్కృతిని సమగ్రంగా అందించేలా కృషి చేయడం. ప్రపంచీకరణ నేపథ్యంలో విదేశాలలో, మనదేశంలోని ఇతరరాష్ట్రాలలో, నేల నాలుగు చెరగుల ఉన్న తెలుగువారిలో భాషా సమైక్యాన్ని కలిగిం చేలా, వారందరినీ ఒక వేదికపై చేర్చి తెలుగుభాషా సంస్కృతులు ఎదుర్కొంటున్న సాధక బాధకాలను చర్చించి పరిష్కారాలు కొనుగొనటం, తెలుగు భాషను ప్రముఖ ప్రపంచ భాషలతో సరితూగేలా అంతర్జాలంలో ఉపయోగించేలా అన్నిచర్యలు చేపట్టడం. తెలుగును పాలనాభాషగా,బోధనాభాషగా, ప్రసార మాధ్యమ భాషగా సమర్థంగా వినియోగించే అన్ని చర్యలు తీసుకోవడం. వేలయేళ్ల చరిత్రగల తెలుగుజాతిపై గతంలో జరిగిన పరిశోధనలు ఒకచోట చేర్చి, పరిశీలించి, ఇంకా పరిశోధించవలసిన అంశాలను గుర్తించి,పరిశోధకులను ప్రోత్సహించడం, తెలుగుజాతి ప్రాచీనతను వెలుగులోకి తేవటం.తెలుగుజాతి సాహిత్య, సాంస్కృతిక, వైజ్ఞానిక చరిత్రపై సమగ్రమైన గ్రంథాలను ప్రచురించడం, నూతన పారిభాషిక పదాలు తయారు చేయడం. తెలుగు నేలపై గల చారిత్రిక, ఆధ్యాత్మిక స్థలాలకు,పర్యాటక కేంద్రాలకు తగిన ప్రాచుర్యం కల్పించడం. తెలుగుభాషను అభ్యసించే వారికి ఆకర్షణీయమైన పాఠ్యగ్రంథాలు, బోధనోపకరణాలు, సరళమైన సులభ శైలిలో తయారుచేసి, వినియోగించేలా చర్యలు తీసుకోవడం. ప్రభుత్వ పరంగాకూడా భాషపై కొన్ని కట్టుదిట్టమైన ప్రణాళికలు వెలువరించి భాషను వాడుకపరంగా చైతన్యం కలిగించాలి. ప్రాథమిక విద్యాస్థాయినుంచి 'అక్షరజ్ఞానం కల్పించాలి.అచ్చులు, హల్లులు, గుణింతాలు రాయడం నేర్పించాలి. సరైన శబ్దఉచ్ఛారణ కోసం, పూర్వం అమరం చెప్పేవారు. ఇప్పుడు మరలా దానిని చెప్పించాలి. పెద్దబాలశిక్షను నేర్పి భాషపై గట్టి పునాది ఏర్పడేలా చూడాలి. కనీసం ఐదవ తరగతి వరకైనా తెలుగు మాధ్యమంలో తప్పనిసరిగా విద్యాబోధన ఉంచాలి. మన పురాణాలను తెలుగులో చదివించడంద్వారా భాషపై పిల్లలకు పట్టువచ్చేఅవకాశంఉంటుంది. మన సంస్కృతిని వివరిస్తూ తెలుగుభాషపై మమకారాన్నిపెంచాలి. వివిధరకాల పోటీలు తెలుగులో నిర్వహిస్తూ పిల్లలనుప్రోత్సహించాలి. ప్రభుత్వం తన పరిపాలన తెలుగు మాధ్యమంలో కొనసాగించాలి. తెలుగులో సాహిత్యాభిలాష పెంపొందించేలా సాహిత్య సమ్మేళనాలు నిర్వహించాలి. చిత్తశుద్ధితో అందరం కలిసి పోరాడినట్లయితే తెలుగుకు పునర్వైభవం తప్పక సంప్రాప్తిస్తుంది. ●

# 'దూరవిద్య పట్టాలు' వట్టివేనా?

అంకం నరేష్

సమయం కలిసొస్తుందని ఉన్నత చదువులతో మంచి ఉద్యోగాలు పదోన్నతులు పొందవచ్చని ఆశతో వేలాది మంది నిరుపేద విద్యార్థులు, ఉద్యోగ ఉపాధ్యాయులు ఎంచుకున్న దూరవిద్య విధానం ఇప్పుడు వారిని ఇరకాటంలో పడేలా చేసింది. విశ్వవిద్యాలయాలు తమ పరిధిలోని ప్రాంతాల్లోనే దూరవిద్య విధానం అమలు చేయాలని పరిధిని దాటి ఇతర ప్రాంతాల్లో, రాష్ట్రాల్లో కోర్సులు నిర్వహిస్తే అవి చెల్లవంటూ యూనివర్సిటీ గ్రాంట్‌కమిషన్ 2013లో స్పష్టంగా ప్రకటించిన అది మన రాష్ట్రంలో అమలు కాలేదు. ప్రస్తుతం 2014 తర్వాత మనరాష్ట్రంలో ఇతర విశ్వవిద్యాలయాల నుండి పట్టాలు పొందినవారు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రకటించే ఉద్యోగ నోటిఫికేషన్‌లకు దరఖాస్తు చేసుకోవడానికి అనర్హులంటూ ఉన్నత విద్యామండలి ఆదేశించడంతో రాష్ట్రంలో వేలాదిమంది విద్యార్థులు, ఉద్యోగులు ఆందోళన చెందుతున్నారు. దేశంలోని విశ్వవిద్యాలయాలని యూనివర్సిటీ గ్రాంట్ కమిషన్ (యుజిసి) ఆధీనంలో పనిచేస్తాయి.వాటి నిబంధనలు ఆదేశాలు తూచ తప్పకుండా పాటించాలి.లేనిపక్షంలో వాటి గుర్తింపు రద్దుచేసే అధికారం యూజిసికి ఉంది. యుజిసి టెరిటోరియల్ జ్యురీస్ డిక్షన్-2013 నిబంధన ప్రకారం విశ్వవిద్యాలయాలు తమ ప్రాంత, రాష్ట్ర భూభాగ పరిధిలో ఉన్నప్రాంతాల్లోనే దూరవిద్య విధానంలో కోర్సులు అందచేయాలి. ఈ నిబంధనల ప్రకారం ఇతర రాష్ట్రాల్లో స్టడీ సెంటర్లుఏర్పాటు చేయడానికి వీలు లేదు. మన రాష్ట్రంలో దాదాపుగా పది విశ్వవిద్యాలయాలకు సంబంధించి 150వరకు అధ్యయన కేంద్రాలున్నాయి. తాజాగా ఉన్నత విద్య మండలి యూజిసి నిబంధనను తెరమీదకి తెచ్చి దూరవిద్య ద్వారా పట్టాలు పొందిన వేలాదిమంది నిరుద్యోగ అభ్యర్థులకు షాకిచ్చింది.దూరవిద్య విధానంలో ఇతర రాష్ట్రాల విశ్వవిద్యాలయాల కోర్సులు చేసిన విద్యార్థుల తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ వెలువరించిన ఉద్యోగ నోటిఫికేషన్‌లకు దరఖాస్తు చేసుకోవడానికి అనర్హులంటూ డివిజనల్ అకౌంట్స్ ఆఫీసర్ ఉద్యోగం నోటిఫికేషన్ సందర్భంగాఇచ్చిన మార్గదర్శకాలలో స్పష్టంగా చెప్పినది. ఉన్నతవిద్య మండలి ఆదేశాలతో టిఎస్పీఎస్సీ ఈ విధంగా ప్రకటన చేయడంతో నిరుద్యోగ అభ్యర్థులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం ప్రకారం భారత రాజ్యాంగంలోని 371-డి అధికరణం ప్రకారం రాష్ట్ర విభజన తర్వాత రెండు రాష్ట్రాల్లో విద్యార్థులకు 01 జూన్ 2024 వరకు తెలంగాణ రాష్ట్రంలో నిర్వహించే దూరవిద్య కోర్సులు అందించే పట్టాలకు అవకాశాలను పొడిగించాలని ఆంధ్రప్రదేశ్‌లోని ఇతర విశ్వవిద్యాలయాలు వాదిస్తున్నాయి. ఏడేండ్లుగా స్టడీ సెంటర్లను మూసివేయకుండా నిర్లక్ష్యం వహించిన ఉన్నత విద్య మండలి ఈ విధంగా టిఎస్పీఎస్సీ వెలువరించే నోటిఫికేషన్ల ద్వారా ఇటువంటి నిబంధనలు తేవడం కరెక్ట్ కాదని వాదిస్తున్నాయి. అదే సమయంలో డాక్టర్ బి.ఆర్‌అంబేద్కర్ విశ్వవిద్యాలయం ఇగ్నోలకు మినహాయింపుఏంటని ప్రశ్నిస్తున్నాయి.ఆచార్య నాగార్జున, శ్రీ వెంకటేశ్వర,గీత, ద్రావిడ,బోజ్, సిక్కిం, శ్రీకృష్ణ దేవరాయుల, మణిపాల్ తదితర విశ్వవిద్యాలయాల పరిధిలో రాష్ట్రం నుండి వేలాదిమంది విద్యార్థులు,ఉద్యోగ ఉపాధ్యాయులు గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్ చేస్తున్నారు. అలా పొందిన సర్టిఫికేట్ చెల్లవని అధికారులు చెప్పడంతో నిరుద్యోగ అభ్యర్థులు తీవ్రఆందోళనకు గురవుతున్నారు.తెలంగాణ రాష్ట్రానికి చెందిన అనేక మంది2014వరకు దూరవిద్య ద్వారా చదువుకున్నారని అదే కొనసాగింపుగా తాముకూడా కోర్సులుపూర్తి చేశామని అభ్యర్థులు చెప్తున్నారు.రాష్ట్రం ఏర్పడ్డాక యుజిసి నిబంధన అమల్లోకి వచ్చిందని దానిని అధికారులు ప్రచారం చేయకుండా ఇప్పుడు ఉద్యోగం నోటిఫికేషన్లలో వీరుఅనర్హులంటూ పేర్కొనడం ఏంటని విద్యార్థులు ప్రశ్నిస్తున్నారు. విద్య ఉమ్మడి జాబితాలో అంశమని ఎంసెట్‌లోప్రవేశాలకు ఉమ్మడి రాష్ట్రవిద్యార్థులకు అవకాశం ఇస్తున్నారని కావున2024వరకైనా ఆయావర్సిటీలలో చదివిన విద్యార్థులు పట్టాలు చెల్లుబాటు అయ్యేలా చర్యలు తీసుకోవాలి. ●

# అశ్లీలతకు తావులేని సాంకేతిక పరిజ్ఞానం అవసరం



సుంకవల్లి సత్తిరాజు

అందమైన ప్రపంచంలో వింతలెన్నో, విడ్డూరాలెన్నో.ఎన్నో జీవరాశులకు నిలయం భూగోళం. అన్నింటిలో విశిష్టం మానవ ప్రపంచం.అనేక నాగరికతలతో, భాషా, సాంస్కృతిక వైవిధ్యాలతో భూగోళంపై విశిష్టమైన స్థానాన్ని సంతరించుకున్న మానవ జాతి తన మేధస్సుతో, సౌకర్యవంతమైన జీవన విధానం అలవరచుకున్నది. విజ్ఞానశాస్త్రం ఎన్నో ఆవిష్కరణలను ప్రపంచానికి అందించింది. ఎవరికీ అర్థం కాని ప్రపంచం నేడు మనగుప్పెట్లో ఇమిడిపోయేటంత చిన్నగా తయారైనది.నెలల తరబడి సంవత్సరాల తరబడి సముద్ర ప్రయాణాలు చేస్తేగాని విదేశాలకు వెళ్లలేని పరిస్థితుల నుండి గంటల్లో,రోజుల్లో విదేశాలను చుట్టేసి రాగలగడం విజ్ఞానం అందించిన అద్భుతం. సాంకేతిక పరిజ్ఞానంశరవేగంగా పరుగులుతీస్తున్నది.సాంకేతిక పరిజ్ఞానం సహాయంలో మానవ జీవితం అత్యంత సౌకర్యవంతంగామారింది. ఇదే సందర్భంలో నిర్మాణాత్మకమైన పాత్ర పోషించవలసిన సాంకేతిక రంగం విలువల క్షీణతకు దారి చూపిస్తున్నది. మంచికోసం వినియోగించవలసిన సాంకేతిక పరిజ్ఞానాన్ని చెడు ఆలోచనలకు అడ్డాగా మార్చడం అనైతికం. నేడు అనేక సాంఘిక మాధ్యమాలు అందుబాటులోకి వచ్చాయి. అపరిమితమైన స్వేచ్ఛను తెచ్చిపెట్టాయి. అయితే ఇలాంటి స్వేచ్ఛను దుర్వినియోగం చేయడం ఆందోళనకరం. కొత్తపుంతలు తొక్కుతున్న సాంకేతికత మనిషి విధించుకున్న విలువలను అనేక కట్టుబాట్లను తుంగలో తొక్కుతున్నది. మంచి కంటే చెడుకి ఆకర్షణ ఎక్కువ. నేటి యువతరం తమకు అందుబాటులో ఉన్న టెక్నాలజీని స్వార్థ ప్రయోజనాల కోసం, ఇతరులను హింసించడం కోసం, అశ్లీలత కోసం దుర్వినియోగపరచడం క్షంతవ్యంకాదు. మానవ మేధస్సు మానవాళిపై నైతిక పతనంవైపు దిగజార్చడం సబబుకాదు.సాంకేతిక విప్లవం విజ్ఞానాన్ని పెంపొందిస్తున్న మాట వాస్తవం. గతంలో మనకు ఏ చిన్నసలహా కావాలన్నా ఇతరుల మీద ఆధారపడేవారం. మన అనుమానాలను నివృత్తి చేసేవారికోసం పడేఅన్వేషణలో అష్టకష్టాలు పడేవారం. ఇప్పుడాపరిస్థితి లేదు. క్షణాల్లో మన సందేహాలను నివృత్తి చేసుకునేందుకు 'అంతర్జాలం' ఒక అద్భుతమైన మంత్రదండంలా మనముందు ప్రత్యక్షమవుతున్నది.టి.విలు, మొబైల్ ఫోన్లు, కంప్యూటర్లు సాంకేతిక రంగంలో పెనుమార్పులకు నాంది పలికాయి. సాంకేతిక విప్లవం మానవ జీవితాన్నే మార్చేసింది. సాంకేతిక సాధనాల వలన నేటి ప్రపంచమే ఒక కుగ్రామంగా



మారిపోయింది. విజ్ఞానాన్ని, వినోదాన్ని పంచుతూ సాంకేతిక విప్లవం మన జీవితాల్లో ఒక భాగమైపోయింది. అయితే సాంకేతిక పరిజ్ఞానాన్ని సరైన దారిలో నడిపించకపోతే లాభాలకంటే నష్టాలే అధికంగా ఉంటాయి. విద్యతో వివేకాన్ని పెంపొందించుకోవచ్చు. అహంకారాన్ని అలవరచుకోవచ్చు. అలాగే సాంకేతిక విద్యానైపుణ్యంతో నిర్మాణాత్మకమైన ఆలోచనలను పెంపొందించుకోవచ్చు. విధ్వంసానికి వినియోగించవచ్చు. మన ఆలోచనా విధానంలోనే సర్వం ఇమిడిఉన్నది.సద్వినియోగంతో అభివృద్ధిని పెంపొందించవచ్చు. దుర్వినియోగంతో పతనాన్ని కొనితెచ్చుకోవచ్చు. తాను చెడిందే కాకుండా ఇతరులను చెడగొట్టడానికి కూడా సాంకేతిక విద్య నేడు అందుబాటులో ఉంది. నేటి యువత సాంకేతిక పరిజ్ఞానాన్ని సక్రమంగా ఉపయోగించుకోవడం లేదు. విజ్ఞానాన్ని వినాశనానికి, వ్యక్తిగత, సామాజిక పతనానికి వినియోగించడం దారుణం. ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో సాంకేతిక పరిజ్ఞానం విరివిగా ఉపయోగపడుతున్నది. క్షణాలమీద పనులన్నీ జరిగిపోతున్నాయి. సాంకేతిక విప్లవం పరిణామాలను యువత సరైన రీతిలో వినియోగించాలి. సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి రావడంతో మానవ మేధస్సుకు పదునుతగ్గిపోయింది. ఆలోచనా విధానం మారిపోయింది. పుస్తకపఠనం తగ్గిపోయి, అంతర్జాల విన్యాసం పెరిగిపోయింది.వాట్సాప్, ఫేస్‌బుక్, ట్విట్టర్ల వాడకం పెరిగింది. మంచికోసం ఉపయోగపడవలసిన సాంఘిక మాధ్యమాలు అసభ్యతకు, అశ్లీలతకుదారితీస్తున్నాయి. అన్ని రంగాల్లోనూ ఈ సాంకేతిక విప్లవ పైశాచికత్వం కట్టలు తెంచుకుని కరాళనాట్యం చేస్తున్నది. విద్యాధికులు కూడా సాంఘిక మాధ్యమాలను దుర్వినియోగపరచడం సభ్యతకు తిలోదకాలివ్వడమే. ఇక విద్యార్థులలో మొబైల్ వాడకం విచ్చలవిడిగా పెరిగిపోయింది. అసభ్యకరమైన సన్నివేశాలను తిలకిస్తూ చిరుప్రాయంలోనే చెడుదార్లు పడుతున్నారు. కొంతమంది యువతకు పగలూ రాత్రీ అనే తేడా లేకుండా కూర్చున్నా, నిలుచున్నా,నడుస్తున్నా మొబైల్ చాటింగే తప్పమరో ధ్యాస లేదు. సెల్ఫీల మోజులో సభ్యతకు తిలోదకాలివ్వడం దారుణం. తినడం, తాగడం కూడా వాట్సాప్, ఫేస్‌బుక్ స్టేటస్లుగా పెట్టడం విడ్డూరం. మేకప్‌లతో,డాన్సులతో,అర్థనగ్నవిన్యాసాలతో చిరునవ్వులుచిందిస్తూ అందే తమస్టేటస్‌కు సింబల్‌గా భావిస్తూ స్టేటస్‌లు పెట్టడం వలన దేశానికి ఏమిప్రయోజనం? అశ్లీలత ఆనందిస్తూ, అదే జీవితమనే భ్రమలో బతుకుతూ చాలామంది విద్యార్థులు, యువతీయువకులు బద్ధకస్తులుగా, సోమరిపోతుల్లా మానసిక రోగుల్లా తయారవుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో సాంకేతిక రంగంలో వస్తున్న వికృత పోకడలపై మంచి,చెడు తారతమ్యం తెలిసేలా నేటి విద్యార్థులకు, యువతకు దశాదిశానిర్దేశనం చేయాలి. సాంకేతిక విద్య నిర్మాణాత్మకమైన కార్యక్రమాలకే గాని నైతిక విలువల విధ్వంసానికి వినియోగించరాదనే సత్యాన్ని విశదీకరించాలి. సాంకేతిక విజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకుంటూనే దీనివలన తలెత్తిన దుష్పరిణామాలకు దూరంగా ఉండాలి. సాంకేతిక రంగంలోని సవ్యమైన విధానాలను మాత్రమే అనుసరిస్తూ గ్రంథపఠనానికే నేటి యువత అత్యధిక ప్రాధాన్యత నివ్వాలి.మనిషిలో ఆలోచన రావాలి. అందుకు మంచి పుస్తకాలు చదవాలి. గ్రంథపఠానికి పూర్వవైభవం రావాలి. ●

## పోషకాహార లోపం నివారణకు
# సెప్టెంబర్ మొత్తం పోషకాహారమాసం



### వరంగల్‌జిల్లా తాండాలో అమృత్‌సరోవర్‌పై ప్రధాని ప్రశంసలు

**న్యూఢిల్లీ, ఆగస్టు 28:** దేశంలో పోషకాహార లోపం నివారించేందుకుప్రజలు కృషిచేయాలని ప్రధాని నరేంద్రమోడీ పిలుపునిచ్చారు. మన్‌కీబాత్ కార్యక్రమంలో భాగంగా ఆయన ఆదివారం రేడియోలో ప్రసంగించారు. స్వాతంత్ర్యం సిద్ధించి 75 వసంతలు పూర్తయిన సందర్భంగా నిర్వహించిన అమృత్‌మహోత్సవ్ అమృతధారలు దేశం నలుమూలలా ప్రవహించాయని పేర్కొన్నారు. పోషకాహారలోపం రూపుమాపడాన్ని సామాజిక అవగాహన ఒక్కటే కీలకంగా పనిచేస్తుందన్నారు. ప్రజలందరూ ఈ ఉద్యమంలో కలిసిరావాలన్నారు. పండుగలతోపాటు ఈసారి సెప్టెంబరు నెలను పోషకాహారంపై ప్రచారానికి అంకితం చేద్దామని, మనం సెప్టెంబరు ఒకటినుంచి 30వ తేదీవరకూ పోషన్‌మాహ్(పోషకాహారమాసం)గా పాటిద్దామని పిలుపునిచ్చారు. పోషకాహారలోపాన్ని నివారించడంలో జల్‌జీవన్ మిషన్ ఎంతో ప్రభావం చూపిస్తుందని దూరదర్శన్‌లో స్వతంత్ర సమరయోధుల త్యాగాలపై వచ్చే స్వరాజ్ సీరియల్‌ను అందరూ చూడాలని ఆయన ప్రజలను కోరారు. స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్న యోధుల కృషిని యువతరానికి తెలియజేయడానికి ఇదొక గొప్ప ప్రయత్నం అన్నారు. ఇక మన్‌కీ బాత్‌కార్యక్రమంలో వరంగల్‌జిల్లాలోని ఒక గొప్ప ప్రయత్నాన్ని మోడీ గుర్తించారు. వరంగల్‌జిల్లా మంగ్యా వాల్యా తాండాపేరుతో ఏర్పడిన కొత్తగ్రామ పంచాయితీలో ఇటీవల జరిగిన మార్పును ప్రధాని వెల్లడించారు. అటవీప్రాంతానికి సమీపంలో ఉన్న ఈ పంచాయితీ నీరు నిల్వచేసుకునేందుకు అనుకూలంగా ఉండటంతో గ్రామస్తులు అమృత్‌సరోవర్ అభియాన్‌కింద అభివృద్ధి చేసారని ఇటీవలి వర్షాలకు ఈ సరోవర్ పూర్తిగా నీటితో నిండిపోయిందని ప్రధాని హర్షం వ్యక్తంచేస్తూ గ్రామస్తుల కృషిని ప్రశంసించారు. మన్‌కీబాత్‌లో అమృత్‌సరోవర్ గురించి చెప్పగానే వివిధ జిల్లాల్లో స్థానిక పరిపాలన జతగూడిందని అన్నారు. స్వచ్ఛంద సంస్థలు తోడయ్యాయని, స్థానిక ప్రజలు భాగస్వాములుకాగా చూస్తుండగానే అమృత్‌సరోవర్ నిర్మాణం ప్రజా ఉద్యమంగా మారిందని అన్నారు. వరంగల్‌జిల్లా ఈ కొత్త తాండా ఇపుడు దేశానికి ఆదర్శంగా నిలుస్తోందన్నారు. దేశం కోసం ఏదైనా చేయాలన్న భావన ఉన్నపుడు తన కర్తవ్యాన్ని గుర్తించినపుడు రాబోయే తరాలపట్ల ఆలోచనలతో ఉంటే సామర్థ్యం కూడా తోడవుతుందని, సంకల్పం ఉదాత్తంగా పనిచేస్తుందని ప్రధాని అన్నారు. నీటిగురించి, నీటిసంరోణ ప్రాముఖ్యత గురించి వేల సంవత్సరాలక్రితమే మన సంస్కృతిలో వెల్లడించారని, ఈ జ్ఞానాన్ని తన శక్తిగా స్వీకరించినపుడే దేశ సామర్థ్యం అనేకరెట్లు పెరుగుతుందని ప్రధాని అన్నారు.

# పాకిస్థాన్ వరదల్లో 1033 మంది మృతి

## మూడు లక్షలకుపైగా ఇళ్లు ధ్వంసం



**ఇస్లామాబాద్, ఆగస్టు 28:** పాకిస్తాన్‌లో సంభవించిన భారీ వర్షాలు వరదలకు ఇప్పటివరకూ 1033 మంది మృతిచెందారు. లక్షల్లో ప్రజలు నిరాశ్రయులయ్యారు. వీరందరినీ సురక్షిత ప్రాంతాలకు తరలించి ఆహారం వసతి, తాగునీరు వైద్యసౌకర్యాలు ఏర్పాటుచేస్తున్నట్లు పాకిస్థాన్ ప్రభుత్వం ప్రకటించింది. గ్రామాలకు గ్రామాలే వరదనీటికి మునిగిపోగా పంటలన్నీ కొట్టుకుని పోయాయి. సైనికులు, స్థానిక పోలీసులు సహాయ కార్యక్రమాల్లో పాల్గొని వరదనీటిలో చిక్కుకున్న ప్రజలను సురక్షితప్రాంతాలకు తరలిస్తున్నారు. పాకిస్తాన్ జాతీయ ఉపద్రవ నిర్వహణ అథారిటీ ఈసీజన్‌లో ఇదే పెద్ద ఉపద్రవంగా వెల్లడించింది. సహజంగా జూన్‌మధ్యస్థంనుంచి ప్రారంభం అయిన వర్షాకాలం రానురాను భారీ వర్షాలు వరదలకు కారణమయిందని, ఇప్పటివరకూ 1033 మంది చనిపోయినట్లుప్రకటించింది. ఎక్కువగా ఖైబర్‌ఫక్తూన్‌క్వా, దక్షిణ సింధు ప్రావిన్స్‌ల్లోనే మరణాలు ఎక్కువ సంభవించాయి. సెనేటర్ షెర్రీ రెహమాన్ మాట్లాడుతూ పాకిస్తాన్ ఇపుడు తీవ్రస్థాయి ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కొంటున్నదని, ఈదశాబ్దంలోనే ఎన్నడూలేని ప్రకృతి వైపరీత్యాలు చవిచూసినట్లు వెల్లడించారు. వేసవి వడగాడ్పులు, అడవుల దగ్ధం, ఆకస్మిక వరదలు, హిమనీనదాల వెల్లువ, ప్రకృతి వైపరీత్యాలు వంటివి పాకిస్తాన్‌ను అతలాకుతలంచేసాయని షెర్రీ తెలిపారు. స్వాత్ నదికి వరదలతో వాయవ్య ఖైబర్‌ఫక్తూన్‌క్వా ప్రావిన్స్ మొత్తం దెబ్బతిన్నది. చార్‌సద్దా, నౌషెరా జిల్లాలు మరింతగా దెబ్బతిన్నాయని తెలిపారు. ఎక్కువశాతంప్రజలు రోడ్లపక్కన ఏర్పాటుచేసిన షెల్టర్లలోనే కొనసాగుతున్నట్లు అధికారులు తెలిపారు.

కనీసం మూడు లక్షల ఇళ్లు దెబ్బతి న్నాయని, అనేకరోడ్లు ధ్వంసం అయ్యాయని, విద్యుత్ సరఫరా నిలిచిపోయిందని దీనివల్ల మిలియన్లకొద్దీ ప్రజలకు నిత్యం కష్టాలే ఎదుర య్యాయని అన్నారు. పాకిస్తాన్ భూభాగంలో మూడోవంతు భాగం వరదనీటిలోనే ఉన్నట్లు రెహమాన్ తెలిపారు.

# అన్నిరాష్ట్రాల్లో ఎన్‌ఐఎ కేంద్రాలు

### ఫెడరల్‌క్రైమ్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీగా ఎన్‌ఐఎ: కేంద్ర హోంమంత్రి అమిత్‌షా



రాయ్‌పూర్‌లో ఎన్‌ఐఎ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న కేంద్రమంత్రి అమిత్‌షా

**రాయ్‌పూర్(ఛత్తీస్‌ఘర్), ఆగస్టు 28:** సార్వత్రిక ఎన్నికలకు ముందే అన్ని రాష్ట్రాల్లో జాతీయ దర్యాప్తుసంస్థ (ఎన్‌ఐఎ) కార్యాలయాలను ఏర్పాటుచేస్తామని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ప్రకటించారు. ఈచర్యలో ఎన్‌ఐఎను ఫెడరల్ క్రైమ్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీగా మార్చాలని ప్రభుత్వం కోరుతున్నదని అన్నారు. రాయ్‌పూర్‌లో ఎన్‌ఐఎ కార్యాలయాన్ని షా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి భూపేష్ భాగెల్, మాజీ సిఎం రమణ్‌సింగ్, కేంద్ర మంత్రి రేణుకాసింగ్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అమిత్‌షా మాట్లాడుతూ ఎన్‌ఐఎ ఇపుడు అంతర్జాతీయంగా ఒక ప్రధాన దర్యాప్తు సంస్థగా గుర్తింపు పొందిందన్నారు. ఒక చిన్న పతనం తర్వాత ఏజెన్సీ తన లక్ష్యాలన్నింటినీ సాధించగలిగిందని అన్నారు. ఉగ్రవాదం, సంబంధిత నేరాలను మోడీ ప్రభుత్వం ఉపేక్షించడంలేదని ఉగ్రవాద దర్యాప్తులోపేరుగైన సమన్వయం కోసం విదేశీయులకు చెందిన దర్యాప్తు సంస్థలతో సంబంధాలు ఏర్పరుచుకునేదిశగా ఎన్‌ఐఎ పనిచేస్తోందన్నారు. అనంతరం బిజెపి ఏర్పాటుచేసిన సెమినార్‌లో షా మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో బిజెపిని మళ్లీ గెలిపిస్తే రాష్ట్రంలో నక్సలిజం అంతమైపోతుందన్నారు. మోడీ ఎట్‌దిరేట్20 డ్రీమ్స్ మీట్ డెలివరీ అనే పుస్తకంపై జరిగిన ఈసెమినార్‌లో ఆయన ప్రసంగించారు. బంధుప్రీతితో పోరాడి మోడీ ప్రధాని అయ్యారని, ఆయన పేద కుటుంబంనుంచి వచ్చారని, అణగారిన వర్గాల సంక్షేమంపై దృష్టిపెట్టారని షా అచెప్పారు. అంతకుముందు కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన భాగెల్ ఎన్‌ఐఎ చేసిన పనిని అభినందించారు. రాష్ట్రంలతో వారసత్వంగా వచ్చిన నక్సలిజం కారణంగా చాలా మందిని పోగొట్టుకున్నామన్నారు. కానీ ఇపుడు నక్సలిజం శరవేగంగా పతనం అవుతోందని చెప్పారు.

# గుజరాత్ ప్రతిష్ఠ దెబ్బతీసేందుకు ఎన్నోకుట్రలు జరిగాయి

## భుజ్ పట్టణంలో ప్రధానిమోడీ



**అహ్మదాబాద్, ఆగస్టు 28:** గుజరాత్‌రాష్ట్రం ప్రతిష్టను దెబ్బతీసేందుకు కుట్రలుచేస్తున్నారని, తన సొంత రాష్ట్రంలో పెట్టుబడులు నిలిపివేసేందుకు వీలుగా అడ్డంకులు సృష్టిస్తున్నారని ప్రధాని నరేంద్రమోడీ ఆదివారం ఆరోపించారు. అయినా కూడా గుజరాత్ వాటన్నింటినీ అధిగమించి కొత్తప్రగతి పథంలో వెళుతోందన్నారు. ఈ ఏడాదిచివరిలో జరిగే గుజరాత్ ఎన్నికలకు ముందు భుజ్ జిల్లాలో అభివృద్ధిపనుల ప్రారంభోత్సవం, శంకుస్థాపన చేసిన అనంతరం జరిగిన ర్యాలీలో మోడీ ప్రసంగించారు. గుజరాత్ ప్రకృతి వైపరీత్యాలు ఎదుర్కొంటుండగా కుట్రలకాలం ప్రారంభం అయిందని, దేశంలోను, ప్రపంచంలోను గుజరాత్ ప్రతిష్టను దెబ్బతీసేందుకు కుట్రలుచేసారని అన్నారు. రాష్ట్రానికివచ్చే పెట్టుబడులు ఆపేందుకు పదేపదే ప్రయత్నాలుజరిగాయని కానీ రాష్ట్రం మరింతప్రగతిపథంలోముందుకువెళ్లిందన్నారు. ఇపుడు గుజరాత్ కొత్తపారిశ్రామిక విధానం రూపొందించిందని కచ్ ప్రాంతం ఈ విధానంలో అతిపెద్ద ప్రయోజనాలు పొందుతుందని అన్నారు. విపత్తునిర్వహణ చట్టాన్ని రూపొందించిన మొట్టమొదటి రాష్ట్రంగా గుజరాత్ నిలిచిందని, ఈ చట్టం స్ఫూర్తితో దేశం మొత్తానికి ఇలాంటి చట్టం రూపొందించామని, మహమ్మారి సమయంలో ఈచట్టం దేశంలోని ప్రతి రాష్ట్రానికి సహాయకారిగా నిలిచిందన్నారు. 2001 కచ్‌భూకంపం తర్వాత విధ్వంసంమధ్య తాను కచ్‌ప్రాంత పునరాభివృద్ధిపై మాట్లాడానని, దానికోసం ఎంతో కష్టపడాల్సి వచ్చిందన్నారు. భూకంపం ప్రభావంనుంచి కచ్ కోలుకోలేదని చాలామంది చెప్పారని, కానీ ఆ ప్రజలు ఆపరిస్థితిని పూర్తిగా రూపుమాపి అభివృద్ధి చేసారని అన్నారు. 2047 నాటికి భారత్ అభివృద్ధిచెందిన దేశంగా మారుతుందని ఎర్రకోట ప్రాకారంనుంచి చెపితే పరిహసించారని, ప్రకృతి వైపరీత్యాలకోసం కొన్ని తీర్మానాలుకూడా చేసామని, ఈరోజు మనం వాటిని అమలుచేసామని మోడీ పేర్కొన్నారు. 2001లో పూర్తి విధ్వంసానికి గురైన తర్వాత అపురూపమైన అభివృద్ధి నేడు కచ్ జిల్లాలో నెలకొందని, ప్రపంచంలోనే అతిపెద్ద సిమెంట్‌ప్లాంట్లు ఇక్కడ ఉన్నాయన్నారు. వెల్డింగ్ పైపుల తయారీ కచ్‌ప్రాంతం ప్రపంచంలో రెండోస్థానంలో ఉందని, ప్రపంచంలోని రెండో అతిపెద్ద టెక్స్‌టైల్‌పార్కు కచ్‌లో ఉందని, ఆసియాలోనే మొట్టమొదటిసెజ్ ఇక్కడే ఏర్పడిందన్నారు. కచ్‌కాండ్లా, ముంద్రా ఓడరేవులు భారత్ సరుకురవాణాలో 30శాతం వాటాతో ఉన్నాయని, ఈప్రాంతం మనదేశానికి 30శాతం ఉప్పును అందిస్తోందన్నారు. కచ్‌లోని సౌర, పవనశక్తిద్వారా 2500 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతోందని, కచ్‌లో అతిపెద్ద సోలార్ హైబ్రిడ్‌పార్కు ఏర్పాటు అవుతోందని మోడీ తెలిపారు. దేశంలో అమలవుతున్న గ్రీన్‌హౌస్ కార్యాచరణలో గుజరాత్ కీలకపాత్రపోషి స్తోందన్నారు. గుజరాత్‌గ్రీన్‌హౌస్ క్యాపిటల్‌ఆఫ్ వరల్డ్‌గా తన ముద్రవేసుకునేందుకు కచ్‌ప్రాంతం ఎంతో దోహదంచేస్తుందన్నారు. ఈ ప్రాంతంలోని కచ్‌బుజ్ కాలువ ఈ ప్రాంత ప్రజలకు రైతులకు ఎంతో మేలుచేస్తుందని అన్నారు. గుజరాత్‌లో పండ్ల ఉత్పత్తిలోప్రథమస్థానంలో ఉన్నందుకు కచ్‌ని అభినందించారు. పశువుల పెంపకం, పాల ఉత్పత్తిలో ప్రజలు గతంలో ఎన్నడూ లేనివిధంగా ముందుకు సాగుతున్నా రన్నారు. కచ్‌ప్రాంతంలోని భుజ్‌పట్టణంలో 2001 భూకంప బాధితుల స్మారకార్థం నిర్మించిన స్మృతి వనాన్ని కూడా మోడీ ప్రారంభించారు.

## జాతీయ పతాకానికి చైనా పాలిస్టర్ విధానం

### పొంతనలేని ప్రధానిమోడీ మాటలు చేతలు
### ఎఐసిసి మాజీ అధ్యక్షుడు రాహుల్ ధ్వజం

**న్యూఢిల్లీ, ఆగస్టు 28:** ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చెప్పేమాటలకు చేపట్టే చర్యలకు ఏమాత్రం సంబంధం ఉండదని కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు వాయనాడు ఎంపి రాహుల్‌గాంధీ ధ్వజమెత్తారు. ఖాదీపై మరోసారి రాహుల్‌ప్రధాని మాటలను గుర్తుకుతెచ్చారు. దేశం కోసం ఖాదీ అని స్వదేశీ కార్యాచరణ అమలుచేయాలని చెపుతున్న ప్రధానిమోడీ జాతీయ పతాకానికి మాత్రం చైనా పాలిస్టర్‌ను తెచ్చారని ఆరోపించారు. దీన్నిబట్టే ప్రధానిమోడీ మాటలకు,చేతలకు పొంతన ఉండదని ఆయన ధనుమాడారు. చేతితో వడికిన నూలు వస్త్రంతోను, చేనేత వస్త్రంతోనే జాతీయ పతాకాన్ని తయారుచేసే సాంప్రదాయం భారత్‌లో ఉందని, పత్తి, పాలిస్టర్, వూలు, సిల్క్ వస్త్రాలు కాకుండా, ఎలాంటి యంత్రాల సాయంతో చేయకుండా ఉండేవిధంగా చేనేత జాతీయ పతాకాన్ని మాత్రమే రూపొందించేవారని కానీ ఇపుడు ఆ సాంప్రదాయం మోడీ హయాంలో ఎక్కడైనా కనిపిస్తున్నదా అని ప్రశ్నించారు. సబర్మతి నది ఒడ్డున అహ్మదాబాద్‌లో ప్రధానిమోడీ మాట్లాడుతూ స్వదేశీ తయారీ దుస్తులు, ఖాదీ మన ఆత్మగౌరవానికి చిహ్నమని వెల్లడించారు.

# సూపర్‌టెక్ ట్విన్‌టవర్ల కేసులో 26 మందిపై సిట్ దర్యాప్తు

### ప్రస్తుతం సర్వీసులో నలుగురు మాత్రమే..!
### ఏ ఒక్కరిపైనా ఇప్పటివరకూ చర్యలు నిల్



**నోయిడా, ఆగస్టు 28:** గ్రేటర్‌నోయిడాలోని సెక్టార్ 93లో నిర్మించిన సూపర్‌టెక్ ట్విన్‌టవర్లపరంగా యాజమాన్యం అక్కడి యుపి అధికారులతో కుమ్మక్కయిందన్న ఆరోపణలపై సిట్ దర్యాప్తుచేసి నివేదిక అందించింది. పైగా మొత్తం 11 మంది నోయిడా అధికారులు నిందితులుగా తేలారు. సిట్ విచారణ నివేదికలో నోయిడా అథారిటీకి చెందిన 26 మంది అధికారులు నిర్మాణసంస్థతో కుమ్మక్కయినట్లు కూడా నివేదికలో పొందుపరిచింది. గత ఏడాది ఆగస్టులోనే సుప్రీంకోర్టు రియాల్టీ సంస్థపై భారీ ఎత్తున ఆగ్రహం వ్యక్తంచేసింది. నోయిడా అధికారులతో కుమ్మక్కయి ట్విన్‌టవర్లను నిబంధనలను అతిక్రమించి నిర్మించిందని వెల్లడించింది. ఇందుకు అధికారులపై విభిన్న దర్యాప్తుసంస్థలు విచారణలుచేసాయి. పోలీసులు ఎఫ్‌ఐఆర్‌కూడా నమోదుచేసారు. అయితే ఇప్పటివరకూ సూపర్‌టెక్‌సంస్థ యాజమాన్యం, నోయిడా అధికారులు లేదా అగ్నిమాపక సిబ్బంది ఏ ఒక్కరూ నిందితులుగా తేలినా, వారిపై చర్యలు తీసుకున్నా ఏ ఒక్కరూ జైలుకువెళ్లిన దాఖలాలులేవు. ప్రస్తుతం 11 మంది నోయిడా అధికారులు నిఘారాడార్‌లో ఉన్నారు. వీరిలో కొందరు అధికారులు కూడా ఉన్నారు. ఇప్పటివరకూ సస్పెండ్ అయినవారు ప్లానింగ్‌మేనేజర్‌ముకేష్ గోయల్, ప్లానింగ్ అసిస్టెంట్ విమలా సింగ్, యుపి రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధిసంస్థ ప్లానింగ్ అసిస్టెంట్ అనిత, యమునా అథారిటీ జనరల్‌మేనేజర్ రితు రాజ్‌లు సస్పెండ్‌కాగా మరో ఏడుగురిపై చర్యలు తీసుకున్నారు. సిపిఎ తివ్‌హువార్‌సింగ్, వియె దేవ్‌పురాజీ, సీనియర్ టౌన్‌ప్లానర్ రాజ్‌పాల్ కౌశిక్,టౌన్‌ప్లానర్ అశోక్‌కుమార్ మిశ్రా, ప్రాజెక్టు ఇంజనీర్ బాబురామ్, ఎజిఎంగ్రూప్ హౌసింగ్ విభాగం శైలేంద్ర కైరే, ఫనాన్స్ కంట్రోలర్ ఎసిసింగ్ వంటివారిపేర్లుఛార్జిషీట్‌లో ఉన్నాయి. గత ఏడాదే ఈ సంఘటనపై సిట్ నియమించి దర్యాప్తుచేయించాలని సుప్రీం ఆదేశించింది. సూపర్‌టెక్, నోయిడా అథారిటీ కుమ్మక్కయ్యారన్న అభియోగాలపై సిట్ 26 మంది అధికారులు బాధ్యులని తేల్చింది. వీరిలో ఇప్పటికే 20 మంది రిటైర్ అయ్యారు. ఇద్దరుచనిపోయారు. కేవలం నలుగురు మాత్రమే ప్రస్తుతం సర్వీసులో ఉన్నారు. ఎఫ్‌ఐఆర్‌లో ముగ్గురు మాజీ ఫైర్ చీఫ్ అధికారులు ఎఫ్‌ఐఆర్‌లో ఉన్నారు. రాజ్‌పాల్ త్యాగి, ఐఎస్ సోని,మహావీర్‌సింగ్ అయితే వీరు ఇప్పటికే రిటైర్ అయ్యారు. తర్వాత ఫైర్ సర్వీసెస్ డిఐజి ఆకాశ్ కుల్‌హరి, డైరెక్టర్ జెకెసింగ్, అనిమేష్‌కుమార్‌లు తమ శాఖాపరమైన విచారణ నివేదికను అందచేసారు.

# గోధుమపిండి, మైదా ఎగుమతులపై డిజిఎఫ్టీ నిషేధం



**న్యూఢిల్లీ, ఆగస్టు 28:** కేంద్ర ప్రభుత్వం మరోసారి అనూహ్య నిర్ణయం వెల్లడించింది. దేశ ఆహార భద్రత ధరల నియంత్రణ కోసం గోధుమపిండి మైదాపిండి హోల్‌మీల్ ఆటా, సెమోలినా ఎగుమతులను నిషేధిస్తున్నట్లు ప్రకటించింది. కొన్ని కేసుల్లో అదికూడా కేంద్ర ప్రభుత్వం అనుమతి మేరకు మాత్రమే వీటి ఎగుమతులకు అవకాశం ఉంటుందని డైరెక్టరేట్‌జనరల్ ఆఫ్ ఫారిన్‌ట్రేడ్ డిజిఎఫ్టీ వెల్లడించింది. స్వేఛ్ఛాఎగుమతులనుంచి నిషేధిత జాబితాలోకి ఈఉత్పత్తులను చేర్చామని, ఈ ఏడాదిమేనెలలోనే కేంద్రం గోధుమల ఎగుమతులను నిషేధించిందని సంస్థ తెలిపింది. తిరిగి అంతర్జాతీయంగా ఆహార ధాన్యాలకొరత కారణంగారేట్లుపెరుగుతుండటంతో మళ్లీ నిషేధం విధించేనిర్ణయం ప్రకటించింది. ఆర్థికవ్యవహారాల కేబినెట్‌కమిటీ డిజిఎఫ్టీ నిర్ణయాన్ని ఆమోదించింది. ఈ విడత గోధుమలపై కాకుండా గోధుమపిండికి మాత్రమే నిషేధాన్ని పరిమితంచేసింది. అంతర్జాతీయ మార్కెట్‌కు గోధుమల ఎగుమతిలో ఉక్రెయిన్, రష్యా రెండు పెద్దదేశాలుగా ఉన్నాయి. ఈరెండూ ఈ ఏడాదిఫిబ్రవరి చివరినుంచి యుద్ధానికి దిగడంతో గోధుమలకు కొరత ఏర్పడింది.

# రూ.10వేలకోట్ల లాటరీ గెలిచినా ముందుకురాని విజేతలు




**ఇల్లినాయిస్(అమెరికా), ఆగస్టు 28:** లాటరీ టికెట్ కొన్న తర్వాత డ్రాతీసే తేదీకోసం ఎంతో ఆతృతగా ఎదురుచూస్తుండటం మానవనైజం. అయితే అమెరికాలో కొన్న ఒక టికెట్‌కు పదివేలకోట్లకుపైగా లాటరీ తగిలితే ఇప్పటికీ ఆ డ్రావిజేత లాటరీ కంపెనీని సంప్రదించలేదు. 134కోట్ల డాలర్ల మొత్తం అంటే భారత కరెన్సీలో 10,716.18 కోట్లు ఒక వ్యక్తి గెలుచుకున్నాడం. ఒకటి రెండు కాదు ఏకంగా నెలరోజులవుతోన్నా ఎవ్వరూ ముందుకురాలేదు. దీనితో లాటరీ గెలుచుకున్నవారు త్వరగా ముందుకురావాలని కంపెనీ ప్రకటన కూడా జారీ చేసింది. అమెరికాలోని ఇల్లినాయిస్ రాష్ట్రంలో మెగా మిలియన్స్ లాటరీ నిర్వహిస్తుం టారు. జులై 29న ఏకంగా 134కోట్ల డాలర్ల విలువైన లాటరీని తీసారు. బహుమతి గెలు చుకున్న లాటరీ టికెట్ల నంబర్లను ప్రకటించారు. ఈ లాటరీ గెలుచుకున్న నంబర్ల సిరీస్ 13,36,45,57,67,14 అని ప్రకటించారు. చికాగో నగర శివార్లలోని ఓ పెట్రోలు బంక్‌లో ఈ లాటరీ టికెట్ విక్రయించారని, వెంటనే విజేతలు తమను సంప్రదించాలని లాటరీ డైరెక్టర్ హారో ల్డ్‌మేస్ ప్రకటించారు. సాధారణంగా అమెరికాలో ఏ లాటరీలో అయినా విజేతలు బహుమతిని క్లెయిమ్‌చేసుకోడానికి రెండునెలలు గడువు మాత్రమే ఉంటుంది. విజేతలు భారీ మొత్తం గెలుచుకున్న విషయం తెలిసినా కావాలనే ఆలస్యం చేస్తూ ఉండవచ్చని నిర్వాహకులుచెపుతున్నారు. భారీ మొత్తంకావడంతో తమ ప్రైవసీకి భంగం కలగడంతోపాటు భద్రత సమస్యకూడా ఉంటుందని వారి భయపడి ఉండవచ్చని లాటరీ కంపెనీ పేర్కొం టోంది. అమెరికా చరిత్రలోనే అత్యంత విలువైన లాటరీల్లో ఇది మూడోది అని లాటరీ కంపెనీ ప్రకటించింది.

# అమెరికా డ్రోన్లకు గగనతలం ఇస్తున్న పాకిస్థాన్

## అఫ్ఘాన్ రక్షణ మంత్రి యాకూబ్ ముజాహిద్



**కాబూల్, ఆగస్టు 28:** అమెరికాకు పాకిస్తాన్ గగనతలాన్ని అనుమతించడంపై ఆప్ఘనిస్తాన్ రక్షణ మంత్రి యాకూబ్ ముజాహిద్ మండిపడ్డారు. అమెరికా డ్రోన్లు తమ దేశంలో ప్రయోగించేందుకువీలుగా పాకిస్థాన్ గగనతలాన్ని ఇస్తోందని ఆయన ఆరోపించారు. ఇప్పటికీ అమెరికా ఆఫ్ఘనిస్తాన్‌పై దండయాత్ర కొనసాగిస్తున్నదనడానికి ఇదే నిదర్శనమని అన్నారు. అల్‌ఖైదా చీఫ్ అయ్‌మన్ ఆల్‌జవహరిని డ్రోన్‌దాడిద్వారా కాబూల్‌లో హతమార్చామని అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ ప్రకటించిన సందర్భాన్ని పురస్కరించుకుని అమెరికా డ్రోన్లు ఇప్పటికీ కాబుల్ గగనతలంలో కనిపిస్తున్నాయని ముజాహిద్ ఆరోపించారు. మా నిఘా సమాచారం ప్రకారం ఈ డ్రోన్లుఅనీన కూడా పాకిస్థాన్‌వైపునుంచి మాదేశంలోకి వస్తున్నాయని ముజాహిక్ మీడియాకు తెలిపారు. ఇకనుంచి అయినా పాకిస్థాన్ తమ గగన తలాన్ని అమెరికాకు అనుమతించడం మానుకోవాలని, ఆఫ్ఘనిస్తాన్‌కు వ్యతిరేకంగా జరిగే దాడులకు పాకిస్థాన్ సహకరిస్తే మూల్యం చెల్లించుకుంటుందని పేర్కొన్నారు. 2001నుంచి ఆఫ్ఘనిస్తాన్‌పై దండయాత్రచేసిన అమెరికా తాలిబన్‌ప్రభుత్వాన్ని కూల్చివేసిందని, అందుకు కారణం ఇస్లామిస్ట్ ఉగ్రవాదసంస్థ అధినేత ఇస్లామ్‌నేత ల్‌ఖైదా వ్యవస్థాపకుడు ఒసామా బిన్ లాడెన్‌ను అప్పగించేందుకు నిరాకరించడంవల్లనే దాడులుచేసిందని ఆయన పేర్కొన్నారు. ఆ తర్వాత జులైలోనే ఆల్‌జవహరిని డ్రోన్‌దాడిద్వారా హతమార్చారని అమెరికా సేనలు ఉపసంహారించుకున్నప్పటికీ ఆఫ్ఘనిస్తాన్‌పై అమెరికా నిఘానేత్రం కొనసాగుతూనే ఉందని ఆరోపించారు. అయితే ఆఫ్ఘన్ అధికారులు ఇప్పటికీ అల్‌జవహరి ఆఫ్ఘనిస్తాన్‌లో నివసించినట్లు కానీ, లేదా ఆతడు అమెరికా డ్రోన్‌దాడిలో చనిపోయినట్లుగానీ నిర్ధారించలేదు. తాలిబన్లు అధికారం చేపట్టినప్పటినుంచి పాకిస్థాన్ ఆఫ్ఘనిస్తాన్‌లమధ్య వివాదాలుపెరుగుతున్నాయి. పాకిస్థాన్ తరచూ తమపై జరుగుతున్న దాడులు పొరుగుదేశంలోని మిలిటెంట్‌గ్రూపుల పనేనని వాదిస్తోంది. దురంద్‌లైన్‌లో కంచెనవేస్తున్న పాకిస్తాన్ తమ దేశంతో సరిహద్దు 2700 కిలోమీటర్ల మేర కంచెవేసుకుంటున్నదని ముజాహిద్ స్పష్టంచేసారు. అలాగే పాకిస్థాన్ మిలిటరీ వైమానికి దాడులు జరుపుతోందని, తూర్పు ఆఫ్ఘనిస్తాన్‌లో జరిపిన దాడుల్లో డజన్లకొద్దీ పౌరులు మృతిచెందారని ఆరోపించారు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 9,436, మృతులు 157
## దేశంలో మొత్తం బాధితులు 4,44,08,132

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఆగస్టు28:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 9,436కేసులు నమోదయ్యాయి. 157మంది మరణించారు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,44,08,132కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,37,93,787మంది కోలుకోగా 86,591 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతిచెందినవారి సంఖ్య 5,27,754కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి (రికవరీ రేటు) 98.62 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 80,94,845కి చేరగా, 79,34,878 మంది వరకు కోలుకున్నారు. 1,48,224మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 67,51,095కి చేరింది. అందులో 66,71,741మంది కోలుకున్నారు. 70,791మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,48,482కి చేరింది. అందులో 40,00,331మంది కోలుకున్నారు. 40,229 మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,66,635కి చేరింది. అందులో 35,23,262మంది కోలుకున్నారు. 38,034 మంది మరణించారు.

# ప్రపంచదేశాల్లో 60.57 కోట్లకు పెరిగిన వైరస్ కేసులు

### 64.87 లక్షలకు చేరుకున్న మృతులు



**జెనీవా, ఆగస్టు 28:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు ఒక్కోరోజు తగ్గుతున్నాయి మరోరోజు పెరుగుతూ పోతున్నాయి. గడచిన 24 గంటల్లో 3.62 లక్షల మందికి కరోనాసోకింది. ప్రతి పదిలక్షల జనాభాలో 77,705 మందికి కరోనాసోకి 832.3 మంది చనిపోతున్నట్లు సర్వేలు చెపుతున్నాయి. ప్రపంచంలో ఆదివారం నాటికి మొత్తం 60.57 కోట్ల మందికి కరోనాసోకితే వారిలో 64.87 లక్షల మంది చనిపోయారు. మరో 43,585 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 58.08 కోట్లమందివరకూ ఉంటే మరో 1.83 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 22.09 కోట్లమందికి కరోనాసోకి వారిలో 19 లక్షలమంది చనిపోయారు. మరో 9335 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 21.44 కోట్లకుపైగా నమోదుకాగా మరో 46.76 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.40 కోట్లమందికి కరోనాసోకి 15.21 లక్షల మంది చనిపోయారు. మరో 9506 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 10.74 కోట్లకుపైగా నమోదుకాగా మరో 49.74 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాడుతున్నారు.

ఆసియా దేశాల్లో మొత్తం 18.25 కోట్లకుపైగా కరోనాకేసులు వెలుగులోకిరాగా 14.64 లక్షల మంది చనిపోయారు. మరో 13,018 మంది పరిస్థితి విషమించింది. రికవరీలు 17.37 కోట్లకుపైగా నమోదుకాగా మరో 73.20 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరా టంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.35 కోట్లమందికి కరోనాసోకి వారిలో 13.24 లక్షలమంది చనిపోయారు. మరో 10,539 మంది పరిస్థితి ఆందోళనగాఉంది. రికవరీలు 6.14కోట్లకు పైగా నమోదుకాగా మరో 7.24 లక్షలమంది ఇప్ప టికీ మృత్యువుతోపోరాడుతున్నారు.

ఆఫ్రికా దేశాల్లో మొత్తం కరోనా బాధితులు 1.26 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 2.57 లక్షల మంది చనిపో యారు. రికవరీలు 1.19 కోట్లకుపైగా నమోదయ్యాయి. మరో 4.09 లక్షల మంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఇక 19 ద్వీప కల్పదేశాల్లో కరోనా కేసులు మొత్తం 1.21 కోట్లకుపైగా నమోదు కాగా వారిలో 19,234 మంది చనిపోయారు. రికవరీలు 1.18 కోట్ల కుపైగా నమోదయ్యాయి. మరో 2,34,337 మం ది ఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తున్నట్లు ప్రపంచ ఆరోగ్యసంస్థకు నివేదికలందాయి.

# నమ్మిన సిద్ధాంతం కోసమే పోరాటం



రైతుల అభినందన సభలో మాట్లాడుతున్న వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి

## ఖాన్‌చెరువు కొత్త కాలువ నిర్మాణానికి రూ.18.66 కోట్లు మంజూరు

## రైతుల కృతజ్ఞత సభలో మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి

**వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 28, ప్రభాతవార్త:** తెలంగాణ కోసం యేళ్ల తరబడి చేసిన సుదీర్ఘ పోరాటంలో ఈ ప్రాంత ప్రజల వలసలు, రైతుల గోసలు నేరుగా చూసి చలించిపోయాం. నాటి పోరాటంలో సాగునీరే లక్ష్యంగా కృషిచేసి నమ్మిన సిద్ధాంతం కోసం పోరాటం చేసి రాష్ట్రాన్ని సాధించు కున్నామని వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి పేర్కొ న్నారు. వనపర్తి నియోజకవర్గ పరిధిలోని ఖాన్‌చెరువు కొత్తకాలువ నిర్మాణానికి ప్రభుత్వం రూ.18.66 కోట్లు మంజూరు చేసిన నేపథ్యంలో ఆదివారం కిష్టగిరి దగ్గర రైతులు కృత జ్ఞత అభినందన సభను ఏర్పాటు చేశారు.

ఈ కార్యక్రమానికి మంత్రి నిరంజన్‌రెడ్డి హాజరై రైతులను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రజల జీవితాల్లో మార్పు కోసమే నిరంతరం పని చేస్తున్నామని గత పాలకులు మోరీ కాలువలు, కమ్యూనిటీ హాళ్లు నిర్మించి ఇదే అభివృద్ధి అంటూ ప్రజలను మభ్య పెట్టారని ఆయన పేర్కొన్నారు. నియోజకవర్గంలో రూ.25 కోట్లతో చెక్ డ్యాంలు నిర్మాణం చేయడం జరిగిందని ప్రతి ఊరికి పట్టుబట్టి సాగు నీరు తెచ్చి సస్యశ్యామలం చేయడం జరిగిందని రాష్ట్రంలో అత్యధికంగా భూగర్భజలాలు పెరిగిన ప్రాంతంగా వనపర్తి చరిత్రలో నిలిచిందని దశాబ్దాల కాలంగా అదృశ్యమైన పిట్టలు, పక్షులు, జీవరాశులు సాగు నీటి రాకతో తిరిగి కనిపిస్తున్నాయని అభివృద్ధి విషయంలో ఎలాంటి వివక్ష లేకుండా పని చేస్తున్నానని అందరు బాగుండాలి..అందులో మనం ఉండాలి అన్నదే తన ఆలోచన అని ఆయన పేర్కొన్నారు. నియోజకవర్గంలో 216 ఆవాసాలు ఉండగా దాదాపు అన్ని గ్రామాలకు సాగు నీరు ఇవ్వడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. దత్తాయిపల్లి నిండి ఖాన్ చెరువు వరకు కాల్వను తెచ్చేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకువెళ్లి ఇరిగేషన్ శాఖలను ఒప్పించడం జరిగిందన్నారు.

ఖాన్ చెరువు కాల్వను తవ్వే విషయంలో రైతులందరు సహకరించాలని వచ్చే యాసంగి నాటికి సవాయిగూడెం, కిష్టగిరి, పెద్దగూడెం, దత్తాయిపల్లి, దవాజిపల్లి, గ్రామాల పరిధిలోని 5 వేల ఎకరాలకు సాగు నీరు అందించడమే లక్ష్యం అని అన్నారు. ఇవి పూర్తి అయితే ఒక అంజనగిరి గ్రామమే సాగు నీరు అందని గ్రామంగా ఉంటుందని ఎత్తిపోతల ఏర్పాటు చేసి వచ్చే వానాకాలం నాటికి అంజనగిరికి సాగు నీరు అందించేందుకు ప్రయత్నిస్తానని ఆయన పేర్కొన్నారు.

ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో 6 చెక్ డ్యాం లను తీసుకువచ్చి కేవలం 45 రోజుల్లోనే నిర్మించారని మంత్రి రైతులకు తెలిపారు. పనిచేసే నాయకులను ప్రజలు గుండెలో దాచుకుంటారని సమయం వచ్చినప్పుడు వారి అభిమా నాన్ని చూపిస్తారని మంత్రి తెలిపారు. నాయకుడు బతికి ఉన్నప్పుడే కాకుండా చనిపో యాక కూడా జీవించేలా అభివృద్ధి చేయాలని ఆయన పేర్కొన్నారు. తిరుమలాయ గుట్ట అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని ఆలయ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తామన్నారు.



మాట్లాడుతున్న బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్

## బిజెపి అధికారంలోకి రావడం ఖాయం

### పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్

**హైదరాబాద్ (వివేకానందనగర్‌కాలనీ), ఆగస్టు 28, ప్రభాతవార్త:** రాబోయే రోజుల్లో బిజెపి అధికారంలోకి రావడం ఖాయమని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం కూకట్‌పల్లి ఎన్‌కెఎన్‌ఆర్ గార్డెన్‌లో తెలంగాణ బిజెపి అధ్యక్షులు బండి సంజయ్ సమక్షంలో కూకట్‌పల్లి బిజెపి అసెంబ్లీ ఇన్‌చార్జ్ మాధవరం కాంతారావు ఆధ్వర్యంలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు భారతీయ జనతా పార్టీలో పెద్ద ఎత్తున చేరారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ కూకట్‌పల్లి, శేరిలింగంపల్లి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి యువతీ, యువకులు పెద్దఎత్తున చేరడం చాలా సంతోషంగా ఉందన్నారు. సీఎం కెసిఆర్ ఎన్నికల ముందు ఒక మాట ఎన్నికల తరువాత ఒకమాట చెప్తూ నిరుద్యోగులను మోసం చేస్తున్నారని అన్నారు. టిఆర్ఎస్ పార్టీ గద్దె దించేందుకు యువకులు చాలా కసిగా ఉన్నారని తెలిపారు. రాబోయే రోజుల్లో బిజెపి పార్టీ అధికారం చేపడుతుందని తెలిపారు. తెలంగాణాలో కుటుంబ పాలనలు ఇక కొనసాగవని టిఆర్ఎస్ నేతల బెదిరింపులకు భయపడేదిలేదని అన్నారు. వచ్చే ఎన్నికల్లో యువతి యువకులు టిఆర్ఎస్‌ను ఓడించేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి ఇన్‌చార్జ్ మాధవరం కాంతారావు, మల్కాజగిరి మేడ్చల్ జిల్లా అధ్యక్షులు హరీష్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సూర్యారావు, సామ రంగారెడ్డి, మురలీధర్‌రావు, వినోద్, వేణుయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎనిమిదేళ్లలో రాష్ట్రానికి పిఎం మోడీ ఇచ్చింది గుండు సున్నా

### ట్విట్టర్‌లో మంత్రి కెటిఆర్



**హైదరాబాద్, ఆగస్టు 28, ప్రభాతవార్త:** గడిచిన ఎనిమిది సంవత్సరాలలో కేంద్ర ఎన్ని మెడికల్ కళాశాలలను మంజూరు చేసిందో ప్రధానమంత్రి నరేంద్రమోడీ సమాధానం చెప్పాలంటూ మంత్రి కెటిఆర్ ప్రశ్నించారు. గడిచిన 67 సంవత్సరాల కాలంలో ఐదు ప్రభుత్వ వైద్య కళాశాలలు మా త్రమే తెలంగాణాలో ఏర్పాటు అయ్యాయన్నారు. వైద్య విద్యలో ముఖ్య మంత్రి కెసిఆర్ గొప్ప చరిత్ర లిఖించారన్నారు. అధికారంలోకి వచ్చిన ఎని మిది సంవత్సరాలలో 16 మెడికల్ కళాశాలలను మంజూరు చేసినట్లు వెల్ల డించారు. రాష్ట్రంలో ప్రతి జిల్లాకు ఒక ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రకారం ప్రభుత్వం మరో 13 కళాశాలలను ఏర్పాటు చేయనున్నట్లు కెటిఆర్ గుర్తు చేశారు. ఇప్పటికే సంగారెడ్డిలో వైద్య కళాశాల నిర్మాణం దాదాపుగా పూర్తి కావొచ్చిందన్నారు. అదేవిధంగా మహబూబ్‌నగర్‌లో కూడా వైద్య కళాశాల నిర్మాణం కూడా దాదాపు చివరి దశకు చేరిందన్నారు. ఇక వనపర్తి, రామ గుండం, జగిత్యాల వైద్య కళాశాలలు సైతం దాదాపు పూర్తయినట్లు వెల్లడిం చారు. నాగర్‌కర్నూల్ మెడికల్ కళాశాల నిర్మాణం పూర్తయిం దన్నారు. సూర్యాపేట, మహబూబ్‌నగర్, సిద్దిపేట, నల్గొండ వైద్య కళాశాలలు పనిచేయడం ప్రారంభం అయ్యా యని, త్వరలో కొత్తగూడెం వైద్య కళాశాల ప్రారంభోత్సవం చేసుకోబోతున్నట్లు మంత్రి కెటిఆర్ వెల్లడించారు. ఈ మేరకు సున్నా ఫొటోతోపాటు కళాశాలల ఫొటోలను ట్వీట్ చేశారు.

# త్వరలోనే మెడికల్ టూరిజం పాలసీ

**హైదరాబాద్ (చిక్కడపల్లి), ఆగస్టు 28, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం త్వరలోనే మెడికల్ టూరిజం పాలసీని ప్రవేశపెట్టబోతున్నట్లు కేంద్ర పర్యాటక, సాంస్కృతి, ఈశాన్య రాష్ట్రాల వ్యవహారాల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి అన్నారు. ఇదే విషయంలో రాబోయే బడ్జెట్ సమావేశాల్లో ఇందుకు సంబంధించిన బిల్లులను లోకసభలో ప్రవేశపెట్టడం జరుగుతుందని అన్నారు. ఆదివారం ఆర్టీసి క్రాస్‌రోడ్స్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఆసుపత్రిని బండారు దత్తా త్రేయ, కిషన్‌రెడ్డి, మంత్రులు మహమూద్ ఆలీ, హరీశ్‌రావు ప్రారం భించారు. కిషన్‌రెడ్డి మాట్లాడుతూ ఈ పాలసీ ద్వారా కేంద్రం రోగులకు వైద్య సేవలు అందించే ధరల విషయంలో పారదర్శకతలో ఎలాంటి పొరపాటు జరగకుండా విదేశీ రోగులకు ఉత్తమ వైద్య సేవలు అందించే దిశగా చర్యలు శ్రీకారం తీసు కునే అవకాశం ఏర్పడుతుందని అన్నారు.

**వచ్చే బడ్జెట్ సమావేశాల్లో బిల్లు ప్రవేశపెడతాం: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి**

**ఆయుష్మాన్ భారత్ పేదలకు సంజీవని: హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ**

ఆరోగ్యం విషయంలో కేంద్ర ప్రభు త్వం అనేక ప్రోత్సాహకాలను అందిస్తోందని అన్నారు. హైదరాబాద్ నగరం అంతర్జాతీయ మెడికల్ హబ్‌గా కేంద్రం సహకారంతో తీర్చదిద్దడం జరిగిందని అన్నారు. ప్రపంచంలో ఇతర దేశాల నుంచి మన దేశానికి వచ్చే వారికి హెల్త్ టూరిజం ఎంతో మేలు చేస్తుందని, ఉత్తమ వైద్యసేవల ద్వారా ఆరోగ్యంగా తమ దేశాలకు తిరిగివెళ్లేలా పాలసీ ఉంటుందని అన్నారు. ఈ విధంగా హెల్త్‌టూరిజంను బలోపేతం చేయడం ద్వారా ప్రపంచ దేశాల సరసన భారత్ కూడా చేరే అవకాశం ఉంటుందని అన్నారు. ఈ టూరిజం హెల్త్‌పాలసీని ఇండియన్ టూరిజం డెలవప్‌మెంట్ కార్పొరేషన్ (ఐటిడిసి) అనుసంధానం ద్వారా ముందుకు తీసుకెళ్లడం జరుగుతుందని, అన్ని వ్యాధులకు తోడుగా ఎయిడ్స్ వ్యాధిని కూడా ఈ పాలసీలో పొందు పరిచేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుం టుందని అన్నారు. హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పేద ప్రజలకు ఆరోగ్య సంజీవిని 'ఆయుష్మాన్ భారత్' అని అన్నారు. ఇది ఆ వర్గాలకు ఎంతో మేలు చేస్తోందని, కార్పొరేట్ ఆసుపత్రులో సరైన వైద్య సేవలు అందనివారికి ఈ పథకం ద్వారా వారికి అన్నివిధాలుగా సదుపాయాలను ఆరోగ్యపరంగా ఆయా ఆసుపత్రుల్లో కల్పించే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హోం శాఖ మంత్రి మహ మూద్ ఆలీ, రాష్ట్రవైద్య ఆరోగ్య శాఖ మంత్రి టి.హరీశ్‌రావు, శాసనసభ ఉపసభాపతి టి.పద్మా రావుగౌడ్, ముషీరాబాద్, తెలం గాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె.సురేందర్, అంబర్‌పేట ఎమ్మెల్యేలు ముఠాగోపాల్, కాలేరు వెంకటేశ్, మాజీ ఎమ్మెల్సీ ఎన్.రామచంద్రరావు, గాంధీనగర్ కార్పొరేటర్ ఎ.పావనీ వినయ్‌కుమార్, శ్రీకర్ హాస్పిటల్ అధినేత డాక్టర్ అఖిల్ దాడి, రమా సరస్వతి, ఉపాధ్యక్షుడు నిఖిల తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నేడు ఎన్ఎంఎంఎస్ పరీక్షపై లైవ్ ప్రోగ్రామ్

### టి-శాట్ సిఇఒ శైలేష్‌రెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 28, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాల్లో చదివే విద్యా ర్థులకు నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్(ఎన్ఎంఎంఎస్) పరీక్షపై టీ-శాట్ నెట్‌వర్క్ ప్రత్యేక లైవ్ కార్యక్రమాన్ని అందిస్తోందని సీఈవో శైలేష్ రెడ్డి తెలిపారు. నేడు (సోమవారం) ఉదయం 11 గంటల నుంచి 12 గంటల వరకు ఎన్ఎంఎంఎస్ పోటీ పరీక్షపై ప్రత్యేక ప్రత్యక్ష కార్యక్రమాన్ని ప్రసారం చేస్తున్నట్టు శైలేష్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్‌సీఈఆర్‌టీ అందించే ఈ ఉపకార వేతనాలు తెలంగాణలోని ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులు అర్హులని సీఈవో తెలిపారు. 2022 విద్యా సంవత్సరానికి నవంబర్‌లో జరిగే పరీక్షకు అర్హత కలిగిన విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ విద్యార్థులను సిద్ధం చేసేందుకు టీ-శాట్ నెట్‌వర్క్ ప్రత్యేక ప్రత్యక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తోందన్నారు. టీ-శాట్ అధ్వర్యంలో జరిగే స్పెషల్ లైవ్ కార్యక్రమంలో తెలంగాణ విద్యాశాఖ పరిధిలోని ఎస్‌సీఈఆర్‌టీ, సైట్(ఎస్ఐటీఈ) భాగస్వాములు అవుతున్నాయని తెలిపారు. లైవ్ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొని ఎన్ఎంఎంఎస్ పోటీ పరీక్షకు సంబంధించిన పరీక్ష విధానం, మెరిట్ సాధించే అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తామని శైలేష్ రెడ్డి తెలిపారు. పోటీ పరీక్షలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రతి నెలా రూ. 1000 చొప్పున నాలుగు సంవత్సరాల పాటు రూ. 48,000 ఎస్‌సీఈఆర్‌టీ అందించ నుందని తెలిపారు. టీ-శాట్ అందించే లైవ్ కార్యక్రమాన్ని వీక్షించి ఫోన్ ద్వారా విద్యార్థులు, వారి తల్లిదండ్రులు అనుమానాలను నివృత్తి చేసుకోవాలని సూచించారు. గత ఏడాది 2,921 మంది తెలంగాణ ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల విద్యార్థులకు అవకాశం కల్పించినా విద్యార్థులు పూర్తిస్థాయిలో వినియోగించుకోలేకపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. లైవ్ కార్యక్రమాన్ని సోమవారం సాయంత్రం 5 గంటల నుంచి 6 గంటల వరకు నిపుణ ఛానల్‌లో పునఃప్రసారం అవుతుందని చెప్పారు. లైవ్‌లో పాల్గొనేలా విద్యార్థులు, తల్లి దండ్రులు 040-23540726 టోల్‌ఫ్రీ నంబర్ 1800 425 4039 ఫోన్లకు కాల్ చేయాలని టీ-శాట్ సీఈవో శైలేష్ రెడ్డి తెలిపారు. టీ-శాట్ సోషల్ మీడియాలోనూ లైవ్ కార్యక్రమాన్ని వీక్షించవచ్చని ఆయన గుర్తు చేశారు.

### పిల్లి అరుపులకు చికాకుపడిన బాలుడు..

## పక్క గదిలోని యువకుడ్ని తగలబెట్టేశాడు!

### నిందితుడుసహా మరో యువకుడి అరెస్టు

**హైదరాబాద్, ఆగస్టు 28, ప్రభాతవార్త:** పిల్లి విషయంలో మొదలైన వివాదం ఏకంగా ఓ యువకుడి ప్రాణాలు తీసింది. పిల్లి అరుపులకు చికాకుపడి పక్కగదిలో ఉండే యువ కుడిపై కిరోసిన్‌పోసి తగలబెట్టేశారు. దాన్ని ఆత్మహత్యగా చిత్రీకరించారు. మొదట అను మానాస్పద మృతిగా కేసు నమోదు చేసుకున్న పోలీసుల విచారణలో విస్తుపోయే నిజాలు వెలుగుచూశాయి. ఈ ఘటన హైదరాబాద్‌లోని బంజారాహిల్స్‌లో జరిగింది. బంజారా హిల్స్ రోడ్ నెంబర్-10లోని మిథిలానగర్‌లో నివసించే వ్యాపారి మీనన్ ఇంట్లో రంగా రెడ్డి జిల్లా పాలమాకులకు చెందిన బాలుడు (17) వంట పనుల్లో సాయంగా, రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలం మల్లాపూర్‌కు చెందిన హరీశ్వర్‌రెడ్డి అలియాస్ చింటు (20) డ్రైవర్‌గా పనిచేస్తున్నారు. యజమాని ఇంట్లోనే మొదటి అంతస్తులో ఓ గదిలో వీళ్లిద్దరూ ఉంటున్నారు. దాని పక్కనే ఉన్న మరో గదిని అసోంలోని శివసాగర్‌కు చెందిన ఎజాజ్ హుస్సేన్ (20), ట్రాన్‌స్టిల్లింగ్ (20)కి అద్దెకిచ్చారు. వీరద్దరూ బసవ తారకం కేన్సర్ ఆసుపత్రిలో కాపలాదారులుగా పనిచేస్తున్నారు. ఈ నెల 20న రాత్రి ఇద్దరూ ఇంటికి వెళ్తుండగా ట్రాన్‌స్టిల్లింగ్‌కు పిల్లి పిల్ల కనిపించగా దాన్ని గదికి తీసుకెళ్లాడు. అది అరు స్తుండటంతో పక్కగదిలో ఉండే బాలుడు ఏమిటి ఈ గోల అని గొడవకు దిగాడు. 25వ తేదీరాత్రి ఇదే విషయంలో ఎజాజ్, ఆ బాలుడు మళ్లీ గొడవపడ్డారు. అంతటితో ఆగక ఎజాజ్ మీద ఆ బాలుడు కిరోసిన్‌పోసి నిప్పటించాడు. గమనించిన హరీశ్వర్‌రెడ్డి, స్టిల్లింగ్ వెంటనే మంటలు ఆర్పారు. విద్యుదాఘాతం జరిగిందని చెప్పాలని, లేదంటే చంపేస్తానంటూ స్టిల్లింగ్‌ను బెదిరించడంతో భయపడ్డాడు. విద్యు దాఘాతం జరిగిందని ఇంటి యజమానికి చెప్పి కారు తీసుకున్నారు. ముగ్గురు కలిసి క్షతగాత్రుణ్ని కారులో ఉస్మా నియా ఆసుపత్రికి తీసుకెళ్లగా పరిస్థితి విషమించి గురువారంరాత్రి అతను మృతి చెందా డు. శుక్రవారం అనుమాదాస్పద మృతిగా కేసు నమోదు చేశారు. ముగ్గురిని వేర్వేరుగా విచారింగా అసలు విషయం తెలిసింది. దీంతో బాలుడితోపాటు హరీశ్వర్‌రెడ్డిని అరెస్ట్ చేశారు.

# 'కాళేశ్వరం' సందర్శనకు బిజెపి బృందానికి అనుమతి ఇవ్వండి

● ప్రభుత్వ ప్రధానకార్యదర్శి సోమేశ్‌కుమార్‌కు బండి సంజయ్ లేఖ

**హైదరాబాద్, ఆగస్టు 28, ప్రభాతవార్త:** కాళేశ్వరం ప్రాజెక్టును సందర్శించేందుకు బిజెపి బృందానికి అనుమతి ఇవ్వాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేష్‌కుమార్‌ను కోరారు. ఈమేరకు బండి సంజయ్ లేఖ రాసారు. కాళేశ్వరం ప్రాజెక్టు సందర్శనలో బిజెపి పార్టీకి చెందిన ఎంపిలు, ఎమ్మెల్యేలు, మాజీ ప్రజాప్రతినిధులు, ఇరిగేషన్ నిపుణులు మొత్తం 30 మంది ముఖ్యమైన బిజెపి నాయకులు ఉంటారన్నారు.

కాళేశ్వరం ప్రాజెక్టును సెప్టెంబరు మొదటి వారంలో బిజెపి బృందం సందర్శిస్తుందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో వరదలలో మునకపై అనుమా నాలను నివృత్తి చేసుకోవాల నుకుంటున్నా మన్నారు. భారీ వరదలతో కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టులో మోటార్లకు ఏర్పడిన నష్టాన్ని పరిశీలించడానికి బిజెపి బృందం పర్యటన లక్ష్యం అన్నారు. 1998 వరదలతో శ్రీశైలం టెర్బైన్స్ దెబ్బతిన్నప్పుడు ప్రతిపక్షాలు ప్రాజెక్టును సందర్శిం చాయన్నారు. 2004-2009లో జరిగిన జలయజ్ఞం పనులపై వచ్చిన విమర్శలకు ప్రతిపక్షాలను అప్పటి ప్రభుత్వం ఆహ్వానించి అనుమానాలను నివృత్తి చేసిందన్నారు. ప్రభుత్వంవైపు నుంచి కూడా ఇరిగేషన్ అధికారులను పంపి మా సందేహాలను నివృత్తి చేయాలన్నారు. సమాచారం తెలుసుకోవా లనుకుంటామన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంపై మాకున్న

# కాంగ్రెస్‌లో అంతా నిశ్శబ్దం

### ఆవేశాలతో ఢిల్లీకి.. సైలెంట్‌గా తిరిగొస్తున్నారు

**హైదరాబాద్, ఆగస్టు 28, ప్రభాతవార్త:** రాష్ట్ర కాంగ్రెస్ నేతలకు ఏమైంది? ఎవరు ఏం మాట్లాడటం లేదు...పార్టీలో ఉన్నామా? అంటే ఉన్నామన్నట్లుగా వ్యవహరిస్తున్నారన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. ఒకవైపు మునుగోడు ఉప ఎన్నిక, పార్టీ బలోపేతం తదితర అంశాలపై ఎవరు కూడా స్పందించడం లేదు. పార్టీలో ఒకరిద్దరు నాయకులు, కీలక నేతలు మినహాయిస్తే ఎవరు కూడా నోరు మెదపడం లేదు. మరోవైపు ఎప్పుడు హల్‌చల్ చేసే జగ్గారెడ్డి ఏమయ్యారు? ఎందుకు మాట్లాడటం లేదన్న ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి. గతంలో ఏ కార్యక్రమం నిర్వహించినా జగ్గారెడ్డి కనిపించే వారు. కానీ గత కొంత కాలంగా జగ్గారెడ్డి కనిపించడం లేదు. అసలు గాంధీభవన్ మెట్లు సైతం ఎక్కడ లేదు. మరోవైపు నియోజకవర్గంలో కూడా రోజూ పర్యటనలు చేస్తూ కనిపించే వారు. కానీ ఇప్పుడు చాలా తక్కువగా కనిపిస్తున్నారు. అసలు జగ్గారెడ్డికి ఏమైంది? ఎందుకు గప్‌చుప్‌గా ఉన్నారు? అన్న అనుమానాలు ప్రజలు, పార్టీ వర్గాల్లో రేకెత్తుతున్నాయి.

మరోవైపు సీనియర్‌లు పరిస్థితి దారుణంగా మారింది. రాష్ట్రంలో ఆగ్రహం వ్యక్తం చేయడంతో పాటు ఆవేశంతో ఢిల్లీకి వెళ్తున్నారు. అక్కడి వెళ్లి వచ్చిన నేతలు సైలెంట్‌గా ఉంటున్నారు. ఎలాంటి వ్యాఖ్యలు చేయడం లేదు. అసలు ఢిల్లీలో ఏం జరుగుతుందిని పార్టీలో నేతల గుసగుసలు వినిపిస్తున్నాయి. ఢిల్లీకి వచ్చే నేతలపై అగ్రనాయకత్వం ప్రశ్నల వర్షం కురిపించడంతో పాటు వారు వేసే ప్రశ్నలకు, తిరిగి అవే ప్రశ్నలు వేస్తుండడంతో ఏ మాట్లాడో తెలియక వచ్చేస్తున్నారు. ఆవేశంతో వెళ్లిన నేతలు రాష్ట్రానికి వచ్చి సైలెంట్ అయిపోతున్నారు.

## ప్రశాంతంగా ముగిసిన జెఇఇ అడ్వాన్స్‌డ్

### 3న ప్రాథమిక కీ విడుదల

**హైదరాబాద్, ఆగస్టు 28, ప్రభాతవార్త:** దేశంలోని ఐఐటీల్లో ఇంజనీరింగ్ సీట్ల కోసం నిర్వహించే జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామ్(జెఇఇ) అడ్వాన్స్‌డ్-2022 పరీక్ష ఆదివారం దేశవ్యాప్తంగా నిర్వహించారు. జెఇఇ అడ్వాన్స్‌డ్-2022 పరీక్షలో గణితం కఠినంగానూ.. ఫిజిక్స్, కెమిస్ట్రీ సాధారణంగా ఉన్నట్టు పరీక్షకు హాజరైన విద్యార్థులు, జెఇఇ నిపుణులు తెలిపారు. జెఇఇ అడ్వాన్స్‌డ్ పరీక్షను ఐఐటీ బాంబే నిర్వహించిన సంగతి తెలిసిందే. పరీక్షకు సంబంధించి ప్రాథమిక కీని సెప్టెంబర్ 3న విడుదల చేయను న్నారు. సెప్టెంబర్ 4 వరకు అభ్యంతరాలను స్వీకరిస్తారు. సెప్టెంబర్ 11న ఫైనల్ కీతోపాటు ఫలితాలను విడుదల చేయనున్నారు. ఐఐటీల్లో సీట్ల కేటాయింపు కోసం నిర్వహించే జాయింట్ సీట్ అలకేషన్(జోసా) ప్రాసెస్‌ను సెప్టెంబర్ 12 నుంచి ప్రారంభించనున్నారు.

## లిక్కర్ స్కాం, ఫీనిక్స్ దాడుల నుంచి దృష్టి మరల్చేందుకు కుట్ర

### పిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్‌రెడ్డి



**హైదరాబాద్, ఆగస్టు 28, ప్రభాతవార్త:** మునుగోడు ఉప ఎన్నికలలో బిజెపిని గెలిపి చేందుకు నగరంలో జరుగుతున్న అల్లర్లు కారణం అని పిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్ రెడ్డి ధ్వజమెత్తారు. ఆదివారం నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడారు. గత వారం రోజులుగా హైదరాబాద్‌లో జరుగుతున్న పరిణామాలను కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకిస్తుందన్నారు. బిజెపిని గెలిపించేందుకు ఎందుకు ఇంత తాపత్రయ పడుతున్నారో అర్ధం కావడం లేదన్నారు. మంత్రి కెటిఆర్ మునావర్ షోకు శాంతిభద్రతలకు విఘాతం జరుగుతుందన్నప్పుడు అవకాశం ఇవ్వడం దురదృష్టకరం అన్నారు. మేము మునావర్ షోకు వ్యతిరేకం కాదన్నారు. లిక్కర్ స్కాం, ఫినిక్స్ దాడుల నుంచి దృష్టి మరల్చేందుకు కుట్ర జరుగుతుందన్నారు. ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ ఎకనామిక్స్ ప్రొజెక్షన్ ప్రకారం జిడిపి వేగంగా పెరుగుతున్న దాంట్లో రెండవ స్థానంలో హైదరాబాద్ ఉందన్నారు. ప్రజల దృష్టి మరల్చి బిజెపిని గెలిపించేందుకు కుట్ర అన్నారు. రాజాసింగ్ ముందే అడ్డుకుంటానని ప్రకటించనందున ముందే చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు. కానీ అలా తీసుకో లేదన్నారు. రాజకీయ ఒత్తిడికి తలొగ్గకుండా నగరంలో ప్రశాంత వాతావరణం కల్పించేం దుకు చర్యలు తీసుకోవాలని సిపి డిజిపిలను కోరుతున్నానన్నారు.



చిరుత దాడిలో చనిపోయిన లేగదూడ

## లేగదూడపై చిరుత దాడి

### భయం గుప్పిట్లో చంద్రాయిన్‌పల్లి, కలకొండ ప్రజలు

**మాడ్గుల, ఆగస్టు 28, ప్రభాతవార్త:** మాడ్గుల మండలంలో చిరుత మారోమారు కలకలం సృష్టించింది. శనివారంరాత్రి మండలంలో చంద్రాయిన్‌పల్లి గ్రామానికి చెందిన దానాల నర్సిరెడ్డి పశువుల దొడ్డిలో ఉన్న లేగదూడపై దాడిచేసి చంపిన సంఘటణ చోటు చేసుకుంది. దీంతో స్థానికులు తీవ్రభయాందోళన చెందుతున్నారు. గతంలోనూ మండలంలో పలుమారు చిరుత మేకలపై, లేగదూడలపై దాడులు చేసిన సంఘటనలు ఉన్నాయి. మండలంలోని నాగిళ్ల, అప్పారెడ్డిపల్లి, దొడ్లపహాడ్, మాడ్గుల గ్రామాలలో గతంలో మూగ జీవలపై చిరుత దాడి చేసింది. శనివారంరాత్రి దాడి చేసింది చిరుత అనావాలు కాకుండ హైనా అయివుంటుందని అడవిశాఖ అధికారి రాఘవేంద్ర అన్నారు. ఆదివారం అడవిశాఖ అధికారులు చంద్రాయిన్‌పల్లిలో సంఘటన స్థలాన్ని, చిరుతనా, హైనా అని అడుగులు పరిశీలించారు.

# విద్యుత్ ఉద్యమ అమరవీరులకు ఘననివాళులు

### సంస్కరణలకు వ్యతిరేకంగా ఉద్యమిస్తాం: వామపక్షాలు

**హైదరాబాద్ (సైఫాబాద్), ఆగస్టు 28, ప్రభాతవార్త :** బషీర్‌బాగ్‌లోని విద్యుత్ ఉద్యమ అమర వీరుల 22వ సంస్మరణ దినోత్సవ కార్యక్రమం ఆదివారం నాడు ఘనంగా జరిగింది. అమర వీరుల స్మారక స్థూపం వద్ద వామపక్ష పార్టీల నేతలు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నివా ళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపి ఎం పోలిట్ బ్యూరో సభ్యుడు బి.వి. రాఘవులు, సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు సయ్యద్ అజీజ్‌పాషా, సిపిఐ (ఎం-ఎల్) న్యూ డెమోక్రసీ నాయకుడు చలపతిరావు, ఎస్‌యుసిఐ నాయకుడు సి.హెచ్.మురహరి, ఎంసిపిఐ నాయకుడు సుధాకర్, కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు మందడి అంజన్‌కుమార్‌యాద వ్, నాయకులు కుమార్‌రావు, సి.బాబు తదిరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బి.వి.రాఘ వులు, సయ్యద్ అజీజ్‌పాషా మాట్లాడుతూ నాటి తెలుగుదేశం ప్రభుత్వం తీసుకువచ్చిన విద్యుత్ సంస్కర ణలకు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమం నిర్వహించామని ముగ్గురు కార్యకర్తలు అమరులైనారని ఆందోళన వ్యక్తం చేశారు. వారి త్యాగాలు వృదా పోవని, వారి స్ఫూర్తితో ఏలాంటి పోరాటాలకైనా సిద్దంగా ఉన్నామని చెప్పారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పార్లమెంట్‌లో విద్యుత్ బిల్లును అమోదించిందని తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. విద్యుత్ బిల్లులను ఆనేక రాష్ట్రాలు వ్యతిరేకిస్తున్నాయని, ఈ బిల్లులతో రైతులకు తీరని నష్టం జరుగు తుందన్నారు. అమర వీరుల పోరాట స్ఫూర్తితో ఉద్యమిస్తామని హెచ్చరిం చారు. దేశ సంపదను అదాని, అంబానిలకు దోచిపెడుతున్న ప్రధాని నరేంద్రమోదీ సంపదను సృష్టిస్తున్న పేదలకు మాత్రం ఉచితాలు ఇవ్వరాదని అడ్డుపడుతున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో వామపక్ష పార్టీల నేతలు వి.సంధ్య, టి.సాగర్, అన్వేష్, డి.జె. నర్సింగ్‌రావు, పిఎస్ఎన్ మూర్తి, అనురాధ, ఎస్ఎల్ పద్మ, ఎం.శ్రీనివాస్, బాలమల్లేష్, ఇ.టి.నర్సింహా, పశ్యపద్మ, ఆర్.మల్లేష్, చంద్రమౌళిగౌడ్, జంగయ్య, కృపా రంనాయక్, శ్రీరాంనాయక్, సుకన్య, పురుషోత్తం, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.





విద్యుత్ అమరవీరులకు నివాళులు అర్పిస్తున్న మందడి అంజన్‌కుమార్‌యాదవ్

## విద్యార్థులకు వసతులు.. ఖైదీలకు ఇచ్చేవాటికన్నా హీనం

### బిజెపి నాయకురాలు విజయశాంతి

**హైదరాబాద్, ఆగస్టు 28, ప్రభాతవార్త:** సాంఘీక సంక్షేమ గురుకుల హాస్టల్స్‌ని సిఎం కెసిఆర్ పట్టించుకోవడం లేదని బిజెపి నేత విజయశాంతి ఆరోపించారు. విద్యార్థులకున్న వసతులు ఖైదీలకు ఇచ్చే వసతుల కంటే హీనంగా ఉన్నాయన్నారు. ప్రతి గురుకులంలోనూ నిర్లక్ష్యమే తాండవం చేస్తుందని సిఎం కెసిఆర్‌పై ధ్వజమెత్తారు. తాజాగా నారాయణఖేడ్, జూకల్ శివారులోని సాంఘీక సంక్షేమ స్కూల్‌లో ఫుడ్ పాయిజన్ కావడంతో 11 మంది విద్యార్థులు అస్వస్తతకు గురయ్యారని, ఈ విషయాన్ని టిఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. అస్వస్థతకు గురైన విద్యార్థులను ఎవరికి తెలియకుండా చికిత్స అందించారన్నారు. మెనూ ప్రకారం భోజనం పెట్టడం లేదని తల్లిదండ్రులకు తన బాధను చెప్పుకుంటూ పిల్లలు వాపోతున్నారన్నారు. ఇంత జరుగుతున్న అధికారులు మాత్రం పట్టించుకున్న పాపాన పోవడం లేదన్నారు. తెలంగాణ వ్యాప్తంగా ఎక్కడో ఒకచోట ఇలాంటి ఘటనలు జరుగుతూనే ఉన్నాయన్నారు. అయినా సిఎం కెసిఆర్ కెసిఆర్ సారు? మీ మనవడు కూడా కప్పల భోజనమే తింటున్నాడా? అంటూ ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రతి గురుకులానికి సరైన వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. బంగారం లాంటి విద్యార్థుల భవిష్యత్తులో ఆడుకుంటున్న కెసిఆర్ సర్కారుకు తెలంగాణ విద్యార్థి లోకం తగిన బుద్ధి చెప్పడం ఖాయం అన్నారు.

## మంత్రి ప్రశాంత్‌రెడ్డి కార్యాలయంలో ఆఫీస్‌బాయ్ ఆత్మహత్య

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 28:** రాష్ట్ర రోడ్లు,భవనాలు,హౌసింగ్ శాఖల మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి కార్యాలయంలో ఆత్మహత్య కలకలం రేగింది. నిజామాబాద్‌లో జిల్లా వేల్పూర్‌లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో దేవేందర్(19) అనే ఆఫీస్ బాయ్ ఉరేసుకుని బలవన్మరణం చెందాడు. మంత్రి క్యాంపు కార్యాలయంలోని ఓ గదిలో దేవేందర్ ఉరివేసుకుని ఉన్న స్థితిలో గుర్తించారు. స్థానికులు ఆసుపత్రికి తరలించే ప్రయత్నం చేయగా, మార్గమధ్యంలోనే అతడు ప్రాణాలు విడిచాడు. దీనిపై ఆర్మూర్ పోలీసులు వివరాలు తెలిపారు. ఆత్మహత్యకు పాల్పడిన యువకుడు ఓ మహిళతో సన్నిహితంగా ఉండేవాడని వెల్లడించారు. ఆత్మహత్యకు ముందు ఆమెకు మెసేజ్ పంపాడని తెలిపారు. వ్యక్తిగత కారణాలతోనే అతడు ఆత్మహత్య చేసుకున్నట్లు భావిస్తున్నామని పేర్కొన్నారు. దీనిపై మరింత లోతుగా దర్యాప్తు జరుపుతామని ఆర్మూర్ ఏసీపీ ప్రభాకర్‌రావు తెలిపారు.

## పిసిసి క్లియరెన్స్‌కు పాస్‌పోర్టు ఆఫీసులు శనివారాల్లోనూ తెరిచి ఉంటాయి

**హైదరాబాద్ (చిక్కడపల్లి), ఆగస్టు 28, ప్రభాతవార్త:** పాస్ట్‌పోర్ట్ హోల్డర్లకు సంబంధించి ఉపాధి, విద్యావకాశాలను దృష్టిలో ఉంచుకుని పోలీసు క్లియరెన్స్ సర్టిఫికెట్(పిసిసి) క్లియరెన్స్‌ను వేగవంతం కోసం అన్ని పాస్ పోరుట కేంద్రాలు శనివారం తెరవాలని ప్రాంతీయ పాస్ట్‌పోర్ట్ కార్యాలయం నిర్ణయించింది. గ్రాంట్ ఆఫ్ పోలీసు క్లియరెన్స్ సర్టిఫికెట్(పిసిసి) అనేది పాస్ట్‌పోర్టు హోల్డర్లకు వారి సంబంధిత అధికార పరిధిలోని పాస్ పోర్టు కార్యాలయాల వద్ద నుంచి పొందాల్సి ఉంటుంది.

## సీనియర్ నటుడు విద్యాసాగర్ కన్నుమూత



**హైదరాబాద్ (చిక్కడపల్లి), ఆగస్టు 28, ప్రభాతవార్త:** తెలుగు చిత్ర పరిశ్రమ సీనియర్ నటుడు కె.విద్యాసాగర్(73) ఆదివారం కన్నుమూశారు. ఆయనకు భార్య రత్నాసాగర్, ఇద్దరు కుమార్తెలు హరిణి, నిహారిక ఉన్నారు. 1995 సంవత్సరంలో పక్షవాతం రావడంతో నాటి నుంచి నేటి వరకు గత 30 సంవత్సరాలుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. గత కొన్ని రోజుల నుంచి ఆహారం కూడ సరిగా తీసుకోవడానికి కూడా ఇబ్బందిపడ్డారు. చివరు ఆదివారం ఆరోగ్యం విషమించడంతో కన్నుమూసినట్లు కుటంబ సభ్యుల వెల్లడించారు. మాయలోడు, రాజేంద్రుడు-గజేంద్రుడు, ఆహా నా పెళ్లంట, సా ్వతిముత్యం, ఆఖరి క్షణం వంటి హిట్ చిత్రాల్లో నటించి గుర్తింపు తెచ్చుకున్నారు. విద్యాసాగర్ తన కెరిర్‌లో 100కిపైగా చిత్రాల్లో నటించారు. అంతేకాకుండా ఆయన రచయిత కూడా. కాగా విద్యాసాగర్ అర్ధాంగి కూడా సినీ నటే. ఆమె జంధ్యాల సినిమాల్లో ఎక్కువగా కనిపించేవారు. విద్యాసాగర్ తొలుత నాటకాలతో మెప్పించి, ఆపై సినీరంగంలో ప్రవేశించి డబ్బింగ్ ఆర్టిస్ట్‌గా, విలన్‌గా అన్ని తరహా పాత్రలు పోషించారు. 'ఆ చదువులు మాకొద్దు' అనే అభ్యుదయ చిత్రంలో ముఖ్యపాత్ర పోషించారు. కాగా అంత్యక్రియలు సోమవారం ఉదయం బన్సీలాల్‌పేటలో జరుగుతాయని కుటుంబ సభ్యులు వివరించారు.

**గానసభ అధ్యక్షుడి సంతాపం**

కాగా ప్రముఖ సినీనటుడు విద్యాసాగర్ మృతి చెందడం పట్ల త్యాగరాయ గానసభ అధ్యక్షుడు కళావిఎస్.జనార్దనమూర్తి ఒక ప్రకటనలో తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని వ్యక్త ం చేశారు. త్యాగరాయ గానసభలో నాటకాలు జరిగిన ప్రతీసారి పక్షవాతంతో అనారోగ్యంతో ఉన్నా కూడా వచ్చి తిలకించి వెళ్లేవారని ఆయన గుర్తు చేసుకున్నారు.

## రైతుల మధ్య చిచ్చుకు యత్నిస్తున్న కెసిఆర్

## జిఓ నంబర్ 246 రద్దు చేయాలి

### లేకుంటే దీక్ష చేస్తా: కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 28:** రైతులకు నష్టం కలిగించేలా సిఎం కెసిఆర్ చర్యలు ఉంటున్నాయని భువనగిరి కాంగ్రెస్ ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆరోపించారు. ప్రభుత్వ విధానాలతో నల్లగొండ రైతులు నష్టపోతున్నారని మండిపడ్డారు. నల్లగొండ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్ఎల్‌బీసీకి కేటాయించిన నీటిని రద్దు చేస్తూ జీవో 246 తీసుకొచ్చారని, దీంతో నల్లగొండ జిల్లా ప్రజలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందన్నారు. 1980లో జరిగిన ఒప్పందం ప్రకారం నల్లగొండ ప్రజలకు ఎస్ఎల్‌బీసీ ద్వారా 45 టీఎంసీల కేటాయింపులు జరిగాయని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి 8 ఏళ్ల గడిచినా నల్లగొండ జిల్లా రైతాంగానికి ఇంకా అన్యాయం జరుగుతోందని ఆరోపించారు. ఎస్ఎల్‌బీసీ ద్వారా జిల్లాకు దక్కాల్సిన 45 టీఎంసీల నీటిని పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు కేటాయిస్తూ తెలంగాణ ప్రభుత్వం జీవో నెంబర్ 246 తెచ్చిందని, నల్లగొండ, మహబూబ్‌నగర్ జిల్లాల ప్రజల మధ్య కెసిఆర్ చిచ్చు పెట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. కృష్ణా నది నుంచి ఏపీ సిఎం జగన్ 8 నుంచి 11 టిఎంసీల నీటిని అక్రమంగా తరలిస్తున్నా... తెలంగాణ ప్రభుత్వం మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని విమర్శించారు. జీవో నెంబర్ 246ని వెంటనే రద్దు చేయాలని లేదంటే జిల్లా కేంద్రంలో దీక్ష చెయ్యడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. జీవో రద్దు చేయాలని సీఎం కెసిఆర్‌కు లేఖ రాస్తాన... అపాయింట్‌మెంట్ తీసుకుని కలుస్తానని తెలిపారు. ఎస్ఎల్‌బీసీ 30 టీఎంసీలు,పాలమూరు రంగారెడ్డికి 40 టీఎంసీలు, డిండి ఎత్తిపోతలకు 20 టీఎంసీల నీరు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు.

## రాష్ట్రంలో పంట రుణాల్లో కోత!

≫ లక్ష్యానికి గాను 88 శాతంతో 21,026 కోట్ల రూపాయలను బ్యాంకులు మంజూరు చేశాయి. అలాగే 2018-19లో 25,496 కోట్ల రూపాయల లక్ష్యానికి 77 శాతం మేర 19,671 కోట్లు రూపాయలు, 2019-20లో 29,245 కోట్ల రూపాయల లక్ష్యానికి 70 శాతం మేర 20,583 కోట్ల రూపాయలు, 2020-21లో 31,935 కోట్ల రూపాయల లక్ష్యానికి 72 శాతం మేర 22,935 కోట్ల రూపాయలు, 2021-22 సంవత్సరం వానాకాలం సీజనులో 35,665 కోట్ల రూపాయల పంట రుణాలు ఇవ్వాలనే లక్ష్యానికి కేవలం 60 శాతం మేర 21,426 కోట్ల రూపాయలను రైతులకు మంజూరు చేశాయి. ఈ ఏడాది వానాకాలంలో నాట్ల సీజను ముగిసినా 50 శాతం మేర దాటక పోవడం రైతుల పట్ల బ్యాంకుల వైఖరి ఏ విధంగా ఉందనేది అర్థమవుతోంది. కాగా రుణ మాఫీ పథకాన్ని ముందస్తుగానే వాయిదా వేస్తూ రాష్ట్ర ప్రభుత్వం వస్తోంది. జనవరి చివరి నాటికే జాతీయ వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి బ్యాంకు (నాబార్డ్) కొత్త ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన రుణ ప్రణాళికను విడుదల చేస్తోంది. అయితే బ్యాంకర్ల కమిటీ రుణ ప్రణాళికలో తీవ్ర జాప్యం జరుగుతోంది. అలాగే రాష్ట్ర బ్యాంకర్ల కమిటీ రాష్ట్ర రుణ ప్రణాళికను ఆలస్యంగా విడుదల చేస్తున్నా, జిల్లాల్లో లీడ్ బ్యాంకుల ఆధ్వర్యంలో జిల్లా రుణ ప్రణాళికలు నెలకొల్పడంలో మరింత తీవ్ర జాప్యమవుతోంది. దీంతో వానాకాలం రుణాలు ఇవ్వడం ఆలస్యంగా ప్రారంభమవడమే కాకుండా నిర్దేశించిన లక్ష్యాలను చేరక వెనుకబడి పోతున్నాయి. ఈ విధంగానే ప్రస్తుత వానాకాలం సీజన్ ప్రారంభమైనా రెండు నెలలు కూడా జిల్లా రుణ ప్రణాళికలు ఖరారు కాకపోవడంతో లక్ష్యం మేరకు రైతులకు పంట రుణాలు అంద లేదు. ఈ పరిస్థితుల్లో రైతులు సాగు పెట్టుబడి ఖర్చుల కోసం అధిక వడ్డీలకు ప్రైవేటు అప్పులు చేయక తప్పడం లేదు. వరి, పత్తి లాంటి ఏ పంటలు సాగు చేయాలన్నా ఎకరానికి 40 వేల రూపాయలకు మించిన పెట్టుబడి అవుతోందని రైతులు చెబుతున్నారు. ప్రభుత్వం రైతు బంధు కింద ఎకరానికి 5 వేల రూపాయలు మాత్రమే ఇవ్వడంతో సాగు పెట్టుబడి ఖర్చుల కోసం అధిక వడ్డీలకు ప్రైవేటు ఫైనాన్స్ సంస్థల వద్ద అప్పులు చేస్తున్నారు. ఫలితంగా రైతులు మరింత అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు.

# చేనేతకు చేయూత.. నేతన్నకు బాసట

- రైతు బీమా తరహాలో నేతన్నకు బీమా
- సంక్షేమ పథకాలు, మార్కెటింగ్ ప్రోత్సాహకాలు
- తెలంగాణ ఆడపడుచులకు బతుకమ్మ చీరెలు



**హైదరాబాద్, ఆగస్టు 28, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని నేత కార్మికులకు ప్రభుత్వం చేయూత అందిస్తూ అనేక సంక్షేమ, అభివృద్ధి పథకాలను అమలు చేస్తుంది. ఒకప్పుడు సిరిసిల్లా, ఇతర ప్రదేశాల పేర్లు నిత్యం వార్తలో ఉండేవి. దీనికి ప్రధాన కారణంగా ఎవరో ఒక నేత కార్మికుడు ఆత్మహత్య చేసుకున్న దృశ్యాలుండేవి. కానీ తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటైన తరువాత ఆత్మహత్యలు ఆగిపోయాయి. అందుకు ముఖ్యకారణం నేత కార్మికుల వెంట నేనున్నానంటూ భరోసాను ప్రభుత్వం కల్పిస్తుంది. తెలంగాణ వచ్చిన తరువాత ముఖ్యమంత్రి కెసిఆర్ చేనేత ఉత్పత్తుల ప్రాధాన్యత గురించి ఆదిరించడంతో పాటు ప్రోత్సా హించడం జరిగింది. అంతేకాకుండా నేతన్నకు గౌరవప్రదమైన వేతనాన్ని పొందే చర్యలు తీసుకుంది. రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి కెటిఆర్ చేనేతకు చేయూతో భాగంగా ప్రతి సోమవారం ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు అందరూ విధిగా చేనేత దుస్తువులు ధరించాలని పిలుపునిచ్చారు. చేనేత మిత్ర పథకం కింద చేనేత కార్మికులు, మాస్టర్ వీవర్స్, చేనేత సంఘాలు, టెస్కో కొనుగోలు చేసి నూలు, రంగులు, రసాయనాలపై 40శాతం సబ్సిడీని ప్రభుత్వం అందిస్తుంది. ఈ సబ్సిడీ నేరుగా వారి బ్యాంకు అకౌంట్‌కు జమ చేస్తుంది. ఇప్పటి వరకు 20,501 మంది లబ్దిదారులకు రూ.24.09కోట్ల రూపాయల సబ్సిడీని ప్రభుత్వం అందించింది. తెలంగాణ చేనేత వీవర్స్ పొందుపు నిధి, భద్రత పథకంలో భాగంగా లబ్దిదారుని వాటా ఎనిమిది శాతంను యధావిధిగా ఉంచి ప్రభుత్వం ఇచ్చే వాటాను ఎనిమిది నుంచి 16శాతానికి పెంచింది. ఈ రికరింగ్ డిపాజిట్ అకౌంట్ కాలపరిమితి 36నెలలు. ఈ కాలపరిమితి పూర్తిగా లాకింగ్ పిరియడ్‌తో కూడుకుంది. 2017-2020లో 20,537 మంది లబ్దిదారులకు రూ.96.43కోట్లను అందించినట్లు తెలిపారు. ఈ పథమాన్ని మరో మూడు సంవత్సరాలు కొనసాగించాలని ప్రభుత్వం మరో రూ.30కోట్లు విడుదల చేసింది. ఈ విడతలో ఈ పథకం కింద 32,328 మంది లబ్దిదారులకు రూ.25.31 కోట్ల రూపాయలను వారి ఆర్‌డిలో జమ చేయడం జరిగిందని తెలిపారు.

| సంఖ్య | సంవత్సరం | పంపిణీ చేసిన చీరెలు | వ్యయం కోట్లలో |
|---|---|---|---|
| 1. | 2017 | 95,48,439 | 222.48 |
| 2. | 2018 | 96,70,474 | 280.00 |
| 3. | 2019 | 96,57,813 | 313.00 |
| 4. | 2020 | 96,24,384 | 317.81 |
| 5. | 2021 | 94,00,000 | 333.14 |

చేనేత, మరమగ్గాల కార్మికుల కుటుంబాలకు వారి మరణాంతరం ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు ఉండకూడదనే లక్ష్యంతో ప్రభుత్వం నేతన్నకు భీమాను ప్రారంభిం చిందన్నారు. రైతు భీమా తరహాలో ఈ పథకం సైతం ఎల్ఐసి ద్వారా అమలు చేస్తున్నారు. ఈ పథకంలో లబ్దిపొందేందుకు దరఖాస్తుదారుడు జియో టాగింగ్ జరిగిన మరమగ్గాలపై నేత కార్మికుడన్న ఉండాలి, లేదంటే అనుబంధ కార్మికుడు అన్న ఉండాలన్నారు. వయస్సు 18 నుంచి 59 సంవత్సరాలలోపు కలిగి ఉందన్నారు. ఈ పథకం భీమా కాలంలో లబ్దిదారులు మరణించినట్లయితే వారి నామినీ ఖాతాకు రూ.5లక్షలు రూపాయలు డిపాజిట్ చేయడం జరుగుతుందన్నారు. 10 రోజులలో ఈ మొత్తం నామినీకి అందేలా జమ చేస్తారన్నారు.

ఈ పథకాన్ని రాష్ట్ర చేనేత,జౌళి శాఖ మంత్రి కెటిఆర్ ఆగస్టు 7, 2022 ప్రారంభించగా, ఆగస్టు 14 నుంచి అమలు జరుగుతందన్నారు.

పావలా వడ్డీ కింద 2022-23లో రూ.2.33కోట్ల రూపాయలు చేనేత సహకార సంఘాలకు ప్రభుత్వం విడుదల చేసింది. అదేవిధంగా 20శాతం యార్న్ సబ్సిడీ పథకం కింద రూ.3.22కోట్ల మార్కెటింగ్ ప్రోత్సా హకాల కింద రూ.6.02కోట్లు విడుదల చేసినట్లు తెలిపారు.

క్లిష్టమైన శ్రమతో కూడిన డబుల్ ఇక్కడ వీవ్స్‌తో తేలియా రుమాల్ నేత, హిమ్రూ వీవ్స్, ఆర్మూర్ పట్టు చీరలు, పీతంబరి పట్టు, జరి చీరలు, సిద్దిపేట గొల్లభామ చీరల వంటి సుప్రసిద్ధమైన చేనేత కళాకృతులకు ఆధునిక టెక్నిక్ జోడించి అభివృద్ధి చేయడానికి, కొత్త డిజైన్లు, కొత్త వస్త్రాల రూపాలను తీసుకురావడానికి తెలంగాణ పరిశోధన, అభివృద్ధి విభాగాన్ని ఏర్పాటు చేసి, నిధులను సమకూర్చుతుంది. ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లు, విద్యాలయాలకు టెస్కో యూనిఫాం, ఇతర అవసరాలకు వినియోగించే విధంగా వివధ రకాల బట్టలను సరఫరా చేస్తుంది. సమగ్ర శిక్ష, ఎస్సీ, బిసి, గిరిజన సంక్షేమ విద్యాలయాల సంస్థలకు అవసరమయ్యే యూనిఫాం బట్ట, ఇతర అవసరాల బట్టలను అందిస్తుంది. కెసిఆర్ కిట్స్, రంజాన్ గిఫ్ట్ ప్యాకెట్, కిస్‌మస్ గిఫ్ట్ ప్యాకెట్స్, అంగన్వాడీ చీరలు, ఆశావర్కర్స్ చీరలను సైతం టెస్కో సరఫరా చేస్తుంది.

**బతుకమ్మ చీరెలు**

తెలంగాణ ఆడపడుచులు ఆనందగా జరుపుకునే బతుకమ్మ పండగను ప్రభుత్వం రాష్ట్రపండగగా ప్రకటించింది. అందులో భాగంగా ఆహార భద్రత కార్డులలో నమోదై ఉన్న 18 సంవత్సరాలుపైబడిన మహిళలకు ఉచితంగా బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తుంది. 2017లో ప్రారంభించిన ఈ చీరల పథకం కింద బతుకమ్మ పండగకు తెలంగాణ ఆడపడుచులు కొత్త చీరలు ధరించి బతుకమ్మ ఆడే సాంప్రదాయానికి ఊతం ఇచ్చింది. పలితంగా పవర్ లూం నేతలన్నలకు ఈ యేడాది పొడుగునా ఉపాధి లభించే అవకాశం దక్కింది. నేతన్నల వేతనాలు పెరిగి వారి జీవన ప్రమాణాలు మెరుగయ్యాయి.

# మళ్లీ రూ.10 వేల కోట్ల అప్పు!

## కేంద్ర ఆర్థిక సంస్థల వద్దకు డిస్కంలు
## విద్యుత్ బకాయిల నిమిత్తం కొత్త రుణాలు

**హైదరాబాద్, అగస్టు 28, ప్రభాతవార్త:** పవర్ ఎక్స్ఛేంజీ నుండి ఎటువంటి అవాంతరాలు రాకుండా విద్యుత్‌ను నిరంతరాయంగా కొనుగోలు చేసేందుకు తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థలు (డిస్కంలు) చర్యలు చేపట్టాయి. ప్రధానంగా పవర్ ఎక్స్ఛేంజీలో విద్యుత్ కొనుగోలు నిమిత్తం గ్రిడ్‌కు కరెంటు సరఫరా చేస్తున్న ఉత్పత్తి సంస్థలకు బకాయిలను ఎప్పటికప్పుడు చెల్లించేందుకు తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థలు ఏర్పాట్లు చేస్తున్నాయి. ఇందులో భాగంగా మళ్లీ కొత్తగా 10 వేల కోట్ల రూపాయల మేర అప్పులు చేయనున్నాయి. రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కార్పొరేషన్ (ఆర్ఈసీ), పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ (పీఎఫ్‌సీ) వద్ద ఈ అప్పులు తీసుకురానున్నాయి. ఇందుకు గాను కేంద్రం షరతుల మేరకు తెలంగాణ ప్రభుత్వం డిస్కంలకు హామీ ఇవ్వనుంది. ఈ రుణాన్ని తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థలు రెండేళ్ల తర్వాత నుండి నెలవారీ వాయిదాల రూపంలో చెల్లించాల్సి ఉంటుంది. కాగా పవర్ ఎక్స్ఛేంజీలో విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల నుండి కరెంట్ కొనుగోలు చేస్తే 45 రోజుల్లోగా డబ్బు చెల్లించాల్సి ఉంటుంది. ఈ గడువు దాటితే ఆలస్యం చెల్లింపు జరిమానా కట్టాలనే నిబంధనలు ఉన్నాయి. అయితే తెలంగాణ డిస్కంలు సకాలంలో చెల్లించకపోవడంతో బకాయిలు పేరుకు పోతున్నాయి. ఈ నేపథ్యంలోనే బకాయిలు చెల్లించ లేదని ఇటీవల పవర్ సిస్టమ్ ఆపరేషన్ కార్పొరేషన్ (పిఒఎస్ఒసిఒ) పవర్ ఎక్స్ఛేంజీలో విద్యుత్ కొనుగోలు చేయకుండా తెలంగాణ డిస్కంలపై నిషేధం విధించింది. ఈ సమయంలో రాష్ట్రంలో విద్యుత్ సరఫరా విషయంలో సమస్యలు ఉత్పన్నమయ్యాయి. వ ఈ నిషేధాన్ని యాడు రోజుల తర్వాత ఎత్తివేసింది. దీన్ని దృష్టిలో ఉంచుకుని రానున్న రోజుల్లో ఇటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకుగాను తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థలు కేంద్ర విద్యుత్ ఆర్థిక సంస్థల వద్ద 10 వేల కోట్ల రూపాయల మేర రుణం తీసుకోవాలని నిర్ణయించాయి. ఇప్పటికే దాదాపు 55 వేల కోట్ల రూపాయల మేర నష్టాలు, 25 వేల కోట్ల రూపాయలు అప్పులు చేసిన డిస్కంలు మళ్లీ ఇప్పుడు మరో 10 వేల కోట్ల రూపాయలను తీసుకుంటున్న నేపథ్యంలో రాష్ట్ర విద్యుత్ పంపిణీ సంస్థల ఆర్థిక పరిస్థితి ఆందోళనకరంగా తయారైంది.

## ఇంటికి కిలో బంగారం ఇచ్చినా టిఆర్ఎస్‌కు ఓటెయ్యరు: రాజగోపాల్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 28:** మునుగోడులో బిజెపి గెలిస్తే... ఆ తర్వాత నెల రోజుల్లో టిఆర్ఎస్ ప్రభుత్వం పడిపోతుందని మాజీ ఎమ్మెల్యే కోమిటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. సంస్థాన్ నారాయణపురంలో బిజెపి ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. యావత్ దేశం మొత్తం మునుగోడు వైపే చూస్తోందని... ప్రాణం ఉన్నంత వరకు మునుగోడును వదిలిపెట్టేది లేదని చెప్పారు. టిఆర్ఎస్‌లో చేరితేనే ఎమ్మెల్యేలకు కెసిఆర్ అపాయింట్‌మెంట్ ఇస్తాడన్నారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం కోసమే రాజీనామా చేశానని రాజగోపాల్‌రెడ్డి తెలిపారు. టిఆర్ఎస్ ఎమ్మెల్యేలకు వారి నియోజకవర్గ సమస్యల గురించి కెసిఆర్‌ను అడిగే దమ్ముందా అని ప్రశ్నించారు. ఇంటికో కిలో బంగారం ఇచ్చినా టిఆర్ఎస్‌కు ప్రజలు ఓటెయ్యరని చెప్పారు. మునుగోడు ప్రజలు ఇచ్చే తీర్పు చరిత్రలో నిలిచిపోతుందని స్పష్టం చేశారు.

## తుది పరీక్షల్లోకి వేలిముద్రల ఆధారంగానే అభ్యర్థులకు అనుమతి: శ్రీనివాసరావు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 28:** రాష్ట్ర వ్యాప్తంగా కానిస్టేబుల్ ఉద్యోగాల కోసం ప్రాథమిక రాత పరీక్ష ప్రశాంతంగా ముగిసిందని, కానిస్టేబుల్ పరీక్షకు 6లక్షల 61వేల 198 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా, 6లక్షల 3వేల 955 మంది హాజరైనట్లు పోలీస్ నియాక మండలి ఛైర్మన్ శ్రీనివాసరావు వెల్లడించారు. మొత్తం 1601 పరీక్షా కేంద్రాల్లో ఉదయం 10 గంటలకే ప్రారంభమైన పరీక్ష మధ్యాహ్నాం ఒంటిగంట వరకు జరిగిందన్నారు. పరీక్షకు హాజరైన అభ్యర్థుల వేలి ముద్రలు,డిజిటల్ ఫోటోలను పోలీస్ అధికారులు సేకరించారని ఆయన తెలిపారు. దేహధారుడ్య పరీక్షలు,తుది పరీక్షల్లో పాల్గొనే అభ్యర్థుల వేలిముద్రల ఆధారంగానే అనుమతిస్తామని ఆయన వెల్లడించారు. త్వరలోనే కానిస్టేబుల్ ప్రాథమిక పరీక్షకు సంబంధించి కీ విడుదల చేస్తామని, వీలైనంత త్వరలో కీ పేపర్‌ను వెబ్‌సైట్‌లో పెడతామని పేర్కొన్నారు.

## విద్యుత్ ఉద్యోగులకు డిఎ పెంపు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 28:** తెలంగాణ రాష్ట్ర విద్యుత్ ఉద్యోగులు,పెన్షనర్లకు 3.646 శాతం కరువు భత్య(డిఏ) పెంచుతూ విద్యుత్ సంస్థ(జెన్కో) సిఎండి డి.ప్రభాకర్‌రావు ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో విద్యుత్ ఉద్యోగులు,పెన్షనర్ల డిఏ 24.992శాతం నుంచి 28.638 శాతానికి పెరిగింది. గత జులై 1 నుంచి డిఏ పెంపు అమలు కానుంది. జులై నెల డిఏ బకాయిలను ఆగస్టు నెల జీతం,పెన్షన్‌తో కలిపి ఇవ్వనున్నారు.

## నేడు పెద్దపల్లికి సిఎం కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 28:** ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు సోమవారం పెద్దపల్లి జిల్లాలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా సమీకృత కలెక్టరేట్‌కు ప్రారంభోత్సవం చేయనున్నారు. సిఎం పర్యటన నేపథ్యంలో సిద్దిపేట పోలీస్ కమిషనర్ ఎన్ శ్వేత ఆధ్వర్యంలో పోలీసులు ములుగు మండలం వంటిమామిడి నుంచి బెజ్జంకి మండలం దేవక్కపల్లి వరకు రాజీవ్ రహదారిని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా అధికారులు,సిబ్బందికి పలు సూచనలు చేశారు. రాజీవ్ రహదారిపై మొత్తం 395 మంది పోలీసులతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

### రెండు తెలుగు రాష్ట్రాల్లోని అవార్డుల్లో

# 'సాహితీ మాణిక్యం' అత్యుత్తమ అవార్డు



పురస్కారాలను ప్రదానం చేస్తున్న మంత్రులు పువ్వాడ అజయ్, నిరంజన్‌రెడ్డి, తెలంగాణ సాహిత్య అకాడమి ఛైర్మన్ జూలూరి గౌరీశంకర్

**రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్**

**హైదరాబాద్ (చిక్కడపల్లి), ఆగస్టు 28, ప్రభాతవార్త:** ఆధునిక తెలుగు సాహిత్యంలో రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉన్న అవార్డులలో 'సాహితీమాణిక్యం' అత్యుత్తమ స్థాయి అవార్డు అని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. రావులపాటి నారాయణ-మాణిక్యం స్మారక పురస్కార కమిటీ(ఖమ్మం) ఆధ్వర్యంలో సాహితీ మాణిక్యం పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమం ఆదివారం రాత్రి బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో తెలంగాణ సాహిత్య అకాడమి ఛైర్మన్ జూలూరీ గౌరీశంకర్ అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథులుగా హాజరైన మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డిలు హాజరై పురస్కారాలను 2020 సంవత్సరానికిగాను ప్రముఖ కవి, పుదుచ్చేరి వ్యవసాయ, పశుపాలన శాఖ కార్యదర్శి ఆకెళ్ళ రవిప్రకాశ్, ప్రముఖ కవయిత్రి, కథకులు డాక్టర్ షాజహానా, 2021 సంవత్సరానికిగాను ప్రముఖ రచయిత్రి జూపాక సుభద్ర, తెలంగాణ ఉద్యమ కవి వి.సుబ్బయ్యలకు అందించి గౌరవించారు. రాష్ట్ర మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి మాట్లాడుతూ మాకు ఉద్యమ స్ఫూర్తి కవులేనని అన్నారు. అద్భుతమైన రచనలు చేసిన నలుగురు లబ్ధప్రతిష్టులైన వారు కవులేనని అన్నారు. ఆత్మీయ అతిథులుగా ప్రముఖ కవి శిఖామణి, కవి, విమర్శకులు డాక్టర్ ఎస్.రఘు, ప్రముఖ కవులు ఆనందాచారి, ప్రసేన్, మువ్వా శ్రీనివాసరావు, పి.రవికుమార్, నిర్వాహకులు ఆర్.శ్రీనివాసరావు, సీతారాం తదితరులు పాల్గొన్నారు.

# వెలిగొండ ఎప్పటికి సాకారం?

### 26 యేళ్లు గడచినా కదలిక అంతంతమాత్రమే

**ఒంగోలు, ప్రభాతవార్తప్రతినిధి :** వెలిగొండ ప్రాజెక్టు రాజకీయ నాయకులకు ఓట్ల బ్యాంకుగా మారింది అనుటలో అతిశయోక్తి లేదు. 1996లో శంకుస్థాపన అయిన వెలిగొండ ప్రాజెక్టు ఈ 26సంవత్సరాలలో ఒరిగింది శూన్యమని కేవలం రైతులకు ఆశల పల్లకిగానే మిగిలిందని మేధావులు చెప్పుకుంటున్నారు. ఏటికేడు వెలిగొండ ప్రాజెక్టుపై వరాలజల్లులు కురుస్తున్నాయి. కానీ రైతులు మాత్రం పాలకుల హామీలతో అలవాటుపడి ఇది షరా మాములే అంటూ ఓపిక నశించి వచ్చే ఎన్నికల్లో తమ సత్తా చాటుతామని చర్చించుకుం టున్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పాదయాత్ర చేసి తాను అధికారంలోకి వస్తే ఏడాదిలోగా ప్రాజెక్టు పూర్తి చేసి నీరు అందిస్తానని హామీ ఇచ్చారు. జగన్ మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చి మూడేళ్లు పూర్తి చేసుకుని నాలుగు సంవత్సరంలోకి అడుగిడిన వెలిగొండ ప్రాజెక్టుపై ఇచ్చిన మామీ నెరవేరలేదు. 2022 సెప్టెంబరు నాటికి మొదటి సొరంగం ద్వారా సాగునీరు ఇస్తామని ప్రకటించి మొదటి సొరంగం పూర్తి చేసుకున్నప్పటికీ నీరు ఇవ్వలేకపోయారు. సాగు నీరు ఇవ్వాలంటే ముంపు గ్రామాలు ఎత్తివేయాలి. ముంపు గ్రామాల ఎత్తివేయాలి అంటే నష్టపరిహారం అందజేయాలి.

ఇది హామీల ప్రకారం కార్యాచరణలో అమలు కాకపోవడంతో మొదటి సొరంగం ద్వారా కూడా నీళ్లు ఇవ్వలేకపోయారు. రాజు తలుచుకుంటే దెబ్బలకు కొదవా అన్న చందంగా తెలుగుదేశం ప్రభుత్వ పాలనలో తవ్వకం మిగిలించిన మూడు కిలోమీటర్లు మొదటి సొరంగం మూడు నెలల్లోనే తవ్వకం పూర్తి చేసి సిద్ధం చేశారు. ముఖ్యమంత్రి తలచుకుంటే ఇలవేను సిద్ధమవుతోంది. మరి రెండో సొరంగం ఎందుకు పూర్తి చేయలేకపోయారు? ఇందులో మతలబు ఏమిటి? రోజుకు ఎంత కొల తలతో సొరంగం తవ్వుతున్నారు. ఎక్కడ లోపము? కాంట్రాక్టరా? ఇంజనీర్లా? ప్రభుత్వమా? బడ్జెట్ లేకపోవడం వలనా..? ఇత్యాది ప్రశ్నలు సామాన్యుడి మెదడులో సైతం కదలాడుతున్నాయి. ప్రస్తుతం టన్నల్ బోరింగ్ మిషన్‌తో పనులు జరగడం లేదు. మ్యానువల్ గానే పనులు కొనసాగుతున్నాయి. మరి వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేయడానికి మరి ఎందుకు ఆలస్యమో పాలకులే చెప్పాలి. మొన్న చీమకుర్తి పర్యటనలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి జిల్లా ప్రజలకు మళ్లీ హామీ ఇచ్చారు. 2023 సెప్టెంబరు నాటికి వెలిగొండ పూర్తి చేసి ఎన్నకలకు వస్తామని హామీ ఇచ్చారు. ఈ హామీని రైతులు చివరిసారిగా గట్టిగా పట్టుకుని చర్చించుకుంటున్నారు. 2023 సెప్టెంబరు నాటికి ఇకసాకులు చెప్పకుండా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు వెలిగొండ పూర్తి చేస్తే సరే సరి. లేదంటే ఓటు అనే ఆయుధంతో 2024 ఎలక్షన్లలో బుద్ది చెబుతామని బహిరంగంగానే చర్చించుకుంటున్నారు.

# నెల్లూరులో దంపతుల దారుణ హత్య

### నిందితులను పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలు

**నెల్లూరు ఆగస్టు 28 ప్రభాతవార్త-హారనాథపురం:** నెల్లూరు నగరంలో ఇద్దరు దంపతుల దారుణ హత్య కలకలం సృష్టించింది. స్థానిక పడారుపల్లి, అశోక్‌నగర్‌లో నివాసముంటున్న వాసిరెడ్డి కృష్ణారావు, ఆయన భార్య వాసిరెడ్డి సునీత దంపతులను గుర్తు తెలియని దుండగులు అతి దారుణంగా గొంతుకోసి హత్య చేశారు. ఆదివారం తెల్లవారుజామున జరిగిన ఈ జంట హత్యలతో నెల్లూరు నగరం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. కృష్ణారావు దంపతులు హత్యకు గురికావడం నగరంలో కలకలం సృషించింది. కృష్ణా జిల్లా నుండి 25 సంవత్సరాల క్రితం వలస వచ్చి నెల్లూరులో స్థిరపడిన కృష్ణారావు దంపతుల హత్య మిష్టరీగా మారింది. డబ్బు కోసం హత్య చేశారా లేక ఆస్తి తగాదాల అన్న విషయం విచారణలో తేలాల్సి ఉంది. పోలీసుల కథనం మేరకు పడారుపల్లిలో నివాసముంటున్న కృష్ణారావు, సునీత దంపతులు స్దానిక కరెంట్ ఆఫీస్‌సెంటర్ సమీపంలో ఓ క్యాంటిన్‌నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఆదివారం ఉదయం కాంటిన్‌లో పనిచేసే వ్యక్తులు పనుల నిమిత్తం ఫోన్ చేసినా ఫోన్ లిఫ్ట్ చెయలేదన్నారు. ఇంతలో ఉదయం పాలు పోసే వ్యక్తి ఇంటి గేటు తలుపు తీసుకుని లోనికి వెళ్ళి చూడగా కృష్ణారావు ఆయన భార్య సునీతలు ఇంటి ఆవరణలో రక్తపుమడుగులో విగతజీవులుగా పడిఉండడాన్ని గమనించి చుట్టుపక్కల వారి సహకారంతో పోలీసులకు సమాచారమందించారు. ఇంచార్జ్ డిఎస్పీ అబ్దుల్ సుభాన్, 5వ పట్టణ సిఐ నరశింహారావు సంఘటనా స్దలానికి చేరుకుని విచారణ ప్రారంభించారు. అనంతరం డిఎస్పీ మాట్లాడుతూ కృష్ణారావు దంపతులను గుర్తు తెలియని దుండగులు గొంతుకోసి హత్య చేశారన్నారు. ఉదయం పాలుపోసే వ్యక్తి సమాచారంమేరకు సంఘటనా స్దలాన్ని పరిశీలించా మని, అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. ఇంట్లో ఉన్న బీరువాలో ఉన్న నగలు, బంగారం పోలేదని, కేవలం నగదు మాత్రమే పోయినట్టు ఆయన చిన్న కుమారుడిచ్చిన సమాచారం మేరకు కేసునమోదు చేశామన్నారు. కుటుంబ కలహాలా లేక ఆస్థి తగాదాలా, దోపిడీ దొంగల పనా అన్నది విచారణలో తేలాల్సి ఉందన్నారు. పడారుపల్లి అశోక్ నగర్‌లో వాసిరెడ్డి కృష్ణారావు, వాసిరెడ్డి సునీత దంపతుల హత్యకేసును ఛేదించేందుకు అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నామని, ఇందుకోసం ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేశామని నెల్లూరు జిల్లా ఎస్పీ విజయారావు తెలిపారు.



# కుర్రకారు గుండె ఝల్లు!



'అతిలోసుందరి' దివంగత శ్రీదేవి కూతురు జాన్వీ కపూర్‌ఇపుడు ఎక్కడికి వెళ్లినా ట్రెండ్ క్రియేట్ చేస్తోంది.. అభిమానుల గుండెలను సుతారంగా మీటటం ఎలాగో బాగా తెలిసిన ఈ భామ నిత్యం సోషల్ మీడియాలో ఫొటోలు షేర్ చేస్తూ అగ్గిరాజేస్తోంది. మత్తుకళ్లతో కుర్రకారును మాయ చేస్తోందని అంటున్నారు.. అంతే కాదు చీరల్లో కూడ తన అందాల విందును సుతారంగా వడ్డిస్తున్నట్టుగా ఉన్న ఫొటోలు ఇపుడు తెరవైరల్ అవుతున్నాయి.. రీసెంట్‌గా కునాల్ రావల్-అర్పిత వివాహ వేడుకకు హాజరై అందరి దృష్టిని ఆకట్టుకుంది.. స్టైలిష్ వైట్ సీక్విన్ కలర్ చీరలో మురిసి మెరిసింది.. కట్ నెట్ లైన్ కాంబినేషన్‌లో రచ్చచేసింది.. కెరీర్ పరంగా చూస్తే 'గుడ్ లక్ జెర్రీ' లో నటించింది.. 'మిలీ' రిలీజ్‌కు రెడీ అవుతోంది .

# నా కెరీర్‌లో బిగ్ ఛాలెంజింగ్ మూవీ



చియాన్ విక్రమ్ హీరోగా దర్శకుడు ఆర్ అజయ్ జ్ఞానముత్తు దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'కోబ్రా'. యాక్షన్ థ్రిల్లర్‌గా ఆగస్టు 31న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.సెవెన్ స్క్రీన్ స్టూడియోస్ బ్యానర్‌పై ఎస్‌ఎస్ లలిత్‌కుమార్ నిర్మించారు.. ఈచిత్రాన్ని తెలుగులో ఎన్వీ ప్రసాద్ ఎన్వీఆర్ సినిమా ద్వారా విడుదల చేస్తున్నారు. తాజాగా యూనిట్ హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడింది.. విక్రమ్ మాట్లాడుతూ, తెలుగు ప్రేక్షకులతోనాకు గొప్ప అనుబంధం ఉందన్నారు. నటనకు ఆస్కారం ఉండే పాత్రలు, సినిమాలు చేసినపుడల్లా గొప్పగా తనను ఆదరిస్తారని

## చియాన్ విక్రమ్

అన్నారు. కోబ్రాలో కూడ అద్భుతమైన పెర్ఫామెన్స్ ఉంటుందన్నారు. కోబ్రా కథ నాకు చాలా బాగా నచ్చిందన్నారు. వెంటనే సినిమా చేయాలని అన్పించిందని తెలిపారు. కోవిడ్ పరిస్థితులను ఎదుర్కొని సినిమా ఎక్కడా రాజీపడకుండా తెరకెక్కించినట్టు తెలిపారు. రష్యాలో మైనస్ డిగ్రీల్లో కూడ చిత్రీకరించామని అన్నారు.. చాలా కష్టపడి పనిచేశామన్నారు. ఒక్కొక్క పాత్రకు మేకప్ చేయటానికి సుమారు 5 గంటలు పట్టిందన్నారు. అయితే దీన్ని బాగా ఎంజాయ్ చేశానని అన్నారు. ప్రతి పాత్రకి డిఫరెంట్ బాడీ లాంగ్వేజ్, మేనరిజం ఆలోచిస్తున్నపుడు చాలా ఆనందంగా ఉండేదన్నారు..ఇది ఒక సైకలాజికల్ థ్రిల్లర్ మూవీ అనిఅన్నారు. ముగ్గురు హీరోయిన్లు శ్రీనిధి, మీనాక్షి, మృణాళిని చక్కగా తెలుగులోమాట్లాడారని అన్నారు..

కోబ్రా బయటకు ఒక హాలీవుడ్ సినిమాగా కన్పిస్తున్నా లోపల ఎమోషనల్ డ్రామాగా, ఫ్యామిలీ ఇలా చాలా ఎలిమెంట్స్ ఉంటాయన్నారు. ఎన్వీఆర్ ప్రసాద్‌మాట్లాడుతూ, కమల్ హాసన్ గారి తర్వాత నటనలో విశ్వరూపం చూపించే నటుడు విక్రమ్ అన్నారు. కోబ్రా కూడ భారీస్థాయి సినిమా అన్నారు. ఈసినిమా కోసం రష్యాలో భ్యారీ యాక్షన్ ఎపిసోడ్స చిత్రీకరించినట్టు తెలిపారు. ప్రేక్షకులకు గొప్ప అనుభూతినిస్తుందన్నారు.. ప్రేక్షకులకు ఈచిత్రం కనుల పండువగా ఉండబోతోందని అన్నారు. మాజీ క్రికెటర్‌ఇర్ఫాన్ పఠాన్ ఈచిత్రంలో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టబోతున్నారని తెలిపారు. ఆగస్టు 31న ఈచిత్రం తెలుగు ప్రేక్షకుల ముందుకు రాబోతోందని, విక్రమ్ గారి కెరీర్‌లోబిగ్గెస్ట్ బ్లాక్‌బస్టర్ అవుతుందని తెలిపారు. కార్యక్రమంలో శ్రీనిధి శెట్టి, మృణాళిని, మీనాక్షి మాట్లాడారు.

## కోరమీసంతో.. మాస్‌లుక్



మెగాస్టార్ చిరంజీవి తాజాగా తన 154 వ చిత్రాన్ని దర్శకుడు బాబీ తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే.. ఈ మూవీ వచ్చే ఏడాది సంక్రాంతికి విడుదల కానుంది..అలాగే ఆయన నటిస్తున్న మరో చిత్రం భోళాశంకర్ వచ్చే ఏడాది ఉగాదికి రానుంది.. తాజాగా మెగాస్టార్ నటిస్తున్న 154వ చిత్రం షూటింగ్ శరవేగంగా జరుగుతోంది.. ఈ షూటింగ్ స్పాట్ నుంచి ఆయన తాజా లుక్ కొటి బయటకు వచ్చింది . మెగాస్టార్ కోర మీసంతో, ఊరమాస్‌లుక్‌లో కన్పిస్తున్నారు. ఈఫొటో ఇపుడు సోషల్‌మీడియాలో వైరల్‌అవుతోంది. ఈచిత్రాన్ని మైత్రీ మూవీమేకర్స్ నిర్మిస్తుండగా, ఇందులో శ్రుతిహాసన్ హీరోయిన్‌గా నటిస్తోంది.

## ఎన్‌బికె 107 విశేషాలు



నటసింహ నందమూరి బాలకృష్ణ, తాజాగా ఎన్‌బికె 107 అనే మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా చేస్తున్నారు. గోపీచంద్ మలినేని దర్శకత్వం వహిస్తున్నారు. శ్రుతిహాసన్ హీరోయిన్‌గా నటిస్తోంది. ప్రస్తుతం యూనిట్ టర్కీలో కొత్త షెడ్యూల్‌తో బిజీగా ఉంది.. కాగా ఫొటోగ్రఫీ డైరెక్టర్ రిషి పంజాబీ తన సోషల్ ప్రొఫైల్స్‌ను తీసుకుని నందమూరి బాలకృష్ణతో ఉన్న ఫొటోను షేర్‌చేశారు.. ఈఫొటో షేర్ చేసిన కొద్ది క్షణాలకే సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.. బాలయ్య లుక్‌కు మంచి స్పందన వస్తోంది.

# సుధీర్‌బాబు 'హంట్' టైటిల్



సుధీర్‌బాబు హీరోగా భవ్యక్రియేషన్స్ పతాకంపై వి.ఆనంద ప్రసాద్ ఓచిత్రాన్ని నిర్మిస్తున్నారు. మహేష్ దర్శకత్వం వహిస్తున్నారు. పోలీసు నేపథ్యంలో హై ఓల్టేజ్ యాక్షన్ థ్రిల్లర్‌గారూపొందిస్తున్నారు. ఈచిత్రానికి 'హంట్' అనే టైటిల్‌ను ఫిక్స్‌చేశారు..ఈసందర్భంగా నిర్మాత వి.ఆనంద ప్రసాద్ మాట్లాడారు. సుధీర్‌బాబు ఓ పవర్‌ఫుల్‌పోలీసు ఆఫీసర్‌గా కన్పించనున్నారని తెలిపారు. ఆయనతోపాటు శ్రీకాంత్, భరత్ పోలీసు అధికారులుగా నటిస్తున్నారని అన్నారు. ఈ ముగ్గురూ క్లోజ్‌ఫ్రెండ్స్ అని, ఇదొక యాక్షన్ థ్రిల్లర్‌గా చాలా స్టైలిష్‌గా ఉంటుందన్నారు. సుధీర్‌బాబు సినిమాలకు పూర్తి భిన్నంగా ఉంటుందన్నారు. యాక్షన్ సీక్వెన్సులు చాలా సహజంగా, కొత్తఅనుభూతిని కల్గిస్తాయని తెలిపారు.. శత్రువు కోసం జరిపే వేట ఈసినిమాప్రధానాంశం అని అన్నారు. చిత్రీకరణ పూర్తయిందని,ప్రస్తుతం నిర్మాణానంతర కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. త్వరలోమిగతా వివరాలను తెలియజేస్తామని అన్నారు. భరత్ తొలిసారిగా నటిస్తున్న తెలుగు చిత్రమన్నారు.

# ఆది సాయికుమార్ 'క్రేజీ ఫెలో'

ప్రముఖ నటుడు ఆది సాయికుమార్ తన తదుపరి చిత్రం 'క్రేజీ ఫెలో' చేస్తున్నారు. ఈ ఏడాది సెప్టెంబర్ 16న థియేట్రికల్ రిలీజ్ కానుంది. కాగా సెప్టెంబర్ 1న ఉదయం టీజర్‌ను విడుదల చేయటానికి మేకర్స్








సన్నాహాలు చేస్తున్నారు. ఈమేరకు ఓ పోస్టర్‌ను విడుదల చేశారు.. దిగంగనా సూర్యవంశీ , మర్నా మీనన్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. శ్రీసత్యసాయి ఆర్ట్స్ బ్యానర్‌పై కెకె రాధామోహన్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. నూతన దర్శకుడు ఫణికృష్ణ దర్శకత్వం వహిస్తున్నారు. ఆర్ఆర్ ధృవన్ సంగీతం అందిస్తున్నారు. తాజాగా సెన్సార్ కార్యక్రమాలు పూర్తిచేసుకున్న ఈచిత్రంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.. సెప్టెంబర్16న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

# పుష్ప2...లేటెస్ట్ అప్‌డేట్



ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్ హీరోగా రష్మికా మందన్నా హీరోయిన్‌గా నటించిన 'పుష్ప' చిత్రం పాన్‌ఇండియా స్థాయిలో ఎంతటి సంచనల విజయం సాధిం చిందో తెలిసిందే.. ఇపుడు ఈచిత్రానికి సీక్వెల్‌గా పుష్ప2ను దర్శకుడు సుకు మార్ తెరకెక్కిస్తున్నారు. యూనిట్ ఆయా పనుల్లో బిజీగా ఉంది.. ఈ చిత్రానికి దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అంది స్తున్నారు.. ప్రస్తుతానికి మూడు పాటలు కంప్లీట్ అయ్యాయని, అలాగే సినిమా షూటింగ్‌ను సెప్టెంబర్ నెల నుంచి స్టార్ట్‌చేయాలని సన్నాహాలు చేస్తున్నారని దేవిశ్రీ తాజా అప్‌డేట్ ఇచ్చారు. ఈ ఆసక్తికర అప్‌డేట్ ఇపుడు వైరల్ అయ్యింది..మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ నిర్మాణం వహిస్తున్నారు.

ప్రతిష్టాత్మక పూర్ణోదయ క్రియేషన్స్ అధినేత ఏడిద నాగేశ్వరరావు మనుమరాలు శ్రీజ నిర్మాతగా శ్రీజ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌లో నిర్మిస్తున్న చిత్రం ఫస్ట్‌డే ఫస్ట్ షో.. అనుదీప్ కెవి కథ, స్క్రీన్‌ప్లే అందించారు. శ్రీకాంత్‌రెడ్డి, సంచిత బసు ప్రధానపాత్రలు పోషిస్తున్నారు. మిత్రవింద మూవీస్ సహనిర్మాతగా వ్యవహరిస్తోంది.. ఏడిద శ్రీరామ్ ఈచిత్రాన్ని సమర్పిస్తున్నారు. వంశీధర్ గౌడ్, లక్ష్మీనారాయణ పుట్టంశెట్టి ద్వయం దర్శకత్వం వహిస్తున్నారు.. సెప్టెంబర్ 2న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈనేపథ్యంలో హీరో శ్రీకాంత్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు ఆయన మాటల్లోనే..



మాది హైదరాబాద్. అల్వాల్‌లో ఉంటాను. బిటెక్ పూర్తిచేశాను. థర్డ్ఇయర్ నుంచే సినిమాలపై ఆసక్తి పెరిగింది.. కొన్ని లఘుచిత్రాలు చేశాను. కొన్ని ఆడిషన్స్ ఇచ్చాను. ఈక్రమంలో పిట్టగోడ ఆడిషన్‌లో మెయిన్‌లీడ్‌గా ఎంపికయ్యాను.. అక్కడే అనుదీప్ పరిచయం.. ఇది చాలా అద్భుతమైన కథ..ఆడిషన్స్ ఇచ్చాను. దర్శక, నిర్మాతలకు నచ్చింది.తర్వాత ఫొటోషూట్ చేశారు. అందులో సెలక్ట్ అయిన తర్వాతే ఫైనల్ చేశారు.. ప్రతిభను గుర్తించి అవకాశం ఇచ్చినందుకు ఆనందంగా ఉంది.

## ప్రతిభకు గుర్తింపు ఆనందంగా ఉంది...

పవర్‌స్టార్ పవన్‌కల్యాణ్‌గారి ఖుషి సినిమా ఫస్ట్‌డే ఫస్ట్‌షో టికెట్ సాధించటానికి శ్రీను అనే కుర్రాడు ఎలాంటి ప్రయత్నాలు చేశాడనేది కథాంశం.. కథలో అద్భుతమైన సోల్ తీసుకొచ్చారు అనుదీప్.. ప్రతీసీన్ హిలేరియస్‌గా ఉంటుంది.. ఖుషి సినిమా నాటి వాతావరణం రీక్రియేట్ చేసేలా వెంటేజ్ లుక్‌లో షూట్ చేశాం.. కథలో నాకు నచ్చిన అంశం హాస్యం.. అవుట్ అండ్ అవుట్ కామెడీ ఎంటర్‌టైనర్. నాపాత్ర చాలా హిలేరియస్‌గా ఉంటుంది. ఇండులో నా పాత్ర చేయటానికి వ:వీ, అనుదీప్, శ్రీజగారు చాలా ఫీడ్‌బ్యాక్ ఇచ్చారు. దాదాపు 20 రోజులు వర్క్‌షాప్ చేశాం.. ఈ పాత్రను చాలా ఎంజాయ్ చేశా.. నాకు పవన్‌కల్యాణ్‌గారంటే అభిమానం,, అలాగే సూర్యగారు అంటే కూడ ఇష్టం.. ఇందులో తనికెళ్ల భరణిగారితో కలిసి పనిచేయటం నా అదృష్టంగా భావిస్తున్నాను. ఈసినిమాలో అందరూ నవ్వుతూనే ఉంటాం.. కానీ హారోహీరోయిన్ సీన్లు వచ్చినపుడు మాత్రం కాస్త ఆగుతాం.. చాలా మంచి లవ్ ట్రాక్ . అన్నిరకాల కథలు చేయాలని ఉంది.. అయితే కామెడీ, లవ్‌స్టోరీస్ ఇష్టం.. సినిమా రిలీజ్ డేట్ దగ్గరపడేకొద్దీ కొంత టెన్షన్ అయితే ఉంది. మేం అనుకున్న కంటెంట్ ప్రేక్షకులకు సరిగ్గా రీచ్ అవుతుందనే నమ్మకం ఉంది.. ఈసినిమాను ప్రేక్షకులు కచ్చితంగా ఎంజాయ్ చేస్తారు.

vaartha.com

న్యూ ఫొటోలుక్ కేతిక శర్మ




# థ్రిల్లింగ్ అంశాలతో 'రహస్య'



కొత్త కాన్సెప్ట్‌లు, మిస్టరీ థ్రిల్లింగ్ సినిమాల పట్ల నేటితరం ఆడియెన్స్ ఆసక్తిచూపుతున్న సంగతి తెలిసిందే.. రొటీన్‌కు భిన్నంగా సినిమాలు చేస్తన్న దర్శక,నిర్మాతలు సూపర్‌సక్సెస్ అందుకుంటున్నారు. ఇపుడు ఇదే బాటలో వైవిధ్యమైన కథతో రూపుదిద్దుకుంటున్న మూవీ 'రహస్య'.. ఎస్‌ఎస్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై నివాస్ శిష్ణు, సారా ఆచార్ హీరో హీరోయిన్లుగా శివ శ్రీ మీగడ దర్శకత్వంలో గౌతమి ఎస్ ఈచిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు.. ఇప్పటికే విడుదలైన ఫస్ట్‌లుక్‌పోస్టర్‌కు మంచి స్పందన వచ్చింది. ఈ మూవీ గ్లిమ్స్‌ను విడుదల చేసి ప్రేక్షకలోకానిన ఆకర్షించిన యూనిట్ తాజాగా టీజర్‌ను విడుదల చేశారు.. ఈ టీజర్‌లో ప్రతిసన్నివేశం సినిమా పట్ల ఆసక్తి రేకెత్తిస్తోంది.. క్రైమ్ మిస్టరీ నేపథ్యంలో మిస్టరీ కథాంశంగా ఈసినిమాను రిలీజ్ చేస్తున్నట్టు వీడియో స్పష్టం చేస్తోంది.. అంతుచిక్కని ఓ క్రైమ్ ఇన్‌సిడెంట్‌ను పోలీసులు ఎలా చేధించాయి? ఈ క్రమంలో చోటుచేసుకున్న పరిణామాలు ఎలాంటివి? అనే పాయింట్‌తో రియలిస్టిక్‌గా ఈ 'రహస్య' సినిమా ప్రేక్షకుల ముందుకు రాబో తున్నట్టు మేకర్స్ తెలిపారు. ఈ సినిమాతో నివాస్ హీరోగా పరిచయం అవుతున్నారు. విశ్వతేజ అనే పాత్రలో ఎన్‌ఐఎ అధికారిగా నటిస్తున్నారు. చరణ్ అర్జున్ సంగీతం అందిస్తున్నారు.

# 'రెంట్' ..నాట్ ఫర్ సేల్



తనదైన మిమిక్రీతో ప్రపంచ వ్యాప్తంగా తెలుగు ప్రజల పొట్ట చెక్కల్లయేలా చేసే ప్రముఖ నటుడు శివారెడ్డి, అమిత్ తివారి, వనితారెడ్డి, మనీషా శ్రీ, చైతన్య ప్రియ ముఖ్యతారాగణంగా రాజ్ కుమార్ ఎంటర్‌టైన్‌మెంట్స్, రామ్‌నాథ్ ముదిరాజ్ మూవీస్ పతాకాలపై నిర్మిస్తున్న చిత్రం రెంట్-నాట్ ఫర్ సేల్.. రఘు వర్ధన్‌రెడ్డి దర్శకత్వంలో చందక రాజ్‌కుమార్, సిహెచ్ రామ్‌నాథ్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. హారర్ రొమాంటిక్ థ్రిల్లర్‌గా రూపొం దుతోంది.. ఇప్పటికే రెండు షెడ్యూల్స్‌ను పూర్తిచేసుకుంది. గోవా, దేవఘడ్ వంటి ప్రాంతాల్లో మూడో షెడ్యూల్ జరుగుతోంది.. ఈసందర్భంగా శివారెడ్డి, అమిత్‌తివారి తదితరులు మాట్లాడారు. హారర్ అండ్ రొమాంటిక్ థ్రిల్లర్‌గా ఈచిత్రం తెరకెక్కుతోందన్నారు. ఆద్యంతం ఆసక్తికరంగా సాగుతుందన్నారు.. గోవాలో జరిగే మూడో షెడ్యూల్‌తో షూటింగ్ పార్ట్ పూర్తిఅవుతుందన్నారు..

## దర్శకుడు బాబీకి పితృవియోగం



యంగ్ టాలెంటెడ్ దర్శకుడు కెఎస్ రవీంద్ర (బాబీ) ఇంట విషాదం చోటుచేసుకుంది.. బాబీ తండ్రి కొల్లి మోహనరావు(69) అనారోగ్యంతో చికిత్సపొందుతూ ఆదివారం మధ్యాహ్నం కన్నుమూశారు.. బాబీ తండ్రి మృతిపట్ల సినీరంగానికి ప్రముఖులు దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తంచేశారు.

# డి విటమిన్ సరిపోతోందా ?



చాలామందికి ఎండ పొడే తగలకుండా పోతుంది. కానీ దీని వల్ల బోలెడు ఆరోగ్య సమస్యలు ఉన్నాయని తెలుసా?

▸ శరీరానికి కావాల్సిన డి విటమిన్ ఎండ నుంచే వస్తుంది. దీని లోపం ప్రారంభంలో పెద్దగా తెలీదు. కానీ పోనుపోనూ కీళ్లనొప్పులు, నడుంనొప్పి, అలసిపోవ డం, డిప్రెషన్, నిద్రలేమి వంటి సమస్యలొస్తాయి. బరువు పెరగడం, విటమిన్ లోపం, ఇమ్యూనిటీ, ఎముకల బలం తగ్గడానికీ కారణమవుతుంది. కాబట్టి, వారానికి కనీసం రెండు రోజులు ఉదయాన్నే ఎండలో కొంత సమయం గడపాలి. కనీసం 15-20 నిమిషాలుండేలా చూసుకోవాలి. దీంతోపాటు కొన్ని ఆహార పదార్థాలను తరచూ తీసుకుంటే.. ఈ లోటును కొంత వరకూ భర్తీ చేసుకోవచ్చే.

▸ రోజుకు రెండు వెల్లుల్లి రెబ్బలు లేదా నాలుగు లవంగాను పరగడుపున లేదా రాత్రి భోజనం తర్వాత తీసుకోవాలి. వారానికోసారి మష్రూమ్‌ను తీసుకుంటే శరీరంలో విటమిన్ డి స్థాయులను నిలకడగా ఉంచుతుంది. రాగి





రోటీ, ఆవాలు, పసుపులను ఆహారంలో చేర్చుకున్నా ఫలితం ఉంటుంది. ▸ రోజు చిన్నముక్క డార్క్ చాక్లెట్‌ను తీసుకోవాలి. కొత్తిమీర, ఆరెంజ్, యోగర్ట్, చీజ్‌లనూ ఎంచుకోవచ్చు. ఇవి ఇమ్యూనిటీని పెంచడానికి సాయపడతాయి. మరీ అవసరమైతే ట్యాబ్లెట్లనూ తీసుకోవచ్చు. దీనికి వైద్యుల సలహాలను తీసుకోవడం తప్పని సరి. ❑

# చిన్నారులకు శక్తినిచ్చే ఆహార ఉత్పత్తులు

**పండంటి తన పాపాయి ఎదుగుతున్నప్పుడు ఎలాంటి ఆహారం అందించాలి అని ఆలోచించించి. ఇంట్లో పెద్దవాళ్లనడిగి మరీ పోషకవిలువలున్న ఆహారంపై అవగాహన పెంచుకుంది. ఆ విషయాలను తనలాంటి అమ్మలతో పంచుకొనేది. ఇదే ఆమెకు ఓ కొత్త ఆలోచననిచ్చింది. చిన్నారులకు శక్తినిచ్చే ఆహార ఉత్పత్తుల తయారీ మొదలు పెట్టి, కోట్ల రూపాయల ఆదాయాన్ని అందుకుంటోంది. అంతేకాదు. పేద పిల్లలెందరికో ఉచితంగా హృద్రోగ చికిత్స నందిస్తోన్న డాక్టర్ హేమప్రియ స్ఫూర్తి కథనమిది.**



హేమప్రియ నటేశన్‌ది తమిళనాడులోని మధురై. ఎంబిబిఎస్ అయ్యాక గోపి నల్లయన్‌తో వివాహం కావడంతో రాయ్‌పూర్ వెళ్లింది. అక్కడే ప్రాక్టీస్ చేసేది. 2014లో ఈ దంపతులకు పాప పుట్టింది. ప్రసవించిన నెల రోజుల తర్వాత తన చిన్నారి విశేషాలను పొందుపరచడానికి 'మై లిటిల్ మోపెట్' బ్లాగును మొదలుపెట్టింది. పాప పెరుగుతున్న కొద్దీ తనలాంటివాళ్ల గురించి తెలుసుకోవడానికి ఫేస్‌బుక్‌లో 'పేరెంటింగ్ అండ్ మామ్ గ్రూప్స్'లో చేరింది. ఓ వైపు బ్లాగులో అనుభవాలు రాస్తూనే, ఈ గ్రూపులో తన సందేహాలను అడుగుతుండేది. అప్పుడే అమ్మ, అత్తగారు చిన్నప్పుడు ఏ తరహా ఆహారం పిల్లలకు అందించేవారో తెలుసుకుంటుండేది. వారు చెప్పినట్లుగా రకరకాల గింజలతో పోషక విలువలున్న పొడులు తయారుచేసి తన పాపాయికి అందించేది. ఈ విషయాలనూ బ్లాగులో పొందుపరిచేది. అలా వీటి గురించి చాలా మంది ఆమెను అడిగేవారు. తమ పిల్లలకూ అందించడానికి ఉత్సాహం చూపించేవారు.

**200 రకాల్లో ....** హేమప్రియ తయారుచేసే పొడుల గురించి తెలుసుకొన్నా తయారీ చాలా సుదీర్ఘంగా, సంక్లిష్టంగా ఉండటంతో అందరూ సొంతంగా చేసుకోలేక పోయేవారు. దాంతో నువ్వే చేసి విక్రయించొచ్చు కదా అని అడిగేవారు. 'ఈ ఆలోచన నాకు నచ్చింది. వెంటనే రాయపూర్ నుంచి మావారితో కలిసి మదురై మచ్చేశా. అమ్మ సాయంతో రకరకాల గింజలతో చేసే హెల్త్ డ్రింక్ పౌడర్ (సత్తుమావు)ను 'మై లిటిల్ మోపెట్' పేరుతోనే ప్రారంభించా. నా బ్లాగులో పాఠకులంతా దీనికి వినియోగదారులుగా మారారు. నెలలోపే ఆర్డర్లు మొదలైపోయాయి. ప్యాకెట్లు కొరియర్‌లో పంపేదాన్ని. నెమ్మదిగా ఉత్పత్తుల సంఖ్యను పెంచుకుంటూ.. రాగి మొలకలు, చిరుధాన్యాలు, ఎండు ఖర్జూరం పొడులు, కుకీస్, క్రేకర్స్, ఎనర్జీ బార్స్, గంజిపొడి, మిల్లెట్ న్యూడిల్స్, దోసెలు ఇలా ఇప్పుడు 200 రకాలను చేస్తున్నాం. మొలకల పొడిలో 19 రకాల గింజలుంటాయి. నెలల పిల్లలకు గంజి రూపంలో ఇవ్వొచ్చు. అన్ని వయసుల పిల్లలకూ పోషకవిలువలున్న పొడులున్నాయి. ప్రస్తుతం రోజుకి 200 ఆర్డర్లను అందిస్తున్నాం. ఈ ఏడేళ్లలో మా ఉత్పత్తులు దేశవ్యాప్తంగా లక్షలాదిమంది తల్లులకు చేరాయి. ఇప్పుడు 50 మందికిపైగా మహిళలకు ఉపాధినిస్తున్నాను. ఇదీ నాకు చాలా సంతోషాని స్తుంది. మదురైలో ఒక యూనిట్‌ను ప్రారంభించాం. గతేడాది మా వార్షికాదాయం రూ.3కోట్లు' అని ఉత్సాహంగా చెప్పుకొచ్చింది హేమప్రియ.

**ఉచిత వైద్యం...** తన బ్లాగులో ఇప్పటికీ పిల్లలకు శక్తినిచ్చే వంటకాలు, వీడియోలు వంటివి పెడుతోంది తను. వారి మానిసకారోగ్యాన్ని పెంపొందించే ఆటలు, ఎదుగుదలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కలిగిస్తోంది. భర్తతో కలిసి 'లిటిల్ మోపెట్ హార్ట్ ఫౌండేషన్' ప్రారంభించిందిప. రాష్ట్రవ్యాప్తంగా వైద్యశిబిరాలు నిర్వహించి హృద్రోగ బాధిత చిన్నారులకు ఉచిత చికిత్సలు అందిస్తోంది. 'సౌందర్య' పేరుతో శిరోజాలు, చర్మ ఆరోగ్య సంబంధిత ఉత్పత్తులనూ తయారుచేసి విక్రయిస్తోంది. 'మనసులో ఏదైనా చేయాలని గట్టిగా అనుకుంటే చాలు. లక్ష్యాన్ని చేరుకోవచ్చు' అని చెబుతున్న డాక్టర్ హేమప్రియ ప్రస్థానం స్ఫూర్తిదాయకం ❑



# అందమైన కంచిపట్టు

పండగ వేళ హరివిల్లులోని వర్ణాలని అందిపుచ్చుకుని.. అంచుల్లో అందాలని అద్దుకున్న ఈ కంచిపట్టు చీరల సోగసుల చూసేయండి మరి..



## చెలి చిట్కా



గాజు సీసాలు మురికిపట్టి ఉంటే అందులో బంగాళదుంపలని ఉడికించిన నీటిని వేసి కడిగితే మెరిసి పోతాయి. ❑

## ఆరోగ్య భాగ్యం

# గ్యాస్ ట్రబుల్



డాక్టర్. కె.ఉమాదేవి, తిరుపతి

జీర్ణకోశ వ్యాధుల్లో ప్రధానమైనది గ్యాస్ ట్రబుల్. చిన్నపిల్లల నుంచి పెద్ద వారి వరకు అందర్నీ ఇబ్బది పెట్టే సమస్య గ్యాస్ ట్రబుల్. దీన్నే కడుపుబ్బరం అని అంటారు.


**కారణాలు :** ఆధునిక కాలంలో మారిన జీవనశైలి, జింక్ ఫుడ్, వేళకు తినకపోవడం. తీవ్ర మానసిక వత్తిడి, కారణాలు లేకుండా మానసిక ఒత్తిళ్ళు, ఊరికనే కోపం రావడం, సరైన పోషకాహారం తీసుకోకపోవడం, అధిక కాఫీ, టీలు తీసుకోవడం. మత్తు పదార్థాల వాడకం ఎక్కువడం. రాత్రిళ్ళు మేల్కొని ఉడడం, చెడు తిరుగుళ్ల తిరగడం, ఇష్టం వచ్చినట్లు తినడం. టైమ్ ప్రకారం తినకపోవడం, కదలకుండా ఎక్కువ సేపు ఒక చోట ఉండడం, సరైన శారీరక వ్యాయామం లేకపోవడం, ఒత్తిడి, ట్రస్, మానసిక, శారీరక అలసట, మానిసిక ఆందోళన, దిగులు, క్రుంకుపాటు, నిర్లక్ష్యం, తెలియని తనం, ఆహారం సరిగా నమిలి మ్రింగకపోవడం, ప్రతిదానిని అధికంగా మందులు వాడడం, చిన్నదానికి తట్టుకోలేకపోవడం ఆలస్యంగా లేయడం. జీర్ణకోశంలో ఇన్ఫెక్షన్స్ మొదలైనవి గ్యాస్ ట్రబుల్ సోకడానికి మూలకారణాలు. వీటికి తోడు బీన్స్, చిక్కుళ్ళు, క్యాబేజి, కాలిఫ్లవర్ శనగపిండి, మైదా ఎక్కువగా తీసుకోవడం, పాలు, పాల ఉత్పత్తులు, స్వీట్స్ వంటి కార్బొహైడ్రేట్స్ ఉత్పత్తులు, చిప్స్, కారాలు, బజ్జీలు వంటి నూనెవస్తువులు ఎక్కువగా తీసుకోవడం, గాలిని ఎక్కువగా మ్రింగడం, మలబద్ధకం, ఇంటవెల్ అవర్ సింద్రోమ్, హార్మోన్ల ఇంబాలెన్స్, ప్రేగుల కదలికల్లో మార్పులు కదలకపోవడం, ఫుడ్ ఎలర్జీలు, మితిమీరి ఆహారం తీసుకోవడం, కూల్ డ్రింక్స్, ఐస్‌క్రీమ్స్ ఎక్కువగా తినడం వల్ల కూడా గ్యాస్‌సమస్యలొస్తాయి. ప్రేగుల్లో ఉత్పత్తి అయ్యే గ్యాస్‌లో మిథేన్, హైడ్రోజన్ సల్ఫేడ్ వంటి వాయువులు ఎక్కువ తమారవుతాయి.

**లక్షణాలు :** దీనివల్ల కడుపునిండుగా ఉన్నట్లు అన్పించడం ఆకలి లేకపోవడం, పెద్ద శబ్దాలతో త్రేన్పులు రావడం రావడం, కడుపు ఉబ్బరం పోవడం, పెద్ద శబ్దాలతో త్రేన్పులు రావడం, కడుపు ఉబ్బరం వల్ల ఛాతీలో మంట, తేన్పులు వల్ల ఊపిరాడనట్లుండడం అపాన వాయువులు ఎక్కువగా పోవడం, కడుపులో మంటతో కుడిన నొప్పి రావడం, నోటిలో నీళ్ళు ఊరడం, వికారం, వాంతులు, అజీర్తి, పుల్లని త్రేన్పులు, ఆహారం సహించక పోవడం, ఆహారం వాసన, రుచి సహించకపోవడం, మలబద్ధకం విరోచనాలు, గ్యాస్ ట్రబుల్ లక్షణాలు. దీన్నే డిస్పెప్సియా అంటారు. ఊరగాయలు ఎక్కువగా తినడం చేయరాదు.

**నివారణ :** సరైన వేళకు ఆహారం తీసుకోవాలి. నీరు ఆహారం మితంగా తీసుకోవాలి. టైమ్ ప్రకారం ఆకలి ఉన్నా లేకపోయినా వచ్చి కాయకూరలు, పండ్లు, ప్రకారం ఆకలి ఉన్నా లేకపోయినా వచ్చి కాయకూరలు, పండ్లు, పండ్లరకాలు తీసుకోవచ్చు. మసాలాలు, ఆయిల్ ఫుడ్స్, ఫాస్ట్‌ఫుడ్, వేపుళ్ళు, చిప్స్, బిర్యానీలు, ఆల్కహాల్, నిల్వ ఉన్న ఆహారాన్ని తినడం చేయరాదు అతి అనర్థదాయకం, శరీరానికి సరిపడాని, మితిమీరిన ఆహారం తీసుకోరాదు. కొన్ని పదార్థాలు గ్యాస్‌ని ఎక్కువ చేస్తాయి (పప్పులు, జింక్ ఫుడ్) రాకింగ్, సూర్యనమస్కాలు, యోగా, బ్రీతింగ్, అబ్డామికల్ ఎక్సర్ సైజ్‌లు, రన్నింగ్, స్కిప్పింగ్, జిమ్‌కి, పోవడం వంటివి చేయవచ్చు. అధిక శారీరక శ్రమ, మెంటల్ స్ట్రెస్ తగ్గించుకోవాలి. కడుపు నిండుగా ఒకేసారి ఆహారం తీసుకోరాదు. రోజువారి ఆహారాన్ని మితంగా కొద్దికొద్దిగా 2-3 గంటలకొకసారి తీసుకోవడం మంచిది. అంతేకాకుండా తినేటప్పుడు మాట్లాడకుండా నమిలి మ్రింగడం మంచిది. చూయింగ్ గమ్స్, కూల్‌డ్రింక్స్, సోడాలు తగ్గించాలి.

**హోమియో మందులు :** కార్బొవెజ్, చైనా, నల్స్‌రామికా, ఆర్జెంటమ్ నైట్రికం, ఫాస్పరస్, ఎనాకార్డియం, సల్ఫర్, ఆర్స్ మందుల్ని శారీరక మానసిక లక్షణాల్ని బట్టి వైద్యపర్యవేక్షణలో వాడాల్సి ఉంటుంది. మజ్జిగలో జిలకర్ర, ధనియలు, మెంతిపొడి, కొత్తిమీర వేసుకుని త్రాగవచ్చు. ఎక్కువ గ్యాస్‌ట్రబుల్ ఉన్నవారు మజ్జిగలో శొంఠిపొడి, సోంపు పొడి వేసుకొని త్రాగిన మంచిది. కడుపునొప్పి, వికారం ఉండే మజ్జిగలో వాముపొడి, అల్లం ముక్కల్ని, పుదీనా ఆకుల్ని నిమ్మరసాన్ని కలిపి వాడుకుంటే మంచిది. గృహవైద్యానికి మజ్జిగ చాలా మంచిది రాత్రిళ్ళు పెరుగు వాడకుండా ఉంటే మంచిది. మధ్యాహ్నం పెరుగన్నంలో ద్రాక్ష, అరటి, ఆపిల్ పండ్ల ముక్కల్ని కలుపుకొని తినవచ్చు. మజ్జిగ పులుసు కూడా గ్యాస్ ట్రబుల్‌కి బాగా పనిచేస్తుంది. సాధ్యమైనంత వరకు శరీరానికి సరిపడే ఆహార పదార్థాల్ని తీసుకుంటూ సరైన మార్పులు చేసుకుంటే గ్యాస్ ట్రబుల్ సమస్య రానేరాదు. ❑

# అలసిన కళ్లకు ఉపశమనం



బయటకు వెళ్లే వీలులేక, ఇంట్లోనే కూర్చొని డిజిటల్ తెరలు చూసి చూసి కళ్లు బాగా అలసిపోయి ఉంటాయి. అలాంటి అలసిన నేత్రాలకు ఈ వ్యాయామంతో ఉపశమనం కలుగుతుంది. అలస్యమెందుకు? ఇక మొదలు పెట్టండి...

**బ్లింక్ స్లో..** కుర్చీలో కూర్చొని, మెడ, తల నిటారుగా పెట్టండి. భుజా లు రిలాక్స్‌డ్ మోడ్‌లో ఉండా లి. ఎదురుగా ఉన్న ఖాళీ గోడను చూడండి. ఓ క్షణం కళ్లు మూసి, తెరవండి. ఇలా పది లెక్కన రోజుకు రెండుసార్లు చేయాలి.

**నలు దిక్కులా:** నిటారుగా కూర్చొని, భుజాల రిలాక్స్‌డ్‌గా ఉంచండి. మెడ, తల కదిలించ కుండా కను బొమ్మలను కుడి వైపు తిప్పండి. నిదానంగా సీలింగ్ వై పు, ఎడమ వైపు, కిం దకి కదిలిం చండి. ఇలాగే వ్యతిరేక దిశలో కూడా చేయండి. ఇలా పది సెట్ల చొప్పున రోజుకు రెండు సార్లు చేస్తే మంచి ఫలితం ఉంటుంది.

**ఫోకస్ ఛేంజ్..** కుడి చేతి నాలుగు వేళ్లనూ మూసి, చూపుడు వేలిని మీ కళ్లకు పది అంగుళాల దూరంలో ఉంచండి. ఆ వేలుపైనే పూర్తి దృష్టి పెట్టండి. నెమ్మదిగా వేలిని పక్కకు కదిలించండి. కానీ మీ చూపు మారకూడ దు. అదే డైరెక్షన్‌లో దూరంగా ఉన్న ఏదో ఒక వస్తువుపై దృష్టి కేంద్రీకరించండి. ఇప్పుడు మళ్లీ చూపుడు వేలుపై దృష్టి మరల్చండి. నిదానంగా వేలిని కళ్ల దగ్గరకు తీసుకువెళ్లండి. మరలా దూరంగా ఉన్న వస్తువు చూడండి. ఇలా మూడుసార్లు చేయాలి. ❑

# కైలాసం

ఆధ్యాత్మికం

శివుడు కైలాస పర్వతం మీద ఉంటాడని అం దరికీ తెలిసిందే. అయితే ఆ పరమేశ్వరుడు నివశించే ప్రాంతమంతా ఎంత శోభాయ మానంగా ఉంటుంది? దేవ కూట పర్వతం సువర్ణ సహిత వైఢూర్య, మాణిక్య నీల గోమేధిక కాంతులతో విరాజిల్లుతుంటుంది. భూత వనం ఎంతో ప్రశాంతంగా చంపక, అశోక, పున్నాగ, వకుళ పారి జాతాది వృక్షాలతో నిండి ఉంటుంది. ఆ వృక్షాల మీద అనేక రకాల పక్షులు మధుర ధ్వను లు చేస్తూ ఉంటాయి. సుగంధ భరిత పుష్పాలు నేలమీద రాలి కావాలని ఎవరో అలంకరించి నట్టుగా ఉంటాయి. అక్కడ క్కడ పుష్పాస నాలు కనిపి స్తాయి. చక్కటి సాధు జంతు వులు ఆ వనమంతా స్వేచ్ఛ గా తిరుగు తుంటాయి. స్వచ్ఛ జలాలతో ప్రవ హించే నదులు, సెలయేళ్లు పరిసరా లకు శోభను కలిగిస్తూ ఉంటాయి. నున్నగా ఉండి పెద్ద పెద్ద మానుల తోనూ, విస్తరించిన కొమ్మ లతోనూ ఉండే వృక్షాలు దట్టమైన నీడను కల్పిస్తూఉంటాయి. దేవదేవుడైన శంకరుడి మందిరం మణి విభూషితం గానూ, బంగారు మయంగానూ, స్ఫటిక నిర్మితం గానూ ఉన్న గోపురాలతో అలరా రుతూ ఉం టుంది. అక్కడ పట్టు వస్త్రాలను కప్పి ఉన్న మణిమయ సింహాసనాలు ఉంటా యి. ఆ సింహాస నాలపైనే పరమేశ్వరుడు ఆసీనుడై ఉంటాడు. బ్రహ్మ, ఇంద్ర, ఉపేంద్రుల తో పూజలం దుకుం టున్న భూతేంద్రులు, ప్రమథ గణాలు అక్కడ ఉంటాయి. భూతేంద్రులు, సిద్ధులు, ప్రమథులు, రుషులు, గంధర్వులు, బ్రహ్మాది దేవ తలు మంగళ వాద్య రవళుల నడుమ నిత్యం పరమే శ్వరుడిని కొలుస్తూ ఉంటారు. అక్కడికి సమీపంలో యక్షేశ్వ రుడైన కుబేరుడు నివసిస్తూ ఉంటాడు. కుబేర నగరంలో కోటి సంఖ్యలో యక్షులతోపాటు పుణ్యాత్ములు నివసి స్తుంటారు. కేబుర శిఖరం నుంచి మందాకినీ నది ప్రవహి స్తూ ఉంటుం ది. ఆ నదిలోకి దిగేందు కు అనువుగా కావలసిన చోట్ల బంగారు మెట్లు నిర్మితమై ఉంటాయి. మందాకిని నదిలో సుగంధ భరిత పుష్పాలు వికసించి మనోహరంగా ఉం టాయి. యక్ష, గం ధర్వ, అప్సర స్త్రీలు, దేవ, దానవ, కిన్నెరులు ఆ నదిలో ఆనందంగా సాన్న పానాలను చేస్తుంటారు. మందాకినీ నదికి ఉత్తరభాగం లోను, కనక నందానది కి తూర్పు భాగంలోనూ నందా నదికి నైరుతి దిక్కున ఉండే రుద్రపురిలో సాంబసదాశివుడు అమ్మవారితో హాయి గా విహరిస్తుంటాడు అని లింగ పురా ణం ఇలా శివనివాస స్థానాన్ని పేర్కొంటోంది. ❑

# రంగుల కోకోనట్ గుల్కండ్

**కావలసినవి :** తెలుసుకోసం, తాజా కొబ్బరి తురుము- 3 అర కప్పులు, స్వీట్ కండెన్స్‌డ్ మిల్క్ - 3 పావుకప్పులు, గుల్కండ్ రోజ్ పెటల్ ప్రిజర్వ్ - ఒక టేబుల్ స్పూను, నెయ్యి - మూడు టీ స్పూన్లు, ఎండు కొబ్బరి తురుము - రోలింగ్ కోసం తగినంత, క్యారట్ ముక్కలు - పావు కప్పు (మిక్సీలో వేసి మెత్తగా చేయాలి): ఆరెంజ్ ఫుడ్ కలర్ - కొద్దిగా, గ్రీన్ ఫుడ్‌కలర్ -కొద్దిగా.

**తయారీ ......** ▸ తెల్ల లడ్డు.. స్టౌ మీద బాణలిలో నెయ్యి వేసి కరిగాక క్యారట్ ముద్ద వేసి పచ్చివాసన పోయేవరకు వేయించి పక్కన ఉంచాలి. 2.అదే బాణలిలో మరి కాస్త నెయ్యి వేసి కరిగాక కొబ్బరి తురుము వేసి, సన్నటి మంట మీద దోరగా (రంగు మారకుండా) వేయించాలి. ▸ కండెన్స్‌డ్ మిల్క్ జత చేసి, ఆపకుండ కలపాలి. ▸ అంచులు విడుతుండగా, దింపి చల్లారనిచ్చాక మూడు భాగాలు చేయాలి. ▸ ఒక భాగం నుంచి కొద్దిగా చేతిలోకి తీసుకుని, మధ్య లో కొద్దిగా గుల్‌కండ్ ఉంచి లడ్డూ మాదిరిగా చేసి, ఎండుకొబ్బరి పొడిలో దొర్లించి పక్కన ఉంచాలి (ఇలా తెలుపు లడ్లు సిద్ధం చేసుకోవాలి)

▸ రెండో భాగా నికి క్యారట్ మిశ్రమం, కొద్దిగా ఆరెంజ్ ఫుడ్ కలర్ జత చేసి లడ్లు చేసి, కొబ్బరి పొడిలో దొర్లించితే కాషాయరంగు లడ్లు తయా రైనట్లే . ▸ మూడో భాగాని కి ఆకు పచ్చ ఫుడ్ కలర్ జత చేసి లడ్లు తయారుచేసుకుని, కొబ్బరి పొడిలో దొర్లించితే రంగు రంగుల కోకోనట్ గుల్‌కండ్ రెడీ. ❑






# అదరగొట్టిన భారత్

## ఉత్కంఠ పోరులో పాక్‌పై టీమిండియా విజయం

### ప్లేయర్ ఆఫ్ దిమ్యాచ్ హార్థిక్ పాండ్యా.. ఐదు వికెట్ల తేడాతో ఇండియా విక్టరీ

### చివరి ఓవర్‌లో జట్టులో చెలరేగిన హార్థిక్ పాండ్యా





**దుబాయి:** ఆసియా కప్ 2022లో హోరాహోరీగా జరిగిన మ్యాచ్‌లో పాకిస్థాన్‌పై భారత్ జట్టు ఐదు వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించింది. భారత బౌలర్ల దెబ్బకు మొదట బ్యాటింగ్‌చేసిన పాకిస్థాన్ టీమ్ 19.5 ఓవర్లలో 147 పరుగులకే ఆలౌట్ అయింది. రెండుదేశాల క్రికెట్ అభిమానులేకాకుండాప్రపంచ వ్యాప్తంగా కూడా క్రికెట్‌ఫాన్స్ ఈమ్యాచ్‌పై ఎంతో ఉత్కంఠతో ఎదురుచూసారు. మాజీక్రికెట్లు, సీనియర్లు భారత్‌కే ఛాన్స్ అంటూ పలువురు విశ్లేషణలు కూడా చేసారు. అందరూ అనుకున్నట్లుగానే ఈ హోరాహోరీ మ్యాచ్‌లో భారత్ పాకిస్థాన్‌పై విజయం సాధించింది. భారత్ జట్టులో చివరి మూడు బంతుల్లో ఆరుపరుగులు అవసరమైన దశలో కళ్లుచెదిరే సిక్స్ బాది హార్థిక్ పాండ్యా జట్టును గెలిపించాడు. మరో రెండుబంతులు మిగిలి ఉండగానే లక్ష్యాన్ని టీమిండియా ఛేదించింది. 2021 టి20 ప్రపంచకప్‌లోభారత్ జట్టుఉని పది వికెట్ల తేడాతో పాక్ ఓడించగా తాజా గెలుపుతో దాయాది లెక్కని టీమిండియా సరిచేసింది. పాక్‌జట్టులో ఓపెనర్ మహ్మద్ రిజ్వాన్ 43 పరుగులుచేసి ఆతడు ఒక్కటే చెప్పుకోదగిన మార్కును సాధించాడు. భారత బౌలర్లలో భువనేశ్వర్‌కుమార్ నాలుగు వికెట్లు తీసాడు. హార్థిక్ పాండ్య మూడు, అర్షదీప్‌సింగ్‌రెండు, ఆవేశ్‌ఖాన్ ఒక వికెట్ తీసారు. తొలుత టాస్ గెలిచిన భారత కెప్టెన్ రోహిత్ శర్మ మరో ఆలోచనలేకుండా ఫీల్డింగ్ ఎంచుకున్నాడు. దాంతో మహ్మద్ రిజ్వాన్ తోకలిసి పాకిస్థాన్ ఇన్నింగ్స్‌ను ప్రారంభించిన కెప్టెన్ బాబర్ ఆజమ్ పదిపరుగులుచేసాడు. ఇన్నింగ్స్ మూడో ఓవర్‌లోనే ఔట్ అయ్యాడు. టి20 ప్రపంచకప్ తర్వాత భారత పాకిస్థాన్ జట్లు తలపడిన తొలిమ్యాచ్ ఇదే కావడంతో ఉత్కంఠభరితంగా సాగింది. బ్యాటింగ్ చేపట్టినభారత్ 148 పరుగుల ఛేదనకు దిగింది. 16 ఓవర్లు ముగిసేసరికే 4 వికెట్ల నష్టానికి 107 పరుగులుచేసింది. జడేజా 21, పాండ్యాలే జట్టును విజయంవైపు నడిపించారు. పాండ్యా 11 పరుగులతోను కొనసాగారు. కెరీర్‌లో వందో టి20 మ్యాచ్ ఆడుతున్న విరాట్‌కోహ్లీ మరోసారి నిరాశపరిచాడు. సెంచరీ చేస్తాడని అందరూ ఎంతో ఆశగాచూస్తే 34 బంతుల్లో 35పరుగులుచేసి మహ్మద్‌నవాజ్ బౌలింగ్‌లో ఇఫ్తికర్ అహ్మద్‌కు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. ఇక టీమ్ కెప్టెన్ రోహిత్‌శర్మ 12పరుగులకే ఔట్ అయ్యాడు. రోహిత్‌కూడా నవాజ్‌బౌలింగ్‌లోనే ఇఫ్తికర్ అహ్మద్‌కు క్యాచ్ ఇచ్చి క్రీజును వీడాడు. మ్యాచ్‌ప్రారంభంలోనే టీమిండియాకు షాక్ తగిలింది. నసీమ్‌షా బౌలింగ్‌లో కెఎల్‌రాహుల్ క్లీన్ బౌల్డ్ అయ్యాడు. దీనితో గోల్డెన్ డక్‌గా వెనుదిరగాల్సివచ్చింది. బ్యాటింగ్ కష్టంగా ఉన్న పిచ్‌పై కోహ్లీ 35 పరుగులతో పర్వాలేదనిపించినా జడేజా 35 పరుగులతో ఆకట్టుకున్నాడు. సూర్యకుమార్ యాదవ్ 18 పరుగులుమాత్రమేచేసి అంతగా ఆకట్టుకోలేదు. ఇలాంటి క్లిష్టసమయంలోనే హార్థిక్ పాండ్యా 33 పరుగులతో నిలిచి చివరి మూడు బంతుల్లోనే ఒక బంతికి సిక్సర్‌బాది జట్టును అవలీలగా గెలిపించాడు. సూర్య ఔట్ అయిన తర్వాత వచ్చిన ఆతడు జడేజాతో కలిసి మంచి భాగస్వామ్యం ఇచ్చాడు. చివరిలో జడేజా ఔట్ అయినా దినేశ్‌కార్తిక్ ఒకే ఒక్కపరుగుచేసి సింగిల్‌తీసి నాటౌట్‌గా నిలిచాడు. హార్థిక్ సిక్సర్‌తో భారత్‌కు విజయం నమోదు చేసాడుపాక్ బౌలర్లలో మహ్మద్ నవాజ్ మూడు వికెట్లు తీయగా నసీమ్‌షా రెండు వికెట్లు తనఖాతాలో వేసుకున్నాడు. ప్రత్యేకించి చివరి ఓవర్‌లో భారత్ విజయానికి ఏడు పరుగులు అవసరం అయ్యాయి. స్పిన్నర్ నవాజ్ బౌలింగ్‌లో తొలి బంతికే జడేజా ఔట్ కాగా హార్థిక్ పాండ్యా ఏకైక సిక్సర్‌తో మ్యాచ్‌ను ముగించేసాడు. భారత్ ఆసియాకప్‌లో తన తర్వాత మ్యాచ్‌ను ఈనెల 31న హాంకాంగ్ జట్టుతో ఆడాల్సి ఉంది.



## ఒలింపిక్ సంఘం అధ్యక్షుడిగా సమారివాలా

**న్యూఢిల్లీ:** భారత ఒలింపిక్ సంఘం తాత్కాలిక అధ్యక్షుడుగా అథ్లెటిక్స్ సమాఖ్య అధ్యక్షుడు మాజి ఒలింపియన్ ఆదిల్ సమారివాలా ఎన్నికయ్యారు. వ్యక్తిగత కారణాలచేత మాజీ అధ్యక్షుడు నరీందర్‌బాత్రా రాజీనామా చేయడంతో ఆస్థానాన్ని సమారివాలాభర్తీ చేయనున్నారు. ఎన్నికలు జరిగేవరకూ సమారివాలా ఈ పదవిలో కొనసాగుతారు. కార్యనిర్వాహక మండలిలో మెజార్టీ సభ్యులు సమారివాలా అభ్యర్థిత్వానికి మద్దతు తెలపడంతో ఈ నియామకం జరిగిందని ఐఒఎ తెలిపింది. భారత ఒలింపిక్‌సంఘం చరిత్రలో ఓ ఒలింపియన్ అధ్యక్షుడుగా బాధ్యతలు చేపట్టడం ఇదే తొలిసారి. ఆదిల్ సమారివాలా 1980 మాస్కో ఒలింపిక్స్‌లో భారత్ తరపున అథ్లెటిక్స్‌లో 100 మీటర్ల రన్నింగ్‌లో పాల్గొన్న రికార్డు ఉంది.

## మమ్మల్నికూడా రహస్యాలు దాచుకోనీయండి భాయ్!

### పాక్ జర్నలిస్టుకు రోహిత్ సుతిమెత్తని కౌంటర్



**దుబాయి:** క్రికెట్ టోర్నీల్లో మ్యాచ్‌లు ప్రారంభం కావడానికి ముందు నిర్వహించే మీడియా సమావేశంలో క్రికెటర్లు ఒత్తిడితోపాటు మీడియా ప్రతినిధులు వేసే ప్రశ్నలకు సైతం ఓర్పుతో జవాబులివ్వాల్సి ఉంటుంది. కొందరు సీరియస్‌గా ఉంటే మరికొందరు నవ్వుతూ కూల్‌గా కౌంటర్లు ఇస్తుంటారు. భారత సారథి రోహిత్ శర్మ ఈ కోవకే చెందుతాడు. మీడియాపై పంచ్‌లు వేస్తూ నవ్వులు కూడా పూయిస్తాడు. మ్యాచ్‌సందర్భంగా పాకిస్థాన్ జర్నలిస్టునుంచి భారత ఓపెనింగ్‌పై ప్రశ్న ఎదురయింది. గత కొన్ని సిరీస్‌లనుంచి భారత్ కొత్త కాంబినేషన్లను ప్రవేశపెడుతోందని, కొన్నిసార్లు పంత్ వస్తే, మరికొన్ని సార్లు సూర్యకుమార్ యాదవ్ వస్తున్నాడు. కెఎల్‌రాహుల్ లేకపోవడంతోనే ఇలాచేస్తున్నారా ఇపుడు వచ్చేసాడుగా ఆతడిస్థానంలోనే వస్తాడా లేదా రేపు మీతోపాటు కొత్త ఓపెనింగ్ భాగస్వామిని చూపిస్తారా అని ప్రశ్నించాడు. సహజంగానే మ్యాచ్ వ్యూహం వెల్లడించేందుకు ఇష్టంలేని రోహిత్ సరదాగా ఆప్రశ్నను దాటేసాడు. టాస్ వేశాక మీరేచూడండి ఎవరు వస్తారో. మమ్మల్ని కూడా కొన్ని రహస్యాలు దాచుకోనీయండి భాయ్. మేం కొత్తవి ప్రయత్నించాలనినిర్ణయించుకున్నాం. వాటిల్లో కొన్ని పనిచేస్తే మరికొన్ని ఫలితాలివ్వవు. అవకాశం వచ్చినపుడల్లా కొత్తవి ప్రయత్నిస్తాం అని రోహిత్ నవ్వుతూ సమాధానం దాటవేసి పాక్ జర్నలిస్టుకు సరైన కౌంటర్ ఇచ్చాడు. ఈమ్యాచ్‌లో పదిపరుగులుచేస్తే అంతర్జాతీయ టి20ల్లో అత్యధికపరుగులుచేసిన బ్యాటర్‌గా రోహిత్‌శర్మ అవతరిస్తాడు. ప్రస్తుతం 3487 పరుగులతో రెండోస్థానంలో ఉన్నాడు. న్యూజిలాండ్ బ్యాటర్ మార్టిన్ గప్తిల్ 3497పరుగులతో నంబర్‌వన్ ప్లేస్‌లో ఉన్నాడు.

## భారత్‌పాక్ మ్యాచ్‌చూస్తే రూ.5వేలు జరిమానా!

**న్యూఢిల్లీ:** భారత్ పాక్ మ్యాచ్‌లంటే ఎంతో దేశభక్తి ఉప్పొంగే మ్యాచ్‌లుగానే అభిమానులుచూస్తుంటారు. అందులోనూ ఈ రెండుదేశాలమధ్య జరిగే మ్యాచ్‌కు టికెట్లు కూడా హాట్‌కేకుల్లో అమ్ముడుపోతాయి. అలాంటి మ్యాచ్‌చూసినా, సోషల్‌మీడియాలో పోస్టులు పెట్టినా ఐదువేల రూపాయలు జరిమానా అని ప్రకటించింది జమ్ముకాశ్మీర్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ. ఎన్నైటీ విద్యార్థులకు సంస్థ డీన్ అనూహ్యంగా షాక్ ఇచ్చాడు. గత ఏడాది ఇదే మ్యాచ్‌ను వీక్షించిన విద్యార్థులు రెండుగ్రూపులుగా విడిపోయి కొట్టుకోవడం, ఆపై ఉద్రిక్తతలు చెలరేగడంతో ఈసారి అలాంటి వాటికి తావులేకుండా డీన్ ముందస్తు జాగ్రత్తలుప్రకటించారు. భారత్ పాక్ మ్యాచ్‌ని ఎనఐటిలో ఎవ్వరూ చూడకూడదని ఆదేశాలు జారీచేసాడు. హాస్టల్‌లో గుంపులుగాచేరి మ్యాచ్ అసలే చూడవద్దని సోషల్‌మీడియాలో పోస్టులు కూడా ఎవ్వరూ పెట్టకూడదని ఆదేశించారు. ఒకవేళెవరైనా విద్యార్థులు నిబంధనలు అతిక్రమిస్తే వారిని హాస్టల్‌నుంచి పంపించివేయడమేకాకుండా రూ.5 వేలు జరిమానా విదిస్తామని ప్రకటించాడు. దీనితో ఇపుడు శ్రీనగర్ ఎన్నైటి విద్యార్థులకు భారత్ పాక్ మ్యాచ్‌చూసే అవకాశం లేకుండాపోయింది. 2016లో ఈ రెండుదేశాలమధ్య జరిగినమ్యాచ్‌సందర్భంగా కళాశాలలో విద్యార్థులు రెండుగ్రూపులుగా ఏర్పడి కొట్టుకున్నారు. మళ్లీ ఆసంఘటనలు పునరావృతంకాకుండా ఎన్నైటీ డీన్ ఈచర్యలు తీసుకున్నట్లుప్రకటించారు.



## బంగ్లా టైగర్స్‌మెంటార్‌గా శ్రీశాంత్ కొత్త ఇన్నింగ్స్

**ముంబయి:** టీమిండియా మాజీ బౌలర్, వివాదాస్పద క్రికెటర్ శాంతకుమారన్ శ్రీశాంత్ కొత్త ఇన్నింగ్స్ ప్రారంభిస్తున్నాడు. ఈ ఏడాదిచివరిలోప్రారంభం అయ్యే అబూదాబి టి10 లీగ్‌నుంచి మెంటార్‌గా కెరీర్‌ప్రారంబిస్తున్నాడు. బంగ్లా స్టార్ ఆల్‌రౌండర్ షకీబ్ అల్‌హసన్ సారధ్యం వహించే బంగ్లా టైగర్స్‌కు శ్రీశాంత్ తన సేవలందిస్తున్నాడు. జట్టుకు హెడ్‌కోచ్‌గా బంగ్లా మాజీ ఆల్‌రౌండర్ ఆఫ్తాబ్ అహ్మద్ వ్యవహరిస్తుండగా అదేదేశానికి చెందిననజ్ముల్ అబెదిన్ ఫహీమ్ అసిస్టెంట్‌కోచ్‌గా పనిచేస్తున్నాడు. ఈ ఇద్దరితోకలిసి శ్రీశాంత్‌కోచింగ్ టీమ్‌లో ఉంటాడని బంగ్లా టైగర్స్ యాజమాన్యం వెల్లడించింది. అబూదాబి ఐదోసీజన్‌కోసం బంగ్లా టైగర్స్ కీలకమార్పులుచేసింది. ఐకాన్ ప్లేయర్ కోటాలో షకీబ్‌ను కెప్టెన్‌గా ఎంచుకోడంతోపాటు విధ్వంసకర ఆటగాళ్లు వెస్టిండీస్ ఎవిస్ లూయిస్, న్యూజిలాండ్‌నుంచి కొలిన్ మన్రో, పాకిస్థాన్ నుంచి స్టార్‌పేసర్ మహ్మద్ అమీర్, శ్రీలంక యువక్రికెటర్ మతీశ పతిరణను చేర్చుకున్నారు. సఫారీ స్టార్ ఆటగాడు డుప్లెసిస్ సారథ్యంలో గత సీజన్‌లో బరిలోనిలిచిన బంగ్లా టైగర్స్ మూడోస్థానంలో నిలిచింది. గత మార్చిలో అన్ని ఫార్మాట్లకు రిటైర్మెంట్‌ప్రకటించిన శ్రీశాంత్‌తొలిసారి కోచింగ్ విభాగంలో చేరాడు. టీమిండియా క్రికెటర్‌గా, సినామాల్లోను హీరోగా నటించిన కేరళ స్పీడ్‌స్టర్ కొత్త అవతారంతో ఫాన్స్‌ముందుకు వస్తున్నాడు. స్పాట్ ఫిక్సింగ్‌కేసులో దోషిగా తేలి కెరీర్‌కు అర్థాంతరంగా ముగింపుపలకాల్సి వచ్చింది. 2022 ఐపిఎల్ వేలంలో కనీసధ 50 లక్షలకు తన పేరును నమోదుచేసుకున్న శ్రీశాంత్‌ను ఎవ్వరూ కొనుగోలుచేయలేదు.

# దేశంలో 10వేల కొత్త పోస్టాఫీసులు

**న్యూఢిల్లీ, ఆగస్టు 28:** ప్రస్తుతం పోస్టల్ శాఖ తన కస్టమర్లకు మెరుగైన సేవలు అందిస్తోంది. గతంలో లెటర్లకే పరిమితమైన పోస్టాఫీసులు,




ఇప్పుడు ప్రభుత్వ పథకాలతో పాటు ఇతర స్కీమ్‌లు కూడా అందిస్తున్నాయి. బ్యాంకుల వల్ల పలు సదుపాయాలను అందుబాటులోకి తీసుకు వస్తున్నాయి. ఇక ఇండియన్ పోస్టల్ శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ యేడాది మరో 10వేల పోస్టాఫీసులను ఏర్పాటు చేసేందుకు ఇండియా పోస్ట్ ఆమోదం తెలిపింది. ఇదికాకుండా, ప్రభుత్వ సేవలను ప్రజల ఇంటి వద్దకు తీసుకెళ్ల డానికి ప్రాజెక్టులు, సాంకేతికతలపై కూడా కృషి చేస్తోంది. సిఐఐ సదస్సులో తపాలా శాఖ కార్యదర్శి అమన్ శర్మ మాట్లాడుతూ, ఈ శాఖకు ప్రభుత్వం రూ.5,200 కోట్లు కేటాయించిందని తెలిపారు. సాంకేతికతను ఉపయోగించి పోస్టాఫీసులను ఆధునీకరించేందుకు ఈ మొత్తాన్ని వినియోగించనున్నారు. సాంకేతికత ఉపయోగించి ఇటీవల గుజరాత్‌లో డ్రోన్ల ద్వారా డెలివరీ పూర్తిచేశామని శర్మ తెలిపారు. 2012లో ప్రారంభించిన ఐటి ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లాలని ప్రభుత్వం కోరిందని తెలిపారు. తపాలా, వివిధ ప్రభుత్వ సేవలను త్వరలో ప్రజల ఇంటింటికీ అందేలా చర్యలు చెపడుతున్నా మన్నారు. ప్రజలు పోస్టాఫీసుల వద్దకు రావాల్సిన అవసరం లేదన్నారు. అలాకాకుండా సాంకేతికత సహాయంతో, వారి డోర్‌స్టెప్ సేవలను కూడా అందించనున్నట్లు తెలిపారు. ఇండియా పోస్ట్ తన పరిధిని విస్తరించడానికి, మరిన్ని పోస్టాఫీసులను ఓపెన్ చేసేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని, దేశవ్యాప్తంగా 10వేల పోస్టాఫీసులను ప్రారంభించేందుకు ఇండియా పోస్ట్ ఆమోదం పొందిందని ఆయన తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరంలో మొత్తం 10వేల కొత్త పోస్టాఫీసులను ప్రారంభించాలని యోచిస్తున్నారు. దీని తర్వాత మొత్తం పోస్టాఫీసుల సంఖ్య దాదాపు 1.7 లక్షలకు పెరగనుంది. ఇండియా పోస్ట్ మెయిల్ డెలివరీ, చిన్న పొదుపు పథకాల కింద డిపాజిట్లు, పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్, రూరల్ పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ కింద జీవిత బీమా రక్షణను అందించడం, బిల్లుల సేకరణ, ఫారమ్‌ల విక్రయం మొదలైన రిటైల్ సేవలను అందిస్తుంది.

## స్టూడెంట్ క్రెడిట్ కార్డుల ఇష్యూ షురూ

**న్యూఢిల్లీ, ఆగస్టు 28:** ప్రస్తుత కాలంలో ప్రతి ఒక్కరూ క్రెడిట్ కార్డులు వినియోగించడానికి మొగ్గుచూపుతున్నారు. క్రెడిట్ కార్డులతో అనేక ప్రయోజనాలను అందుకుంటున్న కారణంగా ప్రతి ఒక్కరూ వీటిని వినియోగించేందుకు ఆసక్తి చూపుతున్నారు. కానీ బ్యాంకులు మాత్రం ఆదాయం ఉన్నవారికి మాత్రమే క్రెడిట్ కార్డులను ఇస్తున్నాయి. వాటిలో కొన్ని బ్యాంకులు మాత్రం విద్యార్థులకు ప్రత్యేక క్రెడిట్ కార్డులు అందిస్తున్నాయి. విద్యార్థులు తమకు ఉండే ఆర్థిక అవసరాలను తీర్చేందుకు, వారికి అనుగుణంగా బ్యాంకులు ఈ క్రెడిట్ కార్డులను రూపొందించి, కాలేజీ విద్యార్థులకు ఇస్తున్నాయి. అయితే ఈ క్రెడిట్ కార్డులను దరఖాస్తు చేసుకోవడానికి ఎవరు అర్హులు, ఎలా దరఖాస్తు చేసుకోవాలి, ఈ కార్డుల వల్ల ఫలితాలేంటి, వీటికి ఎలా అప్లై చేసుకోవాలో తెలుసుకుందాం. క్రెడిట్ కార్డు ఆదాయం ఉన్నవారికి మాత్రమే అయినా ఇవి స్టూడెంట్ కార్డులు కాబట్టి వీటికి ఆదాయం ముఖ్య అర్హత కాదు. విద్యార్థులకు ఆదాయం ఉండదు కాబట్టి స్టూడెంట్ క్రెడిట్ కార్డులకు బ్యాంకులు ఆదాయాన్ని ప్రధాన అర్హతల నుంచి మినహాయించాయి. అయితే ఈ కార్డులను దరఖాస్తు చేసుకోవాలంటే విద్యార్థి కచ్చితంగా 18 సంవత్సరాలు పైబడి ఉండాలి. అయితే పాన్‌కార్డు లేదా ప్రభుత్వం జారీచేసిన ఫొటో ఉన్న గుర్తింపు కార్డు లేదా డాక్యుమెంట్, ఆధార్ కార్డు, ప్రభుత్వ ఆమోదం ఉన్న అడ్రస్ ప్రూఫ్, డేట్ ఆఫ్ బర్త్ సర్టిఫికెట్, కాలేజ్ ఐడి కార్డు, కాలేజీలో చదువుతున్నట్లు యాజమాన్యం అందించే ఎన్‌రోల్‌మెంట్ పత్రం, పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు ఉండాలి. విద్యార్థి ఎంచుకునే క్రెడిట్ కార్డును బట్టి దరఖాస్తు విధానం ఉంటుంది. కొన్ని బ్యాంకులు ఫిక్స్‌డ్ డిపాజిట్ ఉన్నవారికి కార్డు ఇస్తుండగా, మరి కొన్ని బ్యాంకులు విద్యారుణం ఉన్నవారిని క్రెడిట్ కార్డులు అందిస్తున్నాయి. ప్రస్తుతం భారతదేశంలో ఈ కార్డుల సంఖ్య పరిమితంగానే ఉన్నాయి. ఈ కార్డుల ద్వారా బ్యాంకులు, ఆర్థిక సంస్థలు విద్యార్థులకు విద్యా రుణాల రుపంలో ఆర్థికంగా సహాయపడుతున్నాయి. వీటితో పాటుగా విద్యార్థులు తమ ఆర్థిక అవసరాలు తీర్చుకునేందుకు సెక్యూర్ క్రెడిట్ కార్డులు, స్టూడెంట్ ఫారెక్స్ కార్డులు కూడా అందుబాటులో ఉన్నాయి.




## వాణిజ్యం

## ఇకపై 'భారత్' బ్రాండ్‌తో ఎరువులు !

**న్యూఢిల్లీ, ఆగస్టు 28:** ఈ యేడాది అక్టోబర్ 2 నుంచి 'భారత్' పేరుతో దేశంలోనే అన్ని రకాల ఎరువులు విక్రయించనున్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అక్టోబర్ నుంచి ఒకే దశం, ఒకే ఎరువుల పథకాన్ని దేశవ్యాప్తంగా అమలు చేయబోతోంది. ఈ పథకం ద్వారా ఎరువుల కంపెనీల బ్రాండ్లలో ఏకరూపతను తీసుకు రావాలని కేంద్రం భావిస్తుంది. అన్ని కంపెనీలు తమ ఉత్పత్తిని 'భారత్'గా బ్రాండ్‌తో విక్రయాలు చేయాలి. భారత్ బ్రాండ్ పేరుతో విక్రయించ తమ ఉత్పత్తులను 'భారత్' అనే ఒకే బ్రాండ్ పేరుతో విక్రయించాలని ఆదేశించినట్లు కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. ప్రభు త్వం ఉత్తర్వుల ప్రకారం యూరియా, డి-అమ్మోనియం ఫాస్ఫేట్, మ్యూరేట్ ఆఫ్ పొటాస్, ఎన్‌పికెతో సహా అన్ని ఎరువులు భారత్ బ్రాండ్‌తో విక్రయిస్తారు. అక్టోబర్ 2 నుంచి ఇవి 'భారత్ యూరియా', 'భారత్ డిఎపి', 'భారత్ ఎంఒపి', 'భారత్ ఎన్‌పికె' పేర్లతో మార్కెట్లో అందుబాటులోకి రానున్నాయి. ప్రైవేట్, ప్రభుత్వ రంగ సంస్థలు దంతో పాటు ప్రధాన మంత్రి భారత ఎరువుల ప్రాజెక్టు లోగోను కూడా బ్యాగుపై ముద్రించాల్సి ఉంటుంది. సెప్టెంబరు 15 తర్వాత ఎరువుల కంపెనీలు పాత బస్తాలను కొనుగోలు చేయ రాదని కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. పాత డిజైన్ బ్యాగులను మార్కెట్ నుంచి ఉపసంహరించుకునేందుకు కంపెనీలకు డిసెంబర్ 12 వరకు గడువు విధించింది.



## పర్సనల్ లోన్స్‌తో బహుపరాక్

**ముంబై, ఆగస్టు 28:** కొన్ని సందర్భాల్లో మన వద్ద డబ్బు లేకుంటే అప్పు చేస్తాం. అయితే బయట అప్పుచేస్తే వడ్డీ ఎక్కువ ఉంటుంది. అందుకే బ్యాంకుల్లో, ఎన్‌బిఎఫ్‌సిల్లో లోన్ తీసుకుంటాం. అయితే ఇందులో పర్సనల్ లోన్‌కు కాస్త వడ్డీ ఎక్కువ ఉంటుంది. అందుకే అత్యవసరం ఉంటే తప్ప పర్సనల్ లోన్ తీసుకోవద్దని ఆర్థిక నిపుణులు చెబుతుంటారు. పర్సనల్ లోన్ నిజానికి అన్-సెక్యూర్డ్ లోన్, అంటే బంగారం, గృహ రుణాల వంటివి జమ చేయడానికి ఎలాంటి పూచీకత్తు లేదా సెక్యూరిటీ అవసరం లేదు. సరళంగా చెప్పాలంటే, రుణగ్రహీత ఎటువంటి హామీ లేదా ఏదైనా తాకట్టు తీసుకోవల్సిన అవసరం లేదు. ఈ లోన్ రీపేమెంట్ కాల వ్యవధి సాధారణంగా 12 నుంచి 60 నెలల మధ్య ఉంటుంది. పర్సనల్ లోన్ తీసుకుంటున్నప్పుడు, కచ్చితంగా వడ్డీరేట్లను లెక్కించాలి. ఎందుకంటే వ్యక్తిగత రుణ వడ్డీ రేట్లు ఇతర రకాల రుణాల కంటే ఎక్కువగా ఉంటాయి. పర్సనల్ లోన్ వడ్డీరేట్లు 10నుంచి 24శాతం వరకు ఉంటాయి. అందుకే తక్కువ వడ్డీ రేటు ఉన్న చోట పర్సనల్ లోన్ తీసుకోవడం మంచిది.

## ఎంసిఎక్స్ కాటన్ ఫ్యూచర్స్‌లో 30రోజులు ట్రేడింగ్ బంద్ !

**ముంబై, ఆగస్టు 28:** కేపిటల్ మార్కెట్ రెగ్యులేటర్ సెబి దేశంలోని అతిపెద్ద కమోడిటీ ఎక్ఛేంజ్ ఎంసిఎక్స్‌లో అన్ని కాటన్ ఫ్యూచర్స్ కాంట్రాక్ట్‌లో ట్రేడింగ్‌ను ఒక నెలపాటు నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. టెక్స్‌టైల్ మంత్రిత్వ శాఖ, కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, వివిధ పరిశ్రమల సంస్థల అధికారులతో సహా దేశంలోని అతిపెద్ద కమోడిటీ ఎక్ఛేంజ్, వివిధ వాటాదారులతో ముంబైలో మార్కెట్ రెగ్యులేటర్ నిర్వహించిన సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ సమావేశంలో



ఎంసిఎక్స్ కాటన్ ఫ్యూచర్స్ కాంట్రాక్టుకు సంబంధించిన అనేక అంశాలు చర్చించారు. ప్రస్తుత నిబంధనలు ఓపెన్ ఇంటరెస్ట్‌తో ఒప్పందంలో మార్పులకు అవకాశం లేకపోవడం వల్ల, జనవరి 2023 నాటి కాంట్రాక్టులు,తదుపరి కాంట్రాక్టులు, మార్పులు చేసిన స్పెసిఫికేషన్‌లను ఖరారు చేసే వరకు ట్రేడింగ్‌కు అందుబాటులో ఉండవు అని ఎంసిఎక్స్ తెలిపింది. టెక్స్‌టైల్ అడ్వైజరీ గ్రూప్ సభ్యులతో పాటు ఇతర వాటాదారులతో సంప్రదించి వాటిని మార్చనున్నారు. ఎంసిఎక్స్‌లో అస్థిర ధరలు ప్రస్తుత ధరల కంటే చాలా ఎక్కువగా ఉన్నాయని ఫిర్యాదులు వస్తున్నాయి. కాటన్ కాంట్రాక్టులలో ఎలాంటి తప్పులు జరగకుండా ఉండేందుకు ఎక్ఛేంజ్ నిఘా యంత్రాంగాన్ని మరింత బలోపేతం చేయడంతోపాటు నిశితంగా పర్యవేక్షిస్తామని ఎక్ఛేంజ్ తెలిపింది. టెక్స్‌టైల్ పరిశ్రమతో సహా వాల్యూ చైన్ పార్టిసిపెంట్స్ నుంచి మరింత ప్రాతినిధ్యాన్ని చేర్చేందుకు కాటన్ ప్రొడక్స్ అడ్వైజరీ కమిటీని విస్తరించాలని ఎక్ఛేంజ్ యోచిస్తోంది.

## వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

| (రూ. కిలోకు) | (Rs. Per Kg) | |
|---|---|---|
| ఫామ్‌గేట్ | (Farmgate) | 104 |
| డ్రెస్స్‌డ్ | (Dressed) | 126 |
| విత్ స్కిన్ | (with skin) | 183 |
| స్కిన్‌లెస్ | (Skinless) | 208 |

## ఈ పెన్నీ స్టాక్‌తో లక్షకు 14రెట్ల రిటర్నులు

**ముంబై, ఆగస్టు 28:** మిష్టన్ ఫుడ్స్ కంపెనీ షేరు కేవలం నాలుగు సంవత్సరాల్లో మంచి రాబడులను అందించింది ఇన్వెస్టర్లను ఆశ్చర్యపరిచింది. ఈ కాలంలో షేర్ ఏకంగా 650 శాతం రాబడిని అందించింది. అప్పట్లో షేర్ ధర కేవలం రూ.1.50 మాత్రమే. కొంత రీసెర్చ్ చేస్తే మంచి ఫండమెంటల్స్ కలిగిన లాభదాయకమైన స్టాక్స్ తక్కువ ధరలో ఉండగానే మీరు గుర్తించగలరు. సరైన సమయంలో ఇన్వెస్ట్ చేస్తే మీకూ లాభాలు తప్పకవస్తాయి. కంపెనీ ముఖ్యంగా బాస్మతీ రైస్, గోధుమలు, బ్లాక్ సాల్ట్, పప్పుధాన్యాలు వ్యాపారంలో ఉంది. అయితే కంపెనీ ప్రధానంగా బాస్మతీ రైస్ అమ్మకాల్లో అగ్రభాగాన్ని కలిగి ఉంది. గుజరాత్ కేంద్రంగా పనిచేస్తున్న ఈ కంపెనీ మంచి లాభాలను ఆర్జిస్తూ ఇన్వెస్టర్లకు మంచి రాబడులను అందిస్తోంది. ఈ మల్టీడబ్యాగర్ పెన్నీ స్టాక్ గత నెలలో రూ.8.37 నుంచి రూ.11కి పెరిగింది. ఈ కాలంలో దాదాపు 30శాతం వృద్ధిని నమోదు చేసింది. అయితే



2022 ప్రారంభం నుంచి ఈ మల్టీబ్యాగర్ స్టాక్‌లాభాల ఒత్తిడిలో ఉంది. ఈ మల్టీబ్యాగర్ స్టాక్ గత ఆరు నెలల్లో రూ.13.85 నుంచి రూ.11 స్థాయిలకు పడిపోయింది. ఈ కాలంలో దాదాపు 20 శాతం పడిపోయింది. నాలుగు సంవత్సరాల క్రితం ఈ స్టాక్ కేవలం రూ.1.50 వద్ద ట్రేడవుతుండేది. రెండేళ్ల కిందట స్టాక్ ధర రూ.9.50 వద్ద ఉంది. మూడు సంవత్సరాల కిందట స్టాక్ ధర రూ.3.65 వద్ద ఉంది. ఆరు నెలల కిందట స్టాక్ తన ఇన్వెస్టర్లకు ప్రతి షేరుకు కలిగి ఉన్నందుకుగాను ఒక షేర్ ఉచితంగా అందించింది. బోనస్ షేర్లను పొందిన పెట్టుబడిదారులు నాలుగేళ్ల కిందట ఈ స్టాక్‌లో పెట్టుబడిగా లక్ష పెట్టి దానిని కొనసాగించి ఉంటే వారికి 14 లక్షల రూపాయలు ఆదాయం వచ్చి ఉండేది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.